జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం 23 సెప్టెంబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 199 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , ఆశ్వయుజ మాసము , దక్షిణాయణము , శరద్ రుతువు , సూర్యోదయం : 06:07 AM , సూర్యాస్తమయం : 06:16 PM. దిన ఆనందాది యోగము : సౌమ్య యోగము , ఫలితము: సర్వ సౌభాగ్యం, కార్య లాభము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## స్వదేశీ ఉత్పత్తులను వాడండి

- దేశీయ ఉత్పత్తులను ప్రోత్సహిద్దాం
- ప్రజలకు మోడీ బహిరంగ లేఖ

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 22(ప్రజాజ్యోతి): నవరాత్రి మొదటి రోజైన సోమవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ ప్రజలకు బహిరంగ లేఖను రాశారు. ఈ లేఖలో ఆయన దేశ ప్రజలందరికీ స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాలని సూచించారు. దుకాణదారులు అందరూ 'భారతదేశంలో మిగతా1 2లో..

## సీఎం చేతుల మీదుగా బతుకమ్మ కుంట ప్రారంభం


### 26న ప్రారంభిస్తారని హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడి

హైదరాబాద్,సెప్టెంబర్ 22(ప్రజాజ్యోతి): హైదరాబాద్ అంబర్ పేటలోని బతుకమ్మ కుంటను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారని హైడ్రా కమిషనర్ రంగనాథ్ చెప్పారు. సెప్టెంబర్ 26న బతుకమ్మ కుంటను ప్రారంభిస్తారని తెలిపారు. కోర్టు ఆదేశాల మేరకే చెరువును పునరుద్ధరిస్తున్నామని చెప్పిన ఆయన.. ఎక్కడా కోర్టులను మిగతా 2లో..

# సింగరేణి లాభాల్లో కార్మికులకు 34శాతం వాటా

## సగటున ఒక్కొక్క కార్మికుడికి 1.95 లక్షల బోనస్

- గత ఏడాదితో పోల్చితే 8,289 అధికం
- ఒక్కో కార్మికుడికి భారీగా లభించనున్న బోనస్
- కాంట్రాక్ట్ కార్మికులకు ఒక్కొక్కరికి 5,500
- మొత్తం 819 కోట్ల రూపాయలు కేటాయింపు
- సింగరేణి నికర లాభాలు 6,394 కోట్లు
- కొత్త ప్రాజెక్టులకు 4,034 కోట్ల కేటాయింపు
- గనులన్నీ సింగరేణికి దక్కేలా చూస్తాం
- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి
- సింగరేణి కార్మికులకు సీఎం వరాల జల్లు
- సింగరేణి ఇతర రంగాల్లోకి విస్తరించాలి
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు



మంచిర్యాల ,22,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ): సింగరేణి సంస్థ 2024-25 ఆర్థిక సంవత్సరంలో సాధించిన నికర లాభాలలో సింగరేణి ఉద్యోగులకు 34 శాతం లాభాల వాటా బోనస్ చెల్లిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. సచివాలయంలో సోమవారం మధ్యాహ్నం నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు లు సింగరేణి నికర లాభాలను ప్రకటిస్తూ లాభాల వాటాను వెల్లడించారు. సింగరేణి సంస్థ గత ఆర్థిక సంవత్సరంలో మిగతా 2లో..

## వీధి వ్యాపారుల కోసం ప్రత్యేక వెండింగ్ జోన్స్

- వీధి దీపాలకు సోలార్ విద్యుత్ వినియోగం
- చెరువుల వద్ద పైలట్ ప్రాజెక్టుగా సోలార్ ప్యానెల్స్
- అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి సూచన

హైదరాబాద్,సెప్టెంబర్ 22(ప్రజాజ్యోతి): వీధి వ్యాపారుల కోసం ప్రత్యేక వెండింగ్ జోన్స్ ను ఏర్పాటు- చేయాలని సిఎం రేవంత్ రెడ్డి అధికారులకు దిశానిర్దేశం చేశారు. మల్టీ స్టోరేజ్ బిల్డింగ్స్, ఫైర్ సేఫ్టీ అంశాలపై పలు సూచనలు చేశారు ముఖ్యమంత్రి. వీధి దీపాలకు సోలార్ విద్యుత్ వినియోగం, కొత్తగా పునరుద్ధరిస్తున్న చెరువుల వద్ద పైలట్ ప్రాజెక్టుగా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు- అంశాన్ని పరిశీలించాలని సీఎం సూచించారు. తెలంగాణ రైజింగ్ కోర్ అర్బన్ ఏరియా అభివృద్ధిపై సంబంధిత అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రతిపాదనలను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి అధికారులు తీసుకువచ్చారు . ఐదు ప్రధాన అంశాల ప్రాతిపదికన అభివృద్ధి ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు- సీఎంకు మిగతా 12లో..

## నళినికి అండగా ఉంటాం

### సీఎం రేవంత్ ఆదేశాలతో కలెక్టర్ పరామర్శ

హైదరాబాద్, సెప్టెంబర్ 22(ప్రజాజ్యోతి): మాజీ డీఎస్పీ నళిని తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు సోషల్ మీడియా ద్వారా వెల్లడించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. యాదాద్రి భువనగిరి జిల్లా మిగతా 2లో..

## రహదారుల నిర్మాణానికి త్వరగా భూసేకరణ

### భూ సేకరణ విషయంలో మానవీయ కోణం

- రహదారుల నిర్మాణంపై రైతులకు వివరించాలి
- రైతులకు తక్షణమే పరిహారం అందేలా చేయాలి
- చిన్నచిన్న కారణాలతో పనులు ఆసల్యం కారాదు
- రహదారుల నిర్మాణంపై సమీక్షలో సీఎం రేవంత్



హైదరాబాద్,సెప్టెంబర్ 22(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణానికి సంబంధించి భూ సేకరణ, పరిహారం పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. భూ సేకరణ విషయంలోమానవీయ కోణంలో వ్యవరించాలని... అదే సమయంలోరహదారుల నిర్మాణంతో కలిగేలాభాలను రైతులకు వివరించి ప్రక్రియను వేగవంతంచేయాలని కలెక్టర్లను సీఎం ఆదేశించారు. ఆర్బిట్రేషన్ కేసులనుత్వరగాపరిష్కరించాలని సూచించారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణం.. అనుమతుల జారీ, నూతనప్రతిపాదనలకు ఆమోదం తదితర అంశాలపైప్రత్యేక మిగతా 2లో..



## సమ్మక్కసాగర్ ప్రాజెక్ట్‌కు ఛత్తీస్‌ఘడ్ సుముఖత

### పరిహారం చెల్లింపునకు ఉత్తమ్ అంగీకారం

రాయ్‌పూర్,సెప్టెంబర్ 22(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలోని సమ్మక్కసాగర్ ప్రాజెక్ట్‌కు ఎన్‌ఓసీ ఇచ్చేందుకు ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం ముందుకు వచ్చింది. రాయ్‌పూర్‌లో సీఎం విష్ణు దేవ్ సాయిని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ కలిశారు. నీట మునిగే భూభాగం పరిహారం భరించేందుకు తెలంగాణ అంగీకారం తెలిపింది. ములుగు జిల్లాలో 6.7 టీఎంసీ సామర్థ్యంతో ఈ సమ్మక్క సాగర్ డ్యామ్ నిర్మాణం జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్టు వల్ల నల్గొండ, వరంగల్‌లో తాగునీటి సమస్యలకు పరిష్కారం లభించనుంది. రామప్ప-పాఖాల లింక్ కెనాల్ కింద కొత్తగా 12,146 ఎకరాలకు నీరు అందుతుంది. వరంగల్, మిగతా 12లో..



## బాధ్యతారాహిత్యమే

- ఊహాజనిత కథనాలు దురదృష్టకరం
- అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై ప్రాథమిక నివేదిక
- పైలట్ల పనితీరుపై విమర్శలు సరికాదని సుప్రీం వ్యాఖ్య

న్యూఢిల్లీ,సెప్టెంబర్22(ప్రజాజ్యోతి): అహ్మదాబాద్ ఎయిరిండియా విమాన ప్రమాదానికి సంబంధించిన ప్రాథమిక నివేదికపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. పైలట్ల పనితీరులో లోపాలు ఉన్నట్లు ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ మిగతా 12లో..

## నేడు మేడారం సందర్శనకు సీఎం రాక

### ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి సీతక్క

ములుగు,సెప్టెంబర్22(ప్రజాజ్యోతి): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం మేడారం సందర్శించనున్నారు. సిఎం పర్యటన నేపథ్యంలో పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క మేడారంలో అభివృద్ధి పనులను పరిశీలించారు. తాడ్వాయి మండలంలోని మేడారం సమ్మక్క సారలమ్మ తల్లులను మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, మిగతా 12లో..

## పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు మరో ముగ్గురు సభ్యులు

హైదరాబాద్,సెప్టెంబర్ 22(ప్రజాజ్యోతి): తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు కొత్తగా మరో ముగ్గురు సభ్యులు నియమితులయ్యారు. సి.చంద్రకాంత్ రెడ్డి, ఐపీఎస్ అధికారి విశ్వప్రసాద్, ప్రొఫెసర్ ఎల్.బి మిగతా 12లో..

## కేటీఆర్ పరువు నష్టంపై బండి కౌంటర్ దాఖలు

- ఫోన్‌ట్యాపింగ్ నిందితుల వాంజ్మూలం ఆధారంగా ఆరోపణలు
- క్షమాపణలు చెప్పడం కూడా అనవసరం



హైదరాబాద్, సెప్టెంబర్ 22(ప్రజాజ్యోతి): కేటీఆర్ వేసిన పరువు నష్టం దావా పై కేంద్రమంత్రి బండి సంజయ్ కౌంటర్ దాఖలు చేశారు. బండి సంజయ్ కుమార్ కౌంటర్ అఫిడవిట్‌లో పేర్కొన్న ప్రధాన అంశాలు.. తాను చేసిన వ్యాఖ్యలు ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్టయిన నిందితులు ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా ఉన్నాయని బండి సంజయ్ పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ఆయన కుటు-ంబ సభ్యుల కోసం ఫోన్‌లు ట్యాప్ చేయబడ్డాయని నిందితులు మిగతా 2లో..

# నగరంలో మరోమారు కుంభవృష్టి

## భారీ వర్షంతో తల్లడిల్లిన రాజధాని

### పలు ప్రాంతాల్లో రోడ్లపై నిలిచిన నీరు

### పలుచోట్ల ట్రాఫిక్ ఇబ్బందులు

హైదరాబాద్,సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి): రాజధాని హైదరాబాద్ నగరవ్యాప్తంగా క్యూమిలో నింబస్ మేఘాలు అలుము కున్నాయి. దీంతో నగరంలో మరోమారు భారీ వర్షం కురిసింది. పలు ప్రాంతాల్లో మధ్యాహ్నం మూడు గంటల నుంచి తేలికపాటి జల్లులు పడుతుండగా.. ఆ తర్వాత అవి జోరువానగా మారాయి. దీంతో ఎక్కడిక్కడ నీరు నిలిచిపోవడంతో వాహనదారులు ట్రాఫిక్ చిక్కుల్లో పడ్డారు. నగరంలో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలతోపాటు- అక్కడక్కడా జోరు వాన కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. బేగంపేట, సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. వర్షాల నేపథ్యంలో ముందస్తు మిగతా 12లో..



## ఓటుకు నోటు కేసులో ముగిసిన విచారణ

### తీర్పును రిజర్వ్ చేసిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 22(ప్రజాజ్యోతి): ఓటుకు నోటు కేసు కేసుపై సుప్రీంకోర్టు సోమవారం విచారణ జరిపి, తీర్పును రిజర్వు చేసింది. రాజకీయ వర్గాల్లో సంచలనం సృష్టించిన ఓటుకు నోటు కేసులో నాలుగో నిందితునిగా ఉన్న జెరూసలెం మత్తయ్యపై నమోదైన ఎఫ్ఐఆర్ ను కొట్టివేస్తూ కొన్ని రోజుల క్రితం హైకోర్టు ఉత్తర్వులు మిగతా 12లో..



## కేటీఆర్‌తో ట్రిపుల్ ఆర్ బాధితుల భేటీ

### స్థానిక ఎన్నికలు బహిష్కరించాలని పిలుపు

హైదరాబాద్,సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి): ట్రిపుల్ ఆర్ కారణంగా అన్యాయం జరిగితే నిలదీయాలని, స్థానిక ఎన్నికలను బహిష్కరించాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ సూచించారు. నల్గొండ, సూర్యాపేట జిల్లాకు చెందిన ఆర్ఆర్ఆర్ బాధితులంతా ఐకమత్యంగా ఉండాలని కేటీఆర్ సూచించారు. నల్గొండ, సూర్యాపేట జిల్లాల ట్రిపుల్ ఆర్ బాధితులు సోమవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిసి సమస్యలు విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మీ సమస్య పరిష్కరించకపోతే త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలు బహిష్కరించాలని సూచించారు. స్థానిక ఎన్నికలు బహిష్కరించడం వల్ల మీ సమస్య దిల్లీకి వెళ్తుంది. అసెంబ్లీలో మాకు మైక్ ఇవ్వట్లేదు. మైక్ ఇచ్చేందుకు కూడా ప్రభుత్వం భయపడుతోంది. కత్తి వాళ్ల చేతిలో పెట్టారు.. మమ్మల్ని యుద్ధం చేయమంటున్నారు. కాంగ్రెస్ నేతల భూముల్లో రోడ్డు వెళ్లకుండా అలైన్‌మెంట్ మార్చడం కొత్తేంకాదు. గతంలో ఔటర్ రింగ్ రోడ్డు వేసినప్పుడు కూడా అష్ట వంకర్లు తిప్పారు. గతంలో ఓఆర్ఆర్‌కు భూసేకరణ సమయంలో భూమికి బదులు భూమి ఇచ్చారు. ట్రిపుల్ ఆర్ వల్ల భూమి కోల్పోతున్న రైతులకు భూమి కావాలంటే పోరాటం చేయొచ్చు. అలైన్‌మెంట్ శాస్త్రీయంగా ఉండాలని ఉద్యమం చేద్దాం అని కేటీఆర్ అన్నారు. ఈ సమావేశంలో పార్టీ నేతలు జగదీశ్‌రెడ్డి, కర్నె ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## తెలంగాణ పూల జాతర !

తెలంగాణ వ్యాప్తంగా బతుకమ్మ వేడుకలు ప్రారంభం అయ్యాయి. ఇటీవల కురిసిన వర్షాలతో చెరువులన్నీ నిండి కళకళలాడుతున్నాయి. పచ్చటి పంటపొలాలతో అలరారుతున్నాయి. అలాగే తంగేడు, గునుగు, గడ్డిపూలు వివరివిగా దొరకవడంతో బతుకమ్మ సంబరాలు ఊరూవాడా ఉత్సాహంగా ప్రారంభం అయ్యాయి. ప్రభుత్వం కూడా పెద్ద ఎత్తున ప్రోత్సాహరకం ఇస్తోంది. 9 రోజుల పాటు ఇక తెలంగాణ పల్లెల్లో సందడి కానరానుంది. తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని వేనోళ్ళ చాటి చెప్పే పండుగ 'బతుకమ్మ'. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా పువ్వులనే పూజించే సంస్కృతి ఒక తెలంగాణలోనే కనబడుతుంది. ముఖ్యం గా స్త్రీలకు అత్యంత ఇష్టమైన పండుగ గా ప్రసిద్ధికెక్కింది. తెలంగాణ అస్తిత్వాన్ని చాటిచెప్పే పండుగ మాత్రమే కాదు, స్త్రీల ఔన్నత్యాన్ని ప్రపంచానికి జోరుగా చాటి చెప్పే పండుగ. ఆడపడుచులందరికీ అత్యంత విశిష్టమైన పండుగ ఇది. బతుకమ్మ పండుగ పూల జాతరను తలపిస్తుంది. ఈ పండుగ ప్రతి ఏటా సెప్టెంబర్ /అక్టోబర్ నెలల్లో ఆశ్వయుజ మాస శుద్ధ పాడ్యమి నుండి మొదలవుతుంది. దీనిని 9 రోజుల పాటు ఘనంగా జరుపుకుంటారు. ఈ బతుకమ్మను గౌరీ పండుగ అని కూడా అంటారు. ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై, సద్దుల బతుకమ్మ వరకు రోజుకో తీరుగా ఆడి పాడే పండుగ. ఆ అనంతరమే దసరా పండుగ వైభవంగా జరుపుకుంటారు. మహాలయ అమావాస్యతో ప్రారంభమై, దుర్గాష్టమితో ముగింపు అవుతుంది. బతుకమ్మ పండుగ వస్తుంది అంటే? ఆడబిడ్డల హృదయాలు ఉప్పొంగుతాయి. అన్నా చెల్లెల అనుబంధాలు, తల్లి బిడ్డల ప్రేమానుబంధాలు వెల్లివిరుస్తాయి. ఈ పూల పండుగ కోసం ఎదురు చూస్తూ.. అత్తగారింట్లో ఉన్న ఆడపిల్లలు మెట్టినిల్లు నుండి పుట్టినిల్లుకు అంటే సొంత ఊర్లకి రావడం అనవాయితీగా, సాంప్రదాయ బద్ధంగా మనం చూస్తూ ఉంటాము. బతుకమ్మకు సంబంధించి ఎంతో చారిత్రక నేపథ్యం కలిగిన కథలు మనకు దొరుకుతాయి. తెలంగాణ నేల పై బతుకమ్మ పండుగను శతాబ్దాలుగా జరుపు కుంటున్నారు. ఈ పండుగ సంప్రదాయం ఎలా మొదలైందో చెప్పడానికి ఎన్నో చారిత్రక కథలు ప్రచారంలో ఉన్నాయి. ఒకప్పుడు నవాబులు, భూస్వాములు, పెత్తందార్లతనంతో, బూర్జువా విధానాలతో నలిగిపోయిన తెలంగాణ గ్రామీణ సమాజంలో మహిళల బతుకులు దుర్భరంగా ఉండేవి. వారి ఆకృత్యాలకు నలిగిపోయిన వారు తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకున్న వారిని తలుచుకుని తోటి మహిళలు పూజించే వారు. అట్లా వారి ప్రతీకగా పూలను పేర్చి బతుకమ్మ? బతుకమ్మ?.అంటూ జీవిస్తూ ఉండాలని పాడేవారు. ఇట్లా మొదలైందని కొందరంటారు. అయితే చారిత్రక కథనం పరిశీలిస్తే, చోళ రాజుల కాలంలో వేములవాడ నుండి శివలింగాన్ని పార్వతి నుండి వేరు చేసి తంజావూరు (తమిళనాడు)కు తరలించడం జరిగిందని, దానితో తెలంగాణ ప్రజల మనసు కలచివేసిందని, బృహదమ్మ (పార్వతి) నుంచి శివలింగాన్ని వేరు చేసినందుకుగాను తమ దుఃఖాన్ని ఆనాటి చోళ రాజులకు తెలియజేస్తూ మేరు పర్వతములా పూలను పేర్చి బతుకమ్మను ఆడటం జరిగిందని, అట్లా ఆడపడుచులు అందరూ తమ భావనలను పాటల రూపంలో ఆడిపాడుతూ బతుకమ్మను కొలుస్తూ ఉండేవారని, 'బృహదమ్మ' పేరే చివరకు బతుకమ్మగా ఆవిర్భవిం చిందని, సుమారు వెయ్యి సంవత్సరాల నుండి ఈ బతుకమ్మ పండుగ చేసుకోవడం సాంప్రదాయబద్ధంగా వస్తూ ఉందని అనేక చారిత్రక ఆధారాలు తెలియజేస్తున్నాయి. ఈ సందర్భంగా గౌరమ్మను పసుపుతో తయారు చేసి, పూలతో బతుకమ్మను పేర్చి, చివరకు., మధ్యలో గౌరమ్మను పెట్టడం జరుగుతుంది. శివుడులేని పార్వతి గురించి పాటలాగా పాడుతూ బతుకమ్మను జరుపుకుంటారని ప్రతీతి. ఇంకొక పౌరాణిక కథ కూడా ప్రచారంలో కలదు. ఆనాటి చోళరాజు ధర్మాంగదునికి సంతానం ఉండదు. అనేక నోములు, వ్రతాలు చేసిన తర్వాత ఆయన భార్యకు నూరుగురు పుత్రులు పుడతారు. అయితే, కాలం కలిసి రాక వారంతా యుద్ధాలలో ప్రాణాలు కోల్పోతారు. ఆ రాజదంపతులు తీరని దుఃఖంతో లక్ష్మి దేవిని ఆరాధిస్తారు. ఆ దేవతనే తమ కడుపున పుట్టమని వేడుకుంటారు. అందుకు కరుణించిన లక్ష్మీదేవి వారికి కుమార్తెగా పుడుతుంది. మునులంతా వచ్చి ఆమెను?. 'నిండు నూరేళ్లు బతుకమ్మా' అని దీవిస్తారు. అలా లక్ష్మీదేవే 'బతుకమ్మ' గా పిలువబడుతుందని చెబుతారు. ఇలా ఉండగా, మహావిష్ణువు మరో చోట చక్రాంకుడనే రాజుగా జన్మిస్తాడు. అతనే లక్ష్మి స్వరూపులైన బతుకమ్మను పెళ్లి చేసుకుంటాడు. నాటి నుండి దేశ ప్రజలంతా లక్ష్మీదేవి అవతారంగా బతుకమ్మను పూలతో అలంకరించి పండుగ జరుపుకోవడం వస్తుందని అంటారు. అలాగే బతుకమ్మ పండుగ జరుపుకోవడానికి మరొక జానపద కథ కూడా ప్రచారంలో ఉంది. ఓ రైతుకు ఏడో సంతానంగా ఆడపిల్ల పుడుతుంది. అంతకు ముందు పుట్టిన ఆరుగురు ఆడపిల్లలు ఏవో కారణాలతో చనిపోతారు. దానితో ఈమెను బతికిన అమ్మగా భావిస్తారు. అమ్మ నాన్నలే కాదు, ఊరువాడ జనులందరు అప్పటి నుంచి 'బతుకమ్మ' అని పిలుస్తారు. ఆమెతోడ ఒక్కడే అన్న. అతనికి చెల్లెలు అంటే పంచప్రాణాలు. బతుకమ్మకు పెళ్లి కాగానే అత్తగారింటికి పంపుతారు. భర్త ఆమెను బాగా చూసుకుంటాడు. అయితే పుట్టింటికి వచ్చిన సమయంలో వదిన, బతుకమ్మపట్ల అన్న చూపించే ప్రేమని ఒకరు భరించలేక పోతారు. అసూయ పడతది. చివరకు బతుకమ్మను చంపడానికే ప్రయత్నిస్తుంది. అన్న ఊరు వెళ్లిన సమయం చూసుకొని, బతుకమ్మతో వదిన కలిసి చెరువు వద్దకు వెళతారు. అవకాశం కోసం ఎదురు చూసే వదిన, బతుకమ్మను గొంతు పిసికి చంపేస్తుంది. అక్కడే గొయ్యి తీసి పాతి పెడుతుంది. కానీ, అదే రోజు రాత్రి బతుకమ్మ తన అన్నకు కలలో వచ్చి విషయమంతా చెబుతుంది. చెరువు కట్టపై తాను తంగేడు చెట్టుగా పుట్టానని, వెంటనే వచ్చి తీసుకెళ్ళమని ప్రాధేయ పడుతుంది. అన్న వెళ్లి చూడగా అక్కడ తంగేడు చెట్టు బతుకమ్మ రూపంలో దర్శనమిస్తుంది. ఇతర పూలతో కలిపి తంగేడు పూలు జోడించి, బతుకమ్మను పేర్చి నీటిలో నిమజ్జనం చేయమని కోరుతుంది. ఇక అప్పటి నుంచి బతుకమ్మను పూజించే ఆచారం ఏర్పడిందని అనేక మంది విశ్వాసం. ఇట్లా ఇంకా బతుకమ్మ పుట్టుక గురించిన అనేక రకాల కథలు ప్రచారంలో ఉన్నాయి. బతుకమ్మ పండుగ ఎంగిలి పువ్వు బతుకమ్మతో ప్రారంభమవుతుంది. . బతుకమ్మను పేర్చిన తర్వాత చివరకు మధ్యలో పసుపుతో గౌరమ్మను తయారుచేసి ఆ బతుకమ్మను దేవుని వద్ద పెడతారు. ఆ బతుకమ్మకు పూజలు చేసి. ధూప దీప నైవేద్యాలు సమర్పించి బయటకు తీసే ముందు ఆ ఇంటి ఆడపడుచు బతుకమ్మను తలమీదగానీ, చేతులతో పట్టుకొని ఇంటి ముందు నిలబడ్డప్పుడు కొబ్బరికాయ కొట్టి, కాళ్లకు నీలారా పోసి డప్పు చప్పుళ్ళతో సమీపంలో ఉన్న దేవాలయం ప్రాంగణంలో గాని, వెడల్పుగా ఉండే చావిడి వద్దకు గాని సమూహంగా వెళ్తారు. అట్లా చేరుకున్న మహిళలు రంగురంగుల బతుకమ్మలను ఒక చోట పెట్టి తిరొక్క పాటలతో బతుకమ్మ చుట్టూ వలయాకారంగా తిరుగుతూ పాటలు పాడుకుంటూ ఆడుతారు. బతుకమ్మ పండుగ రోజుల్లో పాడే పాటల్లో గ్రామీణ జీవనం ఉట్టి పడుతుంది. ప్రజల జీవ భాష దర్శన మిస్తుంది. ఈ పాటలన్నీ తెలంగాణ సంస్కృతిని, విశిష్టతను చాటిచెబుతాయి. అసలు బతుకమ్మ అంటేనే ఓ రంగుల కల. పూల పండుగ. ఆడపడుచుల జానపద పాటలు, కోలాటం పాటలు, ఉయ్యాల పాటలు ఇలా ప్రతి ఒక్కటి సాంస్కృతిక వైభవాన్ని తరతరాలకు తెలియజేస్తాయి. పట్టు పీతాంబరాలు, పట్టుపరికిణీలు ధరించి, ఆడబిడ్డలు అందరూ అంగరంగ వైభవంగా ఎనిమిది రోజుల పాటు ఘనంగా ఆడుతారు. ఇది ఒక మురిపాల పండుగ. తమ కష్టాలను సుఖాలనూ పాటల రూపంలో వ్యక్తం చేయడం వల్ల తమ తమ హృదయాంతరాలలో దాక్కున్న బరువు తగ్గడమే కాకుండా, అమితానందం కలిగే అవకాశాలు మెండుగా కనిపిస్తాయి. గ్రామీసౌందర్యాన్ని, కుటుంబ అనుబంధాన్ని తెలుపుతూ అనేక పాటలు తెలంగాణ ప్రాంత విశిష్టతను, సుఖదుఃఖాలను ఆడబిడ్డల ఆర్తిని వల పోస్తాయి. ప్రతి పాటలో ప్రజల సాంప్రదాయాలకు సంబంధించి ఓ నేపథ్యం కనిపిస్తుంది. అన్నాచెల్లెళ్ల ప్రేమను ఒలకబోస్తూ ఉంది. కుటుంబ సభ్యుల ఆనందాన్ని, ప్రేమలను నడిపిస్తుంది. చిన్ననాటి స్నేహితులంతా బతుకమ్మ మాట ముచ్చట్లతో గడుపుతారు. ఆ తొమ్మిది రోజులు ఊరువాడ లన్నీ పువ్వులతో పులకించి, పాటలతో పలకరించి, ప్రకృతి అంతా ఊర్లకు వచ్చినంత సంబురం కనిపిస్తుంది. ఈ బతుకమ్మ పండుగ వర్షాకాలం చివరలో, శీతాకాలం తొలిరోజుల్లో ప్రతియేటా దర్శన మిస్తుంది.

# సింగరేణి లాభాల్లో కార్మికులకు 34శాతం వాటా

మొదటిపేజీ తరువాయి..

6,394 కోట్ల నికర లాభాలను సాధించగా, దీనిలో సింగరేణి సంస్థ చేపట్టే కొత్త ప్రాజెక్టుల కోసం 4,304 కోట్లను కేటాయించడం జరిగిందని, మిగిలిన 2,360 కోట్ల నికర




లాభాల్లో 34 శాతం అనగా 819 కోట్ల ను లాభాల వాటా బోనస్ గా ప్రకటిస్తున్నట్లు వారు తెలిపారు. సింగరేణిలోని సుమారు 41,000 మంది కార్మికులకు 34 శాతం లాభాల బోనస్ కింద ఒక్కొక్కరికి సగటున 1,95,610 వరకు లభిస్తాయి. గత ఏడాదితో పోల్చితే సగటున ఒక్కో ఉద్యోగికి 4.4 శాతం అదనంగా 8,289 మేర లాభాల బోనస్ లభించనుండటం విశేషం. గత ఏడాది సగటున ఒక్కో కార్మికుడి 1,87,321 లాభాల బోనస్ చెల్లించడం జరిగింది. అలాగే సింగరేణి సంస్థలో పనిచేస్తున్న మరో 30 వేల మంది కాంట్రాక్టు కార్మికులకు ఈ ఏడాది 5,500 బోనస్ ను కూడా ప్రకటిస్తున్నట్లు తెలిపారు. గత ఏడాది కాంట్రాక్టు కార్మికులకు సింగరేణి చరిత్రలో తొలిసారిగా 5,000 రూపాయల బోనస్ ను ప్రజా ప్రభుత్వం చెల్లించిందన్నారు. తెలంగాణ ప్రాంతంలోని బొగ్గు బ్లాకులన్ని సింగరేణి సంస్థకే చెందే విధంగా ప్రత్యేక చొరవ చూపనున్నామని, గతంలో ప్రైవేటు వ్యక్తులు వేలంపాట మార్గం ద్వారా కైవసం చేసుకున్న సత్తుపల్లి, కోయగూడెం ఓపెన్ కాస్ట్ బ్లాకులను కూడా తిరిగి సింగరేణికి అప్పగించేందుకు కృషి చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి తెలిపారు . సింగరేణి సంస్థ ప్రైవేటు సంస్థలకు ధీటుగా పనిచేయాలని, ఓపెన్ మార్కెట్లో ఇతరులు తక్కువ ధరకు బొగ్గు అమ్ముతుంటే, సింగరేణి సంస్థ కూడా తక్కువ ధరకే బొగ్గు అమ్మే స్థాయికి ఎదగాలన్నారు . దేశానికి వెలుగులు ఇస్తున్న సింగరేణి సంస్థను మరింతగా అభివృద్ధి చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు . సింగరేణి సంస్థ కేంద్ర ప్రభుత్వం నిర్వహించే బొగ్గు బ్లాకుల వేలంపాటలో పాల్గొని కొత్త బ్లాకులు సాధించాలని, కీలక ఖనిజ రంగంలో బ్లాకులు చేపట్టి అభివృద్ధిలో ముందుకు పోవాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు .సింగరేణి సంస్థ కొత్తగా చేపట్టే ప్రాజెక్టులకు నిధులు అవసరమై ఉంటాయని కాబట్టి సాధించిన నికర లాభాల్లో సుమారు 4,034 కోట్లను కొత్త ప్రాజెక్టుల కోసం కేటాయించడం జరిగిందని, సింగరేణి కార్మికులు సింగరేణి అభివృద్ధికి సహకారం అందించాలని, కార్మిక సంఘాలు కూడా సహకరించాలన్నారు . ఈ కార్యక్రమానికి సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ స్వాగతం పలుకుతూ, సింగరేణి సంస్థ ప్రజా పాలనలో రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రుల సహకారంతో ఒడిశా రాష్ట్రంలో నైని బ్లాకును సాధించిందని, కీలక ఖనిజరంగంలోకి ప్రవేశించిందని, రాష్ట్ర ప్రభుత్వం అనుమతి మేరకు త్వరలోనే కొత్త బొగ్గు బ్లాక్ లను వేలం పాట మార్గం ద్వారా సాధిస్తుందన్నారు. సింగరేణి సంస్థ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో మరెన్నో విస్తరణ ప్రాజెక్టులు చేపట్టనున్నదన్నారు .

లాభాల వాటా బోనస్ ప్రస్థానం 2000 నుండి 2 లక్షల వరకు....

1999-2000 సంవత్సరంలో తొలిసారిగా సంస్థను కాపాడాలని, ఉద్యోగుల్లో పని సంస్కృతిని మెరుగు పరచాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో సింగరేణి యాజమాన్యం లాభాల వాటా బోనస్ ను ప్రకటించింది. ఆ సంవత్సరంలో వచ్చిన లాభాలు 300 కోట్లు కాగా యాజమాన్యం 10 శాతం బోనస్ ప్రకటించింది. ఇది 30 కోట్లు మాత్రమే. నాడు సింగరేణిలో పనిచేస్తున్న 1 లక్ష 7 వేలమంది కార్మికులకు ఈ 30 కోట్లను పంచగా ఒక్కొక్కరికి 2782 బోనస్ లభించింది. 2000-2001 లో సగటున ఒక్కో ఉద్యోగికి 805 చొప్పున బోనస్ లభించింది. అప్పట్లో కార్మికుల సగటు జీతం 8,500 మాత్రమే కావడం గమనార్హం. ఇప్పుడు సగటున జీతం 1.7 లక్షలుగా ఉండటం విశేషం. గత ఏడాది ప్రజా ప్రభుత్వం 33 శాతం లాభాల వాటా బోనస్ ను ప్రకటించారు. మొత్తం 763 కోట్లను 33 శాతం లాభాల వాటా కింద పంపిణీ చేయగా ఒక్కొక్కరికి సగటున 1 లక్ష 87 వేలు బోనస్ కాగా,ఈ ఏడాది నికర లాభాలలో కేటాయించబడిన 2360 కోట్లలో, 34 శాతం శాతం లాభాల వాటా బోనస్ ప్రకటించగా ఒక్కొక్కరికి సగటున 1,95,610 లు లభించనున్నాయి. 2023-24 ఆర్థిక సంవత్సరం చెల్లించిన లాభాల బోనస్ తో పోలిస్తే ఈసారి మంచి మెరుగుదల కనిపిస్తుంది.

2023-24 ఆర్థిక సంవత్సరంలో పన్నుల చెల్లింపు తర్వాత లాభాలు.4701 కోట్లు కాగా 2024 25 లో ఇవి 36 శాతం వృద్ధితో 6394 కోట్లకు చేరాయి.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, గడ్డం వివేక్ వెంకటస్వామి, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహాదారుల హర్కర వేణు గోపాలరావు, షబ్బీర్ అలీ, పార్లమెంటు సభ్యులు పి.బలరాం నాయక్, రామసహాయం రఘురాం రెడ్డి, ఎమ్మెల్సీ మల్కా కొమరయ్య, సింగరేణి ప్రాంత ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, శ్రీమతి మట్టా రాగమయి, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, గండ్ర సత్యనారాయణ, గడ్డం వినోద్, దానం నాగేందర్, గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి ఛైర్మన జనక్ ప్రసాద్, అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి నరసింహులు సింగరేణి సంస్థ డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ కె వెంకటేశ్వర్లు, డైరెక్టర్ ఈ అండ్ ఎం ఎం తిరుమలరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూవ్ మెంట్ బి వెంకన్న, జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ మరియు మార్కెటింగ్ టి. శ్రీనివాస్, జనరల్ మేనేజర్ పర్సనల్ కిరణ్ కుమార్ లు పాల్గొన్నారు.

# రహదారుల నిర్మాణానికి త్వరగా భూసేకరణ



మొదటిపేజీ తరువాయి..

దృష్టి సారించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ), జాతీయ రహదారుల విభాగం (ఎన్‌హెచ్), జాతీయ రహదారులు, రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ (మోర్త్), రహదారులు, భవనాల శాఖ, అటవీ శాఖ అధికారులతోసచివాలయంలో సోమవారం సమీక్ష నిర్వహించారు. జాతీయ రహదారులకునెంబర్ల కేటాయింపు... సూత్రప్రాయ అంగీకారం తెలుపుతున్నా... తర్వాత ప్రక్రియలో ఆలస్యంపై ముఖ్యమంత్రి ఆరా తీశారు.. చిన్న చిన్నకారణాలతో పలురహదారుల పనుల్లో జాప్యం వాటిల్లుతుండడం సరికాదని.. వెంటనే ఆయా సమస్యలనుపరిష్కరించాలని సంబంధిత శాఖాధికారులకు సీఎం సూచించారు. భూ సేకరణను వేగవంతం చేసి పరిహారం తక్షణమే అందేలా చూడాలని సీఎం అధికారులను ఆదేశించారు. నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల పనులువేగవంతంచేయాలని సూచించారు. రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) నార్త్ నిర్మాణానికి సంబంధించి కేంద్రం లేవనెత్తిన పలు అంశాలపై సెం ఆరా తీసారు. సందేహాలన్నింటిని ఒకేసారి పంపాలనిఅధికారులకు సూచించారు.. ఆ అంశంపై తాము చర్చించుకున్నామని... ఎటువంటి సందేహాలు లేవని, ఏవైనా ఉంటే వెంటనేపంపుతామని ఎన్‌హెచ్ఏఐ అధికారులు సీఎంకు తెలియజేశారు. ఆర్ఆర్ఆర్ నార్త్.. సౌత్‌ను రెండు వేర్వురు ప్రాజెక్టులుగా చూడవద్దని... సౌత్‌కు కూడా నార్త్‌కు ఇచ్చిన నెంబర్‌ను కొనసాగించాలని...వెంటనే అనుమతులు మంజూరు చేసి ఏకకాలంలో రెండింటి పనులు ప్రారంభమయ్యేందుకు సహకరించాలని ఎన్‌హెచ్ఏఐ అధికారులకు సీఎం సూచించారు. అందుకు ఎన్‌హెచ్ఏఐ అధికారులు సుముఖతవ్యక్తం చేశారు. ఆర్ఆర్ఆర్ సౌత్ అలైన్‌మెంట్‌కు వెంటనే ఆమోదముద్రవేయాని సీఎం కోరారు...భారత్ ఫ్యూచర్సిటీ-అమరావతి-మచిలీపట్నం 12వరుసల గ్రీన్‌ఫీల్డ్ హైవేకు వెంటనే అనుమతులు ఇవ్వాలని ఎన్‌హెచ్ఏఐ అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఫ్యూచర్ సిటీ-లో తాము డ్రైపోర్ట్... లాజిస్టిక్ పార్క్.. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు- చేస్తామని సీఎం తెలిపారు. ఈ గ్రీన్‌ఫీల్డ్ హైవేతో రెండు రాష్ట్రాల రాజధానులమధ్య అనుసంధానం ఏర్పడడంతో సరకురవాణా, ప్రయాణికులకు ఎంతగానో సౌకర్యవంతంగా ఉంటుందని సీఎం అన్నారు. హైదరాబాద్-విజయవాడల మధ్య 70కిలోమీటర్లు దగ్గరవడంతో పాటు- సరకురవాణాతో భారత దేశంలో మరే జాతీయ రహదారిపై లేనంతరద్దీ.. ఆదాయం ఈ గ్రీన్‌ఫీల్డ్ హైవేతో ఉంటుందని సీఎం తెలిపారు. రాష్ట్ర పునర్విభజనచట్టంలోనూ రెండు రాష్ట్రాల మధ్య గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మించాలనిపేర్కొన్నారని సీఎం గుర్తు చేశారు. ఈ నేపథ్యంలోతక్షణమేరంగంలోకి దిగి పీఎంగతిశక్తి లేదా మరేపథకంలోనైనా ఈ రహదారికి అవసరమైన అనుమతులు ఇవ్వడంతో పాటు- అలైన్‌మెంట్ ఖరారు చేయాలని సూచించారు. ఈ రహదారికి సమాంతరంగా తాము రైలు మార్గం అడుగుతున్నామని... బెంగళూర్-శంషాబాద్ ఎయిర్‌పోర్ట్-అమరావతి మధ్య రైలు మార్గం అవసరమని.. వందేభారత్ సహా ఇతర రైళ్ల రాకపోకలకు ఇది అనువుగా ఉంటు-ందని.. లాభసాటిమార్గమని సీఎం అన్నారు. హైదరాబాద్-శ్రీశైలం మార్గంలో రావిర్యాల-మన్ననూర్‌కు సంబంధించి ఎలివేటెడ్ కారిడార్‌కు వెంటనే అనుమతులు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. శ్రీశైలందేవస్థానం, శ్రీశైలంరిజర్వాయర్, -టైగర్ ఫారెస్ నేపథ్యంలోహైదరాబాద్ నుంచి నిత్యం పెద్ద సంఖ్యలో భక్తులు రాకపోకలు సాగిస్తారని సీఎం తెలిపారు. ఎలివేటెడ్ కారిడార్‌కు అవసరమైన అనుమతులు మంజూరు చేసి తక్షణమే పనులు ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని ఎన్‌హెచ్ఏఐ అధికారులకు సీఎం సూచించారు. హైదరాబాద్-మన్నెగూడ రహదారిలోమర్రి చెట్ల తొలగింపునకు సంబంధించి ఎన్జీటీలో ఉన్న కేసు పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శికి సీఎం సూచించారు. హైదరాబాద్-మంచిర్యాల-నాగ్‌పూర్ నూతనరహదారికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే సమర్పించిన ప్రతిపాదనలనే అంగీకరించాలని సీఎం కోరారు. తాము ప్రతిపాదించిన మార్గంతో నూతన పారిశ్రామిక పార్క్‌ల ఏర్పాటుతో పాటు పలు జాతీయ రహదారుల అనుసంధానం పూర్తవుతుందని సీఎం తెలిపారు. మంచిర్యాల-వరంగల్-ఖమ్మం-విజయవాడ జాతీయ రహదారి (ఎన్‌హెచ్-163జి), ఆర్మూర్- జగిత్యాల-మంచిర్యాల (ఎన్‌హెచ్-63), జగిత్యాల-కరీంనగర్ (ఎన్‌హెచ్-563), మహబూబ్‌నగర్-మరికల్- దియోసుగూర్ (ఎన్‌హెచ్-167) రహదారులకు సంబంధించి భూ సేకరణ... పరిహారం పంపిణీలో జాప్యంపై ఆయా జిల్లాల కలెక్టర్లను వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. పలుచోట్ల కోర్టు కేసులు పెండింగ్‌లో ఉన్నాయనికలెక్టర్లుముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. అన్ని జిల్లాల్లో ఉన్న కేసులన్నింటిపై నివేదిక రూపొందించి వారంలోపు అడ్వకేట్ జనరల్‌తో చర్చించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వప్రధానకార్యదర్శిరామకృష్ణారావును సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. పరిహారం పంపిణీలో ఆలస్యంపై సీఎం ప్రశ్నించగా కాలా నుంచి నిధుల విడుదలలో జాప్యం ఉందని కలెక్టర్లు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయమై ఎన్‌హెచ్ఏఐ అధికారులు స్పందిస్తూ జాబితాలు అప్‌లోడ్ అయిన వెంటనే నిధులు విడుదలచేస్తున్నామని, కలెక్టర్లు ఆ పనులుత్వరగాచేయాలన్నారు. ఈ విషయంలో ఏమాత్రం జాప్యాన్ని సహించమని సీఎం కలెక్టర్లనుహెచ్చరించారు. భూ సేకరణలోఆర్బిట్రేషన్ కేసులు పెండింగ్‌లో ఉంచడంసరికాదని.. వెంటనే వాటిని పూర్తి చేయడంతో పాటు- కాలాకుజాబితాలను అప్‌లోడ్ చేయాలనికలెక్టర్లను సీఎం ఆదేశించారు. భూసేకరణ, పరిహారం పంపిణీని అక్టోబరు నెలాఖరుకు కచ్చితంగా పూర్తి చేయాల్సిందేనని సీఎం కలెక్టర్లను ఆదేశించారు. భూ సేకరణ, పరిహారంనిర్ణయం, పంపిణీ విషయంలోఅలసత్వం చూపే కలెక్టర్లు, ఆర్డీవోలు, తహాశీల్దార్లపై వేటు-వేస్తామని సీఎం హెచ్చరించారు. జాతీయ రహదారుల నిర్మాణంలో అటవీ, పర్యావరణ శాఖ పెడుతున్న కొర్రీలపైనా సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. 2002 నుంచి 2022వరకు రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో అటవీ, పర్యావరణ నిబంధనలను ఉల్లంఘించారని... దాంతో ప్రస్తుతం అనుమతులు ఇవ్వడం లేదని ఫారెస్ట్ సౌత్ రీజియన్ ఐజీ త్రినాథ్ కుమార్ తెలిపారు. దానిపై ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి అసహనంవ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో పని చేసిన అధికారులు ఇప్పుడు లేరన్నారు. ఉల్లంఘనలకు సంబంధించి వివరాలు సమర్పించాలనిసీఎస్‌ను సీఎం ఆదేశించారు. అవసరమైనచోట ప్రత్యామ్నాయ భూమిని అటవీ పెంపకానికి ఇస్తామని సీఎం తెలిపారు. ఈ విషయంలోఅవసరమైతే జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్యాదవ్‌లతో తాను స్వయంగా భేటీ-అవుతానని సీఎం తెలిపారు. వన్యప్రాణులు లేని అటవీ ప్రాంతాల్లోనూ వన్య ప్రాణుల చట్టంఅమలుచేస్తున్నారని సీఎం అన్నారు. నాన్ వైల్డ్ లైఫ్ ఏరియాల్లో వైల్డ్ లైఫ్ మిటిగేషన్ ఎ÷-లాన్‌కి ఎన్‌హెచ్ఏఐలో ఎటువంటి ప్రొవిజన్స్ లేకపోవడంతో అనుమతులుఆల స్యమవుతున్నాయని అధికారులు సీఎం దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయంలోఅవసరమైనవ్యయం భరించేందుకు సిద్ధంగా ఉన్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

## స్వదేశీ ఉత్పత్తులను వాడండి

మొదటిపేజీ తరువాయి..

తయారు చేసిన' ఉత్పత్తులను విక్రయించాలని విజ్ఞప్తి చేశారు. 'మనం గర్వంగా చెప్పుకుందాం – మనం కొనేది స్వదేశీ, మనం అమ్మేది స్వదేశీ' అని ప్రధాని బహిరంగ లేఖలో పేర్కొన్నారు. దేశంలో నూతన ఏ÷ు సంస్కరణలు అమలులోకి రావడంతో తగ్గిన ఏ÷ు రేట్లు- 375 వస్తువులపై వర్తిస్తాయని పేర్కొన్నారు. ఆటోమొబైల్స్ నుంచి రోజువారీ వినియోగ వస్తువుల వరకు ఈ జీఎస్టీ తగ్గింపు జరిగిందని తెలిపారు. జాతినుద్దేశించి ఆదివారం ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడుతూ.. ఆదాయపు పన్ను సంస్కరణలతో పాటు-, నేటి నుంచి అమల్లోకి వచ్చే జీఎస్టీ రేటు- సవరణలతో భారతీయులు ... 2.5 లక్షల కోట్లు- ఆదా అవుతుందన్నారు. ప్రధాని దీనిని 'బచత్ ఉత్సవ్' గా అభివర్ణించారు. తగ్గిన జీఎస్టీ రేట్లు- పేదలకు, మధ్యతరగతికి గొప్ప ఉపశమనం కలిగిస్తాయని చెప్పారు. ఈ సంస్కరణలతో యువత, రైతులు, మహిళలు, దుకాణదారులు, వ్యాపారులు, వ్యవస్థాపకులు అందరూ గొప్ప ప్రయోజనం పొందుతారని అన్నారు. పండుగ సీజన్‌లో జీఎస్టీ తగ్గింపు అనేది ప్రజలకు మరింత ఆదా అవుతుందన్నారు. కొత్త జీఎస్టీ విధానం మధ్యతరహా, చిన్న వ్యాపారాలపై చూపే సానుకూల ప్రభావాన్ని ప్రధానమంత్రి నొక్కిచెప్పారు. ఇది పోటీ-తత్వాన్ని, ఆర్థిక వ్యవస్థను పెంచుతుందని అన్నారు. జీఎస్టీ తగ్గింపుతో స్నాక్స్, కాఫీ, నెయ్యి, పనీర్, వెన్న, కెచప్, జామ్, డ్రై ఫ్రూట్స్, ఐస్ క్రీం వంటి రోజువారీ వినియోగ వస్తువులపై రేట్లు- తగ్గుతాయి. టీ-వీలు, ఎయిర్ కండిషనర్లు, వాషింగ్ మెషీన్లు వంటి వస్తువులపై కూడా ఏ÷ు తగ్గించారు. ఔషధాలపై 12శాతంనుంచి 5శాతానికి జీఎస్టీ తగ్గించారు. క్యాన్సర్, జన్యుపరమైన, అరుదైన వ్యాధులకు కీలకమైన ప్రాణాలను రక్షించే మందులను పూర్తిగా పన్ను నుంచి మినహాయించారు.

## సీఎం చేతుల మీదుగా బతుకమ్మ కుంట ప్రారంభం

మొదటిపేజీ తరువాయి..

దిక్కరించడం లేదని చెప్పారు. చెరువుల పునరుద్ధరణలో భాగంగా బతుకమ్మ కుంటను రూ.7.40 కోట్లతో హైడ్రా అభివృద్ధి చేసింది. 5 ఎకరాల 12 గుంటల్లో ఉన్న బతుకమ్మ కుంట చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు-చేసింది. 1962-63 లెక్కల ప్రకారం ఇక్కడ 14 ఎకరాల 6 గుంటల్లో బతుకమ్మ కుంట ఉండగా, అప్పట్లో బఫర్ జోన్ తో కలిపి 16 ఎకరాల13 గుంటలు ఉండేది. క్రమంగా ఆక్రమణలకు గురికాగా, తాజాగా హైడ్రా నిర్వహించిన సర్వే ప్రకారం 5 ఎకరాల 15 గుంటలు ఉన్నట్లు- గుర్తించి ఈ స్థలంలో చెరువుని అభివృద్ధి చేసింది. ఈ ఏడాది బతుకమ్మ పండుగ ఉత్సవాలు ఇక్కడే నిర్వహిస్తామని ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. అందుకు అనుగుణంగా హైడ్రా పనులు చేసింది. ఒకప్పటి బతుకమ్మ కుంటతో ప్రస్తుతం పోలిస్తే పూర్తిగా రూపురేఖలు మారాయి.


## నళినికి అండగా ఉంటాం

మొదటిపేజీ తరువాయి..

కలెక్టర్ హనుమంతరావును నళిని ఇంటికి పంపించారు. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ డీఎస్పీని యాదాద్రిభువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు కలిశారు. నళినిని కలెక్టర్ కలిసి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సాయం కావాలన్నా..ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్టు- కలెక్టర్ ఆమెకు వివరించారు. సర్వీసు ఇష్యూలు ఏం ఉన్నా నిబంధనల మేరకు త్వరలోనే పరిష్కరిస్తామన్న సీఎం సందేశాన్ని నళినికి తెలియజేశారు కలెక్టర్ హనుమంతరావు. సోషల్ మీడియా పోస్టులో నళిని ఇలా రాసుకొచ్చారు.. ఒక అధికారిణిగా, ఉద్యమకారిణిగా, రాజకీయవేత్తగా, ఆయుర్వేద ఆరోగ్య సేవిక గా, ఆధ్యాత్మిక వేత్తగా సాగిన నా జీవితం ముగియబోతోంది. నాఆరోగ్య పరిస్థితి నెల రోజులుగా సీరియస్ గా ఉంది. ప్రస్తుతం క్రిటికల్ పొజిషన్ లో ఉన్నాను. మూడురోజుల నుండి నిద్ర లేదు. రాత్రంతా మహా మృత్యుంజయ మంత్రాన్ని జపిస్తూ గడుపుతున్నాను. ఎనిమిది ఏండ్ల క్రితం సోకిన విలక్షణ కీళ్ల జబ్బు గత రెండు నెలలుగా -టైపాయిడ్ , డెంగ్యూ, చికెన్ గున్యా వైరస్ల వల్ల తీవ్ర స్థాయికి చేరింది. కనకణం పేలిపోతున్నట్లు-, ఏ కీలుకా కీలు విరిచేసినట్లు- నొప్పి. తట్టుకోలేక పోతున్నాను అంటూ తన బాధను వెల్లడించింది.

## కేటీఆర్ పరువు నష్టంపై బండి కౌంటర్ దాఖలు

మొదటిపేజీ తరువాయి..



ఒప్పుకున్నారని అఫిడవిట్‌లో తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో కేటీ-ఆర్ పాత్ర గురించి తనకు తెలియదని బండి సంజయ్ పేర్కొన్నారు. కేటీఆర్ తెలంగాణను అత్యంత సంపన్న రాష్ట్రంగా మార్చారన్న పిటిషనర్ వాదనను ఆయన తోసిపుచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో వ్యవసాయం, విద్య, ఆరోగ్యం వంటి రంగాల్లో అవకతవకలు జరిగాయని బండి సంజయ్ ఆరోపించారు. 2014 నుండి 2023 నవంబర్ వరకు రాష్ట్ర అప్పులు భారీగా పెరిగాయని, అలాగే పెండింగ్ బిల్లులు కూడా పెరిగాయని ఆయన తెలిపారు. ఈ కేసులో కోర్టు ఇంజంక్షన్ మంజూరు చేస్తే, అది వాక్ స్వాతంత్ర్యానికి భంగం కలిగిస్తుందని బండి సంజయ్ పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై మాట్లాడినందుకు తన భావ ప్రకటన స్వేచ్ఛను అడ్డుకోవడం సరికాదని ఆయన వాదించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ఆయన కుమారుడు కేటీ-ఆర్ ప్రభుత్వ యంత్రాంగాన్ని దుర్వినియోగం చేసి ప్రతిపక్ష నాయకులు, న్యాయమూర్తులు, వ్యాపారవేత్తల ఫోన్‌లను ట్యాప్ చేయడానికి ఆదేశించారని బండి సంజయ్ ఆరోపించారు. కేటీ-ఆర్ కోరిన రూ. 10 కోట్లు- చెల్లించాల్సిన అవసరం లేదని బండి సంజయ్ అన్నారు. తాను చేసిన వ్యాఖ్యలు నిందితుల వాంగ్మూలం, ప్రభుత్వ పబ్లిక్ డాక్యుమెంట్ల ఆధారంగా ఉన్నందున క్షమాపణలు చెప్పడానికి కూడా నిరాకరించారు.

## ర్యాగింగ్ చేసి విద్యార్థి మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి



జన్నారం, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి) : హైదరాబాద్ మేడ్చల్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న ఆదిలాబాద్ జిల్లా నార్నూరు మండలం నాగల కొండకు చెందిన గిరిజన బిడ్డ సాయి తేజను కళాశాల సీనియర్లు ర్యాగింగ్ చేసి, హింసించి, డబ్బులు అడగడం వలన ఆత్మహత్య చేసుకున్నాడు. గిరిజన బిడ్డ సాయి తేజ విద్యార్థి మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించి, బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జన్నారం మండల అధ్యక్షుడు భీమ్లాల్ నాయక్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన బిడ్డల పైన ఎవరైనా ర్యాగింగ్ కానీ దాడులు చేయాలంటే భయపడే విధంగా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లంబాడి జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాముల నాయక్, బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు బాధావత్ సాయికిరణ్, అజ్మీర రాహుల్‌లు పాల్గొన్నారు.

## బంగారు బతుకమ్మ పాటను విడుదల చేసిన ఎమ్మెల్యే



జన్నారం, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి) : జన్నారం మండలంలోని కలమడుగు వివేకానంద ఆంగ్లమ పాఠశాల ఆధ్వర్యంలో రూపుదిద్దుకున్న బంగారు బతుకమ్మ పాటను సోమవారం రోజున ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ఉట్నూర్ క్యాంప్ కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులకు ఇష్టమైన పండుగ బతుకమ్మ పండుగ. అలాంటి బతుకమ్మ పండగ పైన వివేకానంద పాఠశాల కరస్పాండెంట్ అమరగొండ సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులతో బతుకమ్మ పాటను చాలా చక్కగా చిత్రీకరించారని, పాట చాలా బాగుందని పాఠశాల యాజమాన్యాన్ని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, కరస్పాండెంట్ సతీష్ గౌడ్, ఇన్చార్జ్ తిరుపతి, ట్రస్మా రాష్ట్ర నాయకులు షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

## లాభాలను ప్రకటించే విషయంలో ప్రభుత్వం, సింగరేణి ఏకపక్షంగా వ్యవహరించారు

- 2024 ఽ25 ఆర్థిక సంవత్సరానికి 4,034 కోట్ల రూపాయలు ఫ్యూచర్ ప్రాజెక్టులను తీయడం విడ్డూరంగా ఉంది
- ఏఐటీయూసీ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య



మంచిర్యాల, 22, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) : లాభాలను ప్రకటించే విషయంలో ప్రభుత్వం, సింగరేణి ఏకపక్షంగా వ్యవహరించారని, ఆర్థిక సంవత్సరము 2023-24కు వచ్చిన



లాభాలలో సుమారు 2000 కోట్ల రూపాయలు ఫ్యూచర్ ప్రాజెక్టుల కోసం తీసిన యాజమాన్యం ఈ సంవ త్సరం అనగా 2024 ఽ25 ఆర్థిక సంవత్సరానికి 4,034 కోట్ల రూపాయలు ఫ్యూచర్ ప్రాజెక్టులను తీయడం విడ్డూరంగా ఉన్నదని సింగరేణిలో గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, ఏఐటీయూసీ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య విమర్శించారు. సింగరేణికి వచ్చిన లాభాలను ప్రకటించిన అనంతరం ఏఐటీయూసీ నాయకులతో కలసి మాట్లాడారు. గత సంవత్సరం తీసిన సుమారు రెండు వేల కోట్ల రూపాయలను ఎక్కడ ఖర్చు పెట్టారో వివరాలను తెలపకుండ, ఈ సంవత్సరం కూడా నాలుగు 4 వేల కోట్లను ఎక్కడ కర్చుపెడతారో వివరణ ఇవ్వకపోవడం అనేక అనుమానాలకు తావిస్తుందన్నారు. సింగరేణికి 2024ఽ25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి లాభాలను ప్రకటించడంలో జరుగుతున్న జాప్యానికి నిరసనగా గుర్తింపు కార్మిక సంఘంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఈ నెల 19 న అన్ని డివిజన్లో జిఎం ఆఫీసుల ముందు పెద్ద ఎత్తున ధర్నా చేయడం జరిగిందని, ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కార్మికులు హాజరై ధర్నాలో నిరసన తెలియజేయడం ద్వారా కార్మికులలో ఉన్న వ్యతిరేకతను గ్రహించి ప్రభుత్వం యాజమాన్యం గుర్తింపు కార్మిక సంఘం నాయకులతో చర్చించటానికి సానుకూలంగా స్పందించడం వలన ఈ నెల 20 న ముఖ్యమంత్రి ని యూనియన్ నాయకులుగా కలవటం జరిగిందన్నారు . ఈ సమావేశంలో సింగరేణికి వచ్చిన లాభాలను ప్రకటించడంతో పాటుగా సింగరేణిలో ముఖ్యమైన సమస్యలైన కార్పొరేట్ మెడికల్ బోర్డు, సమస్య, సొంత ఇంటి పథకం అమలు, సింగరేణిలో నూతన ప్రాజెక్టుల ఏర్పాటు , మారుపేర్ల సమస్య , పెరిక్స్ మీద టాక్స్ చెల్లించడం గురించి మొదలగు సమస్యల మీద ముఖ్యమంత్రితో మాట్లాడిన సందర్భంలో అన్ని సమస్యలు విని సానుకూలంగా స్పందించి ఈ విషయాలపై ముఖ్యంగా కంపెనీ లాభాల గురించి ఉపముఖ్యమంత్రితో,సంస్థ చైర్మన్ తో సాయంత్రం వెళ్లి మాట్లాడండి అని, నేను వాళ్లకి సూచన చేస్తానని నాయకులతో ముఖ్యమంత్రి చెప్పడం జరిగిందన్నారు . శనివారం సాయంత్రమే ఉపముఖ్యమంత్రిని, చైర్మన్ తో కలిసి ఈ సమస్యలపై మాట్లాడటానికి ప్రయత్నం చేసిన తమ యూనియన్ నాయకులను తప్పుదోవ పట్టించి శనివారం, ఆదివారం చర్చలు జరపకుండా సోమవారం (నేడు 22న) విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి ఏకపక్షంగా కంపెనీకి వచ్చిన లాభాల్లోంచి 4 వేల కోట్ల రూపాయలు ఫ్యూచర్ ప్రాజెక్టుల కోసం కేటాయిస్తున్నామని కేవలం 2360 కోట్ల రూపాయలు మాత్రమే గత ఆర్థిక సంవత్సరానికి లాభాలు వచ్చిందని ప్రకటించడం అందులో 34 శాతం వాటాను ప్రకటించడం జరిగిందన్నారు. ఈ నిర్ణయం పై గుర్తింపు కార్మిక సంఘంగా తాము తీవ్రంగా నిరసన తెలియజేయడం జరిగిందన్నారు . ఈ కార్యక్రమంలో అడిషనల్ జనరల్ సెక్రెటరీ మిరియాల రంగయ్య, డిప్యూటీ జనరల్ సెక్రటరీలు కే. సారయ్యకే. కే. వీరభద్రయ్య, వైవి రావు, మద్దీ ఎల్లయ్య, కేంద్ర ఉపాధ్యక్షులు ఎల్ .ప్రకాష్, కేంద్ర కార్యదర్శిలు అక్బర్ అలీ, వంగ వెంకట్, బ్రాంచ్ కార్యదర్శిలు %ఐచ%. బాజీ సైదా, సలేంద్ర సత్యనారాయణ, దాగం మల్లేష్, ఎస్. తిరుపతి, జిగురు రవీందర్, వై. రాంగోపాల్, రమణారావు, డిటి రావు, నాయకులు కొట్టే కిషన్ రావు, మోత్కూరి కొమరయ్య, సుదర్శన్, క్రాంతి , రాంనర్సయ్య, రంగు శ్రీనివాస్, కాంటాక్ట్ కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుర్రం తిరుపతి, బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో ఆదివాసులకు న్యాయం చేయాలి

రాజ్ గొండ్ సేవా సమితి మండల అధ్యక్షుడు ఆత్రం పరమేశ్వర్...



నార్నూర్ సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి) : గ్రామాల్లో జనాభా ప్రాతిపదికన ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో ఆదివాసులకు న్యాయం చేయాలని రాజ్ గొండ్ సేవా సమితి మండల అధ్యక్షుడు ఆత్రం పరమేశ్వర్ అన్నారు. ఆదివాసీ నాయకులతో కలిసి సోమవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రాజలింగం ను వినతి పత్రం అందజేశారు. గిరిజనుల కోసం ప్రత్యేకంగా కేటాయించిన ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో మండలానికి తీవ్ర అవకతలు చోటుచేసుకున్నాయని పేర్కొన్నారు. నార్నూర్ గాదిగూడ మండలాల్లో గిరిజన జనాభా ఆధారంగా ప్రతి గ్రామానికి ఎన్ని ఇండ్లు కేటాయించారో స్పష్టంగా తెలియజేసి సంబంధిత ఇందిరమ్మ కమిటీ ద్వారా లబ్ధిదారులకు ఎంపిక చేసి జాబితాను జిల్లా కలెక్టర్ ను పంపించారు. కానీ నార్నూర్ మండలంలో మాత్రం గిరిజన జనాభాను పరిగణలోనికి తీసుకోకుండా కొందరు అధికారులు మరియూ రాజకీయ నాయకులు తమ సొంతంగా లబ్ధిదారులను ఎంపిక చేసి ఆ జాబితాను కార్యదర్శుల ద్వారా గ్రామాలకు తెలియజేశారన్నారు. కార్యదర్శులను విచారిస్తే ఈ ప్రక్రియలో జరిగిన అసమానతలు స్పష్టమవు న్తాయని అన్నారు. మండలానికి 82 ఇండ్లు మంజూరు కాగా వాటిలో 40 పై చిలుకలు ఇండ్లు కేవలం మూడు గ్రామ పంచాయతీ కే కేటాయించి మిగిలిన 20 గ్రామ పంచాయతీ లకు తీవ్రమైన అన్యాయం చేశారని తెలిపారు. ముఖ్యంగా ఖైర్దాట్వా,బలాన్ పూర్,గంగాపూర్, చోర్గావ్, వంటి గిరిజన గ్రామాలకు ఒక ఇల్లు కూడా కేటాయించక పోవడం గమనారం అన్నారు. తక్కువ జనాభా కలిగిన గ్రామాలకు ఎక్కువ ఇండ్లు,ఎక్కువ జనాభా కలిగిన గ్రామాలకు తక్కువ ఇండ్లు ఇవ్వడం ప్రభుత్వ కార్యాలయంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు చేస్తున్న వారికి కూడా ఇల్లు కేటానించడం తీవ్రమైన అవకతలకు చోటు చేసుకున్నాయని అన్నారు. ఈ అంశం పై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేయాలనీ ఇందులో పాలు పంచుకున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని నిజమైన అరులైన గిరిజనులకు ఇండ్లు కేటాయించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం అందించిన వారిలో జిల్లా నాయకులు చతుర్ శావ్, వివిధ గ్రామాల ఆదివాసీ నాయకులు పటేల్ లు సిడం మారుతి,కనక బాది రావ్,మెస్రం లక్ష్మణ్,కుర్సెంగా అమృత్ రావ్,కుమ్ర కొద్దు,జగన్నాథ్ రావ్, సిడం జంగు, పెందూర్ పరశురామ్ తదితరులు ఉన్నారు.

## యూరియా కొరత నివారణ

- పత్తికి కనీస మద్దతు ధర - పోడు భూములకుపట్టాలు
- అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులునందిరామయ్య



నిర్మల్, సెప్టెంబర్ 22,(ప్రజాజ్యోతి) : నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు అఖిల భారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్రంలో తీవ్రమైన యూరియాకొరతను నివారించి రైతులకు యూరియా సరఫరా చేయాలని, పత్తి పంటకు కనీసం మద్దతు ధరలు అమలు చేసి, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, సోమవారం రోజున నిర్మల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏవో గారికి వినోద్ పత్రం ఇవ్వడం అయినది. ఈ సందర్భంగా (ఏఐయుకేఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షులు నంది రామయ్య మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న తీరు రైతు వ్యతిరేక విధానాలు కొనసాగిస్తున్నారని రైతులను యూరియా కొరతతో హరిగోశ పడుతున్న ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం దారుణమైన విషయమని అన్నారు. రైతులు పంటలు నష్టపోతా మని ఆందోళన గురవుతున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమస్య తీర్చడానికి సరైన కృషి చేయవలసిన అవసరం ఉందని గత జూలై నుండి రైతాంగం రోడ్లపైకి వచ్చి కోపరేటివ్ సొసైటీలు రైతు వేదికలు ప్రైవేట్ ఎరువుల దుకాణాల ముందు యూరియా కొరకు బారులు తీరి నిలబడి కొనుగోలు ప్రయత్నం చేస్తుంటే యూరియా మాత్రం అందడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. పత్తి పంటకు సామినాథన్ సిఫార్సుల ప్రకారం సమగ్ర ఖర్చుల ప్రతిపాదికన ధరను సీటు ప్లస్ 50 శాతం లెక్కన నిర్ణయించవలసినదిగా కోరుతున్నాం. ఈ లెక్కన ఈ సంవత్సరం 10,075 రూపాయలు కనీస మద్దతు ధరలను నిర్ణయించవలసిందిగా డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికలకు ముందు రైతులకు అనేక వాగ్దానాలు చేసింది వాగ్దానాలు ఇప్పటికీ నెరవేర్చకపోవడం దారుణమని అన్నారు. కొత్తగా తెస్తున్న భూభారతిలో కూడా రాష్ట్రంలో సాగు చేస్తున్న పోడు భూముల రైతులకు ఇవ్వాల్సిన పట్టాల విషయం ప్రస్తావన రావడం లేదు,పోడు రైతులను ఫారెస్ట్ అధికారులు టీములుగా వెళ్లి భయభ్రాంతులకు గురి చేస్తున్నారు అని మండిపడ్డారు. ఈ సమస్యలన్నిటిని పరిష్కరించాలని లేనియెడల రాష్ట్ర వ్యాప్త ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎంఎల్ మాస్ లైన్ పార్టీ నిర్మల్ జిల్లా కార్యదర్శి కె రాజన్న,గోరె భాయ్, లక్ష్మీ నారాయణ వర్మ, గోనె లచ్చన్నలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి వేదిక గ్రీవెన్స్ డే

- ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ
- జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదులు స్వీకరణ
- ఎస్పీ డా.జి.జానకి షర్మిల



నిర్మల్, సెప్టెంబర్ 22, (ప్రజాజ్యోతి) : నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం నందు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి నిర్మల్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఆర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి వెంటనే పిర్యాదు దారుల ముందే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ల ద్వారా బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో అని ఎప్పటికప్పుడుసమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా వారి సమస్యలను మా దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు. గ్రీవెన్స్ డేలో వచ్చిన ప్రతి ఫిర్యాదు పైన సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేసి, ఫాలోఅప్ చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరగకుండా పర్యవేక్షణ చేస్తామని హామీ ఇచ్చారు. బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పారదర్శక విధానంలో చర్యలు తీసుకోవడమే మా ప్రధాన లక్ష్యం అని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.


## మహిళా, ప్రజా భద్రత... మా పోలీస్ బాధ్యత

- బతుకమ్మ, దుర్గామాత నవరాత్రి వేడుకలకు ముందస్తు భద్రతా ఏర్పాట్లు పూర్తి
- పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్.,



మంచిర్యాల, 22, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) : మహిళా, ప్రజా భద్రత తమ పోలీస్ ల బాధ్యత అని, బతుకమ్మ, దుర్గామాత నవరాత్రి వేడుకలకు ముందస్తు భద్రతా ఏర్పాట్లు పూర్తి చేనట్లు పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్., సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల, పెద్దపల్లి జోన్‌ల పరిధిలో రామగుండం పోలీస్ శాఖ మహిళలు బతుకమ్మ ఆడే ప్రాంతాల్లో, దుర్గామాత అమ్మవారు ఏర్పాటు చేసిన ప్రాంతాలలో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ, పెట్రోలింగ్, విషబుల్ పోలీసింగ్ నిర్వహిస్తూ ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని రామగుండం పోలీస్ కమీషనర్ తెలిపారు. మహిళలపై వేధింపులు, ఈవ్‌టీజింగ్ లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎలాంటి ఆటంకాలు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడటం మహిళ రక్షణ పోలీసుల బాధ్యత అన్నారు . పోలీసులు ప్రత్యేకంగా నిఘా, పర్యవేక్షణ నిర్వహించడంతో పాటు, ప్రజల భద్రతకు సంబంధించిన సమస్యలపై అవగాహన కల్పిస్తామని, ముఖ్యంగా సాయంత్రం పూట బతుకమ్మలు ఆడే సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు నిఘా పెట్టి, ప్రజలకు, ముఖ్యంగా మహిళలు, పిల్లలకు ఏవైనా అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు, పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తూ, విజిబుల్‌గా ఉంటూ వెంటనే స్పందించి సహాయం అందిస్తారని తెలిపారు. బతుకమ్మ పండుగ సంబరాల సమయంలో మహిళల, ప్రజల భద్రతను పర్యవేక్షించడం పోలీసుల ప్రధాన బాధ్యత అని, ప్రజలు సురక్షితంగా పండుగను ఆనందించేలా చూడటానికి పోలీస్ కృషి చేస్తుందన్నారు. దుర్గామాత నవరాత్రి వేడుకలను రామగుండం కమీషనరేట్ వ్యాప్తంగా శాంతియుత వాతావరణంలో నిర్వహించడం కోసం అన్ని ముందస్తు భద్రతా ఏర్పాట్లు పూర్తి చేయబడ్డాయని, దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో నిర్వాహకులు తప్పనిసరిగా భద్రతా నిబంధనలు పాటించాలని పోలీస్ కమిషనర్ సూచించారు. వేడుకల సమయంలో ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నం చేస్తే, కఠినమైన చర్యలు తీసుకోవబడతాయని హెచ్చరించారు. ఏమైనా సమస్యలు గమనించిన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లేదా డయల్ 100 ద్వారా సమాచారం అందించాలని, సామాజిక మాధ్యమాల్లో తప్పుడు వార్తలు, వదంతులను నమ్మవద్దన్నారు. పండగ ఉత్సవాలను సురక్షితంగా జరుపుకోవడంలో పోలీస్ అధికారులకు సహకరించాలని, ప్రజల సహకారంతో ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించేందుకు పోలీస్ నిఘా కొనసాగుతుందని కమిషనర్ తెలిపారు. పండుగ సెలవులను పురస్కరించుకొని సొంత ప్రాంతాలకు, బంధువుల ఇండ్లకి, విహార యాత్రలకు వెళ్లే ఆయా గ్రామాల, కాలనీల ప్రజలు తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే తప్పనిసరి స్థానిక పోలీస్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని, వారి వివరాలు నమోదు చేసుకొని వారి ఇళ్లపై నిఘా ఏర్పాటు చేస్తామని, అదేవిదంగా మీ గ్రామం, పట్టణం, కాలనీలో ఎవరైనా నుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీసు స్టేషన్ కు తప్పనిసరిగా సమాచారం డయల్ 100కు కాల్ చేసి సమాచారం అందించాలని సీపీ సూచించారు.

## యూరియా కొరత తీర్చాలని కలెక్టర్‌కు వినతి పత్రం అందజేత



మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబర్ 22 ప్రజాజ్యోతి : మంచిర్యాల జిల్లాలో అన్ని మండలాల్లో యూరియా కొరత ఉందని ఆ కొరత తీర్చాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు సోమవారం ప్రజా ఫిర్యాదుల విభాగంలో బిఆర్ఎస్ పార్టీ మంచిర్యాల జిల్లా కార్యదర్శి జాడి గంగాధర్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే రైతు యూరియా లేక అల్లల్లాడుతున్నారన్నారనీ ప్రస్తుతం రైతులు వేసుకున్న వరి పైరు పొట్ట దశకు చేరుకున్న తరుణంలోసరిపడ యూరియా లేకపోవడంతో దిగుబడి తగ్గే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో రైతులకు ఇంత యూరియా కొరత లేకుండా అందించారనీ అన్నారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో యూరియా దొరకడమే గగనమైందన్నారు. యూరియా కోసం రైతులు క్యూ లైన్‌లో నిల్చొని తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఒక్క పాస్ బుక్కు ఒకే యూరియా బస్తా ఇవ్వడం సరికాదన్నారు. ఎకరానికి ఒక యూరియా బస్తా ఇచ్చి రైతులను ఆదుకోవాలనీ కోరారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎంల గోదాంను పరిశీలించిన జిల్లా కలెక్టర్





నిర్మల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 22, (ప్రజాజ్యోతి) : సోమవారం కలెక్టరేట్ సమీపంలోని ఈవీఎంల గోదాంను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పరిశీలించారు. గోదాంలో భద్రపరచిన బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వీవీ ప్యాట్లను తనిఖీ చేసి సంబంధిత రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణలో పారదర్శకత, నిష్పక్షపాతానికి ఎలాంటి లోటు ఉండకూడదని స్పష్టం చేశారు. గోదాంలో భద్రతా ఏర్పాట్లను మరింత బలోపేతం చేయాలని అధికారులను ఆదేశించారు. 24 గంటల సెక్యూరిటీ, సీసీ కెమెరాల పర్యవేక్షణ, అగ్ని మాపక పరికరాలు తప్పనిసరిగా సిద్ధంగా ఉంచాలని సూచించారు. పోలీసు సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. పారదర్శకమైన ఎన్నికల కోసం అన్ని చర్యలు కచ్చితంగా అమలు చేయాలనీ కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సర్ఫరాజ్, సిబ్బంది రాజశ్రీ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైద్యులను నియమించాలి



నార్నూర్ సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి) : ఉమ్మడి నార్నూర్ గాదిగూడ మండలం కేంద్రంలోని ముప్పై పడకల ఆసుపత్రిలో వైద్యులు లేక ఎంతమంది చనిపోతున్నారనిఉన్న సమస్యలపై బిజెపి మండల అధ్యక్షులు భిక్కు రాథోడ్ ఆమరణ నిరహార దీక్ష మంగళవారం నుంచి ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట దీక్షచేపట్టినట్లు విలేకరుల సమావేశంలో తెలిపారు ప్రభుత్వం వచ్చే వరకు దీక్ష కొనసాగుతుందన్నారు పూర్తీ స్థాయి వైద్య సిబ్బందిని అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉంచేంతవరకు ఆమరణ నిరహార దీక్ష విరమించేదిలేదన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రకాష్ జిల్లా నాయకులు దేవిదాస్ రాజా బాబు రాజు శ్రీకాంత్ హనుమంతు శ్రీధర్ మహేందర్ గణేష్ ఆలం బింరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు





బోథ్, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి) : బజారత్నూర్ మండలంలోని గిర్నూర్ గ్రామములో రాజ రాజేశ్వర విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు జరిగాయి. విద్యార్థులు సాంప్రదాయ వేషధారణలో ప్రత్యేకంగా ఆకట్టుకున్నారు. బతుకమ్మ సంబరాలు అనగానే గుర్తుకు వచ్చింది గౌరమ్మ పూజ అలాంటి గౌరమ్మకి పూజా చేసి విద్యార్థులు చేసిన నృత్యాలు అందరిని ఆకర్షించాయి. ఈ కార్య క్రమంలో కళాశాల కరస్పాండెంట్ సామల స్వర్ణలత మాట్లాడుతూ బతుకమ్మ పండుగ ప్రధానంగా స్త్రీలచే జరుపుకోబడుతుంది అని, బతుకమ్మ పండుగను తెలంగాణ రాష్ట్రంలో భాద్రపదమాసం అమావాస్య నుండి తొమ్మిది రోజులపాటు జరుపుకుంటారు. తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగలో మొదటిరోజు బతుకమ్మను ఎంగిలిపువ్వ బతుకమ్మ అని, చివరి రోజు బతుకమ్మను సద్దుల బతుకమ్మ అని అంటారు. బతుకమ్మ పండుగకి ఆడపడుచులు అందరూ అత్తవారింటి నుండి కన్నవారింటికి చేరుకొని పువ్వుల పండుగ జరుపుకోవడానికి తయారవుతారు. తొమ్మిది రోజులు పాటు బతుకమ్మ చుట్టూ తిరుగుతూ ఆడుతారు ఆ తర్వాత దగ్గరలో ఉన్న నీటి కుంటలలో నిమజ్జనం చేస్తారు అని విద్యార్థులకి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఆధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పర్యావరణ విద్య బ్రాండ్ అంబాసిడర్‌గా డి మోహన్ రావు



నిర్మల్, సెప్టెంబర్ 22, (ప్రజాజ్యోతి) : నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు రోజుపర్యావరణ విద్య బ్రాండ్ అంబాసిడర్‌గా జిల్లా ఎన్‌జిసి సమన్వయకర్త డి.మోహన్ రావును నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర ఎన్‌జిసి డైరెక్టర్ శ్రీ డబ్ల్యూ జి.ప్రసన్నకుమార్ ఇచ్చిన నియామక ఉత్తర్వులను నేడు నిర్మల్ జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ డి భోజన్న గారి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా డి ఇ ఓ శ్రీ భోజన్న , మోహన్ రావును అభినందిస్తూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో పర్యావరణ విద్యలో భాగంగా, పర్యావరణ పరిరక్షణ, వ్యర్థాల నిర్వహణ, ప్లాస్టిక్ నివారణ, సుస్థిర అలవాట్లపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు పర్యావరణ పట్ల అవగాహన కల్పించాలని తెలిపినారు.

## దుర్గామాతకు ప్రత్యేక పూజలు

- ఆలయ ప్రాంగణంలో ప్రతిరోజు సాంస్కృతిక కార్యక్రమాలు



తాండూరు సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి) : తాండూరు మండలం సింగోణి ప్రాంతమైన మాదారం టౌన్ షిప్ లోని కోదండ రామాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు వేద పండితులు అవధూత శర్మ ఆధ్వర్యంలో తొమ్మిది రోజులపాటు అమ్మవారికి దసరా శరన్నవరాత్రుల సందర్భంగా ప్రత్యేక పూజలు చేయనున్నారు మొదటి రోజు బాల త్రిపుర సుందరి దేవి అవతారంలో ఉన్న అమ్మవారికి భక్తులు కానుక రూపంలో మొక్కులు చెల్లించుకొని అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు ఉదయం సాయంత్రం వేళలో ప్రత్యేక పూజలు నిర్వహించడంతోపాటు ఆలయ ప్రాంగణంలో ప్రతిరోజు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వాహకుల సహాయ సహకారాలతో కొనసాగించనున్నారు మొదటి రోజు పూజా కార్యక్రమంలో సూరం రవీందర్ రెడ్డి తులసి దంపతుల పూజలో పాల్గొనగా టౌన్షిప్ లోని భక్తులందరూ అశేషసంఖ్యలోఅమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## స్వయంభూ శ్రీ తిమ్మప్ప స్వామికి బంగారు పాదాలు వితరణ




**మల్దకల్ సెప్టెంబర్ 22(ప్రజాజ్యోతి డివిజన్):** ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం ధరూర్ మండలం మన్నపురం గ్రామానికి చెందిన ప్రేమ్ కిషన్ రావు కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో తయారు చేయించిన బంగారు పాదాలను స్వామివారికి బహూకరించారు.ఈ సందర్భంగా బంగారు పాదాలను స్వామి ముందు ఉంచి పూజలు నిర్వహించి అలంకరింపజేశారు.అనంతరం ఈవో సత్య చంద్రారెడ్డి,పట్వారి అరవిందరావు,అర్చకులు దాతను స్వామివారి శేష వస్త్రంతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఈవో సత్య చంద్రారెడ్డి,చంద్రశేఖరరావు,బాబురావు మధుసూదన్ రెడ్డి ఆలయ అర్చకులు దేవాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### హోమ్ గార్డ్స్ సిబ్బంది సంక్షేమానికి
## ప్రత్యేక చర్యలు: జిల్లా ఎస్పీ టి శ్రీనివాసరావు

– హోమ్ గార్డ్స్ సిబ్బందికి ఉలెన్ జాకెట్స్ రెయిన్ కోట్స్ అందజేత




**గద్వాల సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి ప్రతినిధి):** జిల్లాలో పని చేస్తున్న హోమ్ గార్డుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని డి.జి.పి.కార్యాలయం నుండి వచ్చిన ఉలెన్ జాకెట్స్ %డ% రెయిన్ కోట్స్ ను జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు సోమవారం తన కార్యాలయంలో హోంగార్డ్ సిబ్బందికి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లాలో విధులు నిర్వహిస్తున్న హోమ్ గార్డ్స్ పోలీసు శాఖలో అంతర్గత భాగమని, పోలీసులతో పాటే నిరంతరం తమ సేవలను అందిస్తున్నారని అన్నారు. వర్షాకాలంలో, చలికాలంలో హోమ్ గార్డ్స్ కి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సక్రమంగా విధులు నిర్వర్తించేందుకు ఉలెన్ జాకెట్స్ %డ% రెయిన్ కోట్స్ అందజేస్తున్నామని తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్లో పోలీసు సిబ్బందితో పాటు విధులు నిర్వహిస్తున్నారని, క్లిష్ట పరిస్థితులలో కూడా వివిధ బందోబస్తు విధుల్లో చాలా సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నారన్నారు. హోమ్ గార్డ్స్ అధికారులు,సిబ్బంది ఎవరికైన సమస్యలు ఉంటే నేరుగా తనని సంప్రదించవచ్చని,రాష్ట్ర పోలీస్ శాఖ సిబ్బంది కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలోఏ.ఆర్ డీఎస్పీ నరేందర్ రావు, ఆర్.టి.వెంకటేష్,ఆర్.ఎస్సై విజయభాస్కర్ మరియు హోమ్ గార్డు సిబ్బంది పాల్గొన్నారు.


## రోగులకు ఆప్యాయతతో సేవలు అందించాలి

– నర్సింగ్ విద్యార్థులతో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట ముచ్చట
– బిఆర్ఎస్ నాయకుణ్ణి తండ్రికి పరామర్శ




**గోపాల్ పేట, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి):** గోపాల్ పేట మండలం సాకలిపల్లి గ్రామ బిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస రెడ్డి తండ్రి రామ్ రెడ్డి అనారోగ్యంతో ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సోమవారం పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. అనంతరం ఆసుపత్రికి వచ్చిన రోగులను పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నర్సింగ్ విద్యార్థులను పలకరించి నర్సింగ్ కోర్స్ ఎంచుకొని రోగులకు సేవలు అందించాలన్న ఆలోచనను అభినందించారు. రోగుల పట్ల ఆప్యాయంగా ఉంటూ సేవలు అందించాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు తమరి హయంలో ఎన్నో వైద్య, విద్యా సంస్థలు వచ్చి మాలో ఆత్మస్థైర్యం పెంచాయని అందుకు ధన్యవాదాలు తెలిపారు. ఆయన వెంట జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, జోహెబ్ హుస్సేన్, చంద్రశేఖర్, గన్నోజు మోహన్, నాగేంద్రం ఉన్నారు.

### మొదటి రోజు శ్రీ బాలా
## త్రిపుర సుందరి దేవిగా శ్రీవాసవి మాత



**మల్దకల్ సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి డివిజన్):** అమ్మల గన్నయమ్మ ముగ్గురమ్మల మూలపుటమ్మ చాలా పెద్దమ్మ శ్రీ వాసవి మాత నవరాత్రి ఉత్సవాలలో శ్రీ బాలా త్రిపుర సుందరి దేవిగా అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో మొదటి రోజు ప్రత్యేక పూజలు అభిషేకాలు హోమం ప్రారంభించారు. అమ్మవారికి మొదటి రోజు నైవేద్యంగా పులిహోర సమర్పించారు. సాయంత్రం ఆర్యవైశ్య సోదరీమణులు కుంకుమార్చన సామూహికంగా నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు నాగరాజు పట్టణ అధ్యక్షులు బాదామి శ్రీనివాసులు వ్యవస్థాపకులు మనసాని నాగరాజు సభ్యుల ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు రమేష్ ఆచారి,రవి, చైతన్య ఆధ్వర్యంలో పూజలు జరిగాయి.

### కేటీ దొడ్డి మండలంలోని
## పలు సమస్యలపై కలెక్టర్‌కు వినతి



**గద్వాల సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి ప్రతినిధి):** కేటి దొడ్డి మండలంలోని గువ్వలదిన్నె నుండి నందిన్నె వరకు,గువ్వలదిన్నె నుండి పూజారి తాండ వరకు,గువ్వలదిన్నె నుండి ఇర్కిచేడు వరకు ఈగ్రామాలకు ఇప్పటి వరకు కనీసం రోడ్లు వెయ్యలేదు.వర్షాకాలం నీళ్లు ఆగి గుంతలు,గుంతలు అయ్యి నడవడానికి కూడ ఇబ్బందిగా ఉంటుంది. గువ్వలదిన్నె, పూజారి తాండ, తోటతాండ, వాగు తాండ, తూర్పు తాండ గ్రామాల నుండి పింఛన్ దారులు ప్రతి నెల ఇర్కిచేడుకి నడుచుకుంటూ వెళ్లి పింఛన్ తీసుకుంటారు.కే టి దొడ్డి నుండి నందిన్నెకు వెళ్లి పింఛన్ తెచ్చుకుంటారు.కాబట్టి ఎవరి ఊర్లలో వాళ్ళకి అకౌంట్లలో డబ్బులు జమచేయాలి.బస్సు సౌకర్యం లేక స్కూల్ విద్యార్థులు రోజు నడవలేక బడికి కూడా వెళ్లలేని దుస్థితి,ఏమైనా అవసరం కొరకు వేరే ఊరికి వెళ్లాలంటే బైక్,బోలెరో తప్ప బస్సు మాత్రం లేదు ఇంత విజ్ఞాన కాలంలో అభివృద్ధి చెందిన కూడా ఇలాంటి సమస్యలు కూడ పరిష్కరించకపోవడం చాలా బాధకమైన విషయం కాబట్టి ఇప్పటికైనా కలెక్టరు గారే స్వయంగా వచ్చి చూసైనా కానీ మాగ్రామ సమస్యలు అర్థం చేసుకొని పరిష్కరించాలని మా గ్రామాల తరపున వేడుకుంటున్నామని గ్రామ ప్రజలు కోరారు.ఈ కార్యక్రమంలో జంబయ్య,ఈ నారాయణ గౌడ్, మాశప్ప తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

– మొదటిరోజు అమ్మవారు బాలా త్రిపుర సుందరి దేవి అవతారంలో భక్తులకు దర్శనం





**దేవరకద్ర సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి** దేవరకద్ర మండల కేంద్రంలో సోమవారం దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అట్టాసంగా ప్రారంభమయ్యాయి. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండపాలను రంగురంగులతో పూలతో అలంకరణ చేశారు. స్థానిక ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయంలో అర్చకులు వాసవి మాతకు భక్తితో పూజలు చేసి పట్టు వస్త్రాలతో అలంకరించారు. భక్తులకు బాల త్రిపుర సుందరి దేవి అవతారంలో దర్శనమిచ్చారు. మహిళలు కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. అలాగే స్థానిక శివాలయం ప్రాంగణంలో అమ్మవారికి అర్చకులు పూజలు చేశారు. తదుపరి అటు వస్త్రాలతో పూలతో అలంకరించారు. అక్కడ కూడా అమ్మవారు బాల త్రిపుర సుందరి దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. అదేవిధంగా వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో కూడా అర్చకులు అమ్మవారికి పూజలు చేసి పట్టు వస్త్రాలతో పూలతో అలంకరించారు. అక్కడ కూడా అమ్మవారు బాలా త్రిపుర సుందరి అవతారంలో దర్శనమిచ్చారు. అదేవిధంగా మండల పరిధిలోని లక్ష్మీ పల్లి గ్రామంలో కనకదుర్గ దివ్య క్షేత్రం నందు అమ్మవారికి అర్చక పూజలు చేసి పట్టు వస్త్రాలతో అలంకరణ చేశారు. హోమ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో అమ్మవారు బాలా త్రిపుర సుందరిది అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మొత్తం మీద మొదటి రోజు అమ్మవారు భక్తులకు బాలా త్రిపుర సుందరి దేవి అవతారంలో దర్శనం ఇవ్వడం జరిగింది. భక్తులు కూడా అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో లక్ష్మి పల్లి గ్రామంలో ప్రతాప్ రెడ్డి దంపతులు పూజలు నిర్వహించారు.

## వృద్ధులకు 4000 పెన్షన్ వికలాంగులకు 6000 పెన్షన్ పెంచినవి ఇవ్వాలి



**కొల్లాపూర్ సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)** రాష్ట్ర వ్యాప్తంగా కాలికి బలపం కట్టుకొని తిరుగుతున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మన్యం శ్రీ మంద కృష్ణ మాదిగ.వృద్ధులకు 4000 వికలాంగులకు 6000 కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము పెంచాము అని చెప్పారు మరి ఇప్పటికీ మంజూరు చేయలేదని. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గాలలో సన్నాహక సదస్సులను నిర్వహిస్తూ వికలాంగులను వృద్ధులను కలుసుకోవడానికి సభలు ఏర్పాటు చేసుకొని. కొల్లాపూర్ పట్టణ కేంద్రంలోని మహబూబ్ ఫంక్షన్ హాల్ లో నియోజకవర్గ సన్నాహక సదస్సు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ వితంతుల ఓట్లు వృద్ధుల ఓట్లు ఒంటరి మహిళ ఓట్లు వికలాంగుల ఓట్లు వేసుకొని గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం 2023 సంవత్సరము డిసెంబర్ నెలలో ఎలక్షన్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానము మా పార్టీ అధికారంలోకి వస్తే మీకు పెన్షన్లు పెంచుతామని మాట ఇచ్చారు, కానీ ఇంతవరకు ఒక్కరికి కూడా ఇవ్వలేదని రాష్ట్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు మందకృష్ణ మాదిగ. 2007 సంవత్సరంలో ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో పెన్షన్ల పైన రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేసి పెన్షన్లు పెంచిన ఘనత ఎమ్మార్పీఎస్ కు ఉన్నది అని మాట్లాడారు. ఇప్పుడు అధికార పార్టీలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ పెంచిన పింఛన్లు గురించి రాష్ట్ర ప్రభుత్వంపై మాట్లాడటం లేదు ఎందుకు అని ప్రతిపక్ష పార్టీ పైన మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్ల పైన జీవనాధారంగా కొనసాగించే వృద్ధులు ఎందుకంటే రాష్ట్రవ్యాప్తంగా ఉన్నారు. గ్రామాలలో వృద్ధులు బుక్కెడు బువ్వ కోసం జీవిస్తున్న వృద్ధులు ఎంతోమంది ఉన్నారు వృద్ధుల పెన్షన్లను చూసి కుటుంబాలలో బుక్కెడు బువ్వ పెట్టే వాళ్ళు ఎంతోమంది ఉన్నారు, వితంతులు ఒంటరి మహిళలు వికలాంగులు కుటుంబాలలో పెన్షన్ల పైన జీవనం పోషిస్తున్న వాళ్లు ఎంతోమంది ఉన్నారు కాబట్టి మీరు తక్షణమే పెంచిన పెన్షన్లను ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వము పెన్షన్లు మంజూరు చేసే వరకు ఎంఆర్పిఎస్ ఉద్యమం ఆగదని మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా మండలాలలో దీక్షలు చేపట్టే కార్యక్రమం చేపడతామని సన్నాహక సభ వేదికపై నుండి రాష్ట్ర ప్రభుత్వాన్ని మంద కృష్ణ మాదిగ డిమాండ్ చేశారు, అనంతరం అప్పటికి రాష్ట్ర ప్రభుత్వము ఇచ్చిన మాట నెరవేర్చకపోతే ఎమ్మార్పీఎస్ ఉద్యమం హైదరాబాదులో పెద్ద ఎత్తున లక్షలాది వృద్ధులు వితౌంతులు వికలాంగులు ఒంటరి మహిళలు సమక్షంలో హైదరాబాదు పిలుపు ఇవ్వడం జరుగుతుందని మాట్లాడారు. 2007లో పెన్షన్లు పెంచిన ఘనత ఎంఆర్పిఎస్ కి ఉన్నది అదే విధంగా మళ్లీ రాష్ట్రంలో వికలాంగులు ఒంటరి మహిళలు నేత గీత బీడీ కార్మికులతో పాటు ఇతర పెన్షన్ దారులకు రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్లు ఇచ్చే అంతవరకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై మా పోరాటం ఆగదని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా కొత్త పెన్షన్లు పెట్టుకున్న విధముగా అవకాశం కల్పించి ప్రతి ఒక్కరికి పెన్షన్లు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా సంక్షేమ పథకాల గురించి ఒక పార్టీపై మరొకరు విమర్శలు చేసుకోవడం తప్ప ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల గురించి ప్రతిపక్ష పార్టీ రాష్ట్ర అధికార పార్టీని అడగడం లేదు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చకుండా కాలం గడుపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ. కార్యక్రమంలో. ఎమ్మార్పీఎస్ మండలాల ఇన్చార్జులు జిల్లాల ఇన్చార్జులు గ్రామ పార్టీ అధ్యక్షులు వృద్ధులు ఒంటరి మహిళలు వికలాంగులు వితంతులు తదితరులు పాల్గొన్నారు.

### భక్త మార్కండేయ దేవాలయంలో
## మొదటిరోజు బాల త్రిపుర సుందరి దేవిగా దర్శనం



**మల్దకల్ సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి డివిజన్):** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవంలో మొదటిసారిగా అమ్మవారిని మల్దకల్ పద్మశాలీయుల సంఘం ఆధ్వర్యంలో మొదటిరోజు బాల త్రిపుర సుందరి దేవిగా అలంకరించి,విశేష పూజలు, అభిషేకాలు సోమవారం శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో నిర్వహించారు. మొదటి రోజు అమ్మవారికి నైవేద్యంగా పులిహోర సమర్పించారు. సాయంత్రం పద్మశాలి మహిళా మణులచే సామూహిక కుంకుమార్చన, భక్తి గీతాలు, కోలాటాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కుల బాంధవులు, ఆలయ కమిటీ సభ్యులు, పిల్లలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారనీ భక్త మార్కండేయ స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు దామ నరేష్ తెలిపారు.

## ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించండి

– అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)** ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, డి ఆర్ డి ఓ పి డి ఉమాదేవితో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ముఖ్యమంత్రి ప్రజావాణి, మంత్రి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, ప్రతి సోమవారం జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణికి మొత్తం 28 ఫిర్యాదులు వచ్చాయి. ప్రజల ఫిర్యాదులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని అధికారులను సూచించారు. ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా అదనపు ఎస్పీ
## (అడ్మిన్)గా భాద్యతలు స్వీకరించిన కె శంకర్



**గద్వాల సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి ప్రతినిధి):** రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన అదనపు ఎస్పీల బదిలీలలో భాగంగా జోగుళాంబ గద్వాల్ జిల్లా అదనపుగా ఎస్పీ(అడ్మిన్)గా వచ్చిన కె.శంకర్ సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం లో భాద్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావుని ఎస్పీ ఛాంబర్ లో మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందజేశారు.

## ఆలయంలో భక్తులకు అన్నదానం..



**దేవరకద్ర సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి** మండల కేంద్రంలోని స్థానిక ఈశ్వర వీరప్పయ్య స్వామి ఆలయ ప్రాంగణంలో సోమవారము భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామానికి చెందిన వడ్ల చంద్రమౌళి చారి పావని దంపతులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అన్ని దానాల కన్నా అన్నదానం మహా గొప్పదని దీనిని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ప్రతి వారము భక్తుల చేత ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమము నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది అని ఆలయ అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు నాగరాజు నాగభూషణం దేవస్థానం పాలకమండలి సభ్యులు సిబ్బంది వారు భక్తులు పాల్గొన్నారు.

## కొత్తకొండలో శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి) :** శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానంలో శ్రీ భద్రకాళి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అమ్మవారిని బాల త్రిపుర సుందరి రూపంలో అలంకరించారు. ముందుగా శ్రీ వీరభద్ర స్వామివారికి అభిషేకం నిర్వహించి, అమ్మవారికి కలశ స్థాపన, గణపతి పూజ, స్వస్తి పుణ్యాహవాచనం, చతుష్షష్టి కలశారాధన, లలితా సహస్ర నామ పారాయణం, చతుర్వేద పారాయణం నిర్వహించారు. ఈ వేడుకల్లో ఈవో పి.కిషన్ రావు, ఆలయ ఉప ప్రధాన అర్చకులు రాజయ్య, ముఖ్య అర్చకులు రాంబాబు, శ్రీకాంత్, అర్చకులు సందీప్, శ్రావణ్, శరత్ చంద్ర, శివకుమార్లతో పాటు భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళలకు ప్రత్యేక వైద్య శిబిరం





**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి) :** స్వస్త్ నారి-సశక్త్ పరివార్ అభియాన్లో భాగంగా ముల్కనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళలకు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. స్త్రీరోగ నిపుణురాలు డా.హారిక మహిళలకు ఆరోగ్య పరీక్షలు చేసి సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డా. ప్రదీప్ రెడ్డి, డా. మౌనిక పర్యవేక్షణలో సిబ్బంది చక్రధర్, రాజయ్య, జ్యోతి, రాజు, సురేందర్, మహేందర్, అనిత కుమారి, కళ, వనజ, స్వరూప పాల్గొన్నారు. శిబిరానికి మహిళలు మంచి సంఖ్యలో హాజరయ్యారు.

## జక్కుల నాగరాజు మృతదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే నాగరాజు



**హసన్ పర్తి, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి) :** హసన్ పర్తి మండలం బైరాన్ పల్లి గ్రామానికి చెందిన జక్కుల నాగరాజు ఆదివారం రాత్రి బైక్ ప్రమాదంలో దుర్మరణం చెందాడు. ఈ రోజు ఎంజీఎం మార్చురీకి వెళ్లిన వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా సహాయం అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, హసన్పర్తి మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గడ్డం శివరాం ప్రసాద్, జట్టి యుగేందర్, రుద్రారపు అనిల్, రెమిడీ నితిన్ రెడ్డి, గడ్డం అరుణ్, కేతపాక భగత్, సౌరం చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంకెన్నాళ్లు ఈ కుల వివక్షత...?

**- జగిత్యాలలో దళిత మహిళపై అవహేళన**

**- అట్రాసిటీ కేసు నమోదు చేయాలన్న అంబేద్కర్ సంఘం డిమాండ్**



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి) :** జగిత్యాల తహసీల్దార్ కార్యాలయంలో అటెండర్గా పనిచేస్తున్న దళిత మహిళపై తోటి ఉద్యోగులు కుల వివక్షతో అవమానకర వ్యాఖ్యలు చేసిన ఘటన కలకలం రేపింది. టీ తాగినందుకు ఆమెను తక్కువ చేసి మాట్లాడిన ఇద్దరు మహిళా ఉద్యోగులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ డిమాండ్ చేశారు.

## డిఎస్పీ నళినిని ప్రభుత్వం ఆదుకోవాలి

**- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి) :** మాజీ డిఎస్పీ నళినిని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు మురహరి భిక్షపతి,ప్రధాన కార్యదర్శి చంటి భద్రయ్య కోరారు. ములుగులో సోమవారం వారు విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సమయంలో తన ఉద్యోగానికి రాజీనామా చేసి ఉద్యమానికి ఊపిరి పోసిన నళిని ఆరోగ్యం పట్ల ప్రభుత్వం, ప్రతిపక్షం నిర్లక్ష్యం వహించడం విచారకరమని అన్నారు. వెంటనే నళినికి ఉన్న ఆరోగ్య సమస్యను పరిష్కరించి ఆదుకోవాలని అన్నారు. రాష్ట్రంలో ఉద్యమకారుల దయనీయ పరిస్థితికి కారణం ఎవరని%శీ% ప్రశ్నించారు. తెలంగాణ తెచ్చామని ఒకరు,మరొకరు ఇచ్చామని చెప్పుకోవడమే తప్ప ఉద్యమకారులకు ఒరగబెట్టిందేమి లేదని, ఇప్పటికైనా రెండు పార్టీలు తమకు పదవులు తెచ్చి పెట్టిన ఉద్యమకారులపై దృష్టి పెట్టి వారికి సమోన్నత మైన గౌరవం ఇవ్వాలని అన్నారు.డిఎస్పీ నళిని లాంటి వాళ్లే ఇంతటి క్షోభ అనుభవిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం ఎలా పరిపాలన కొనసాగిస్తారని,మానవత్వంలేకుండా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు.ప్రతిపక్ష నాయకుడైనా కేటిఆర్ సైతం వెంటనే నళినిని కలిసి ఆమె బాగోగులు చూడాలని ఉద్యమ పార్టీగా బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## కమలాపూర్ మండల ప్రజలకు పోలీసుల విజ్ఞప్తి



**కమలాపూర్, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి) :** కమలాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల కొన్ని రోజులుగా అంతర్రాష్ట్ర దొంగలు, అనుమానిత వ్యక్తులు సంచరిస్తున్నారని విశ్వసనీయ సమాచారం పోలీసులకు అందింది. ఇలాంటి వ్యక్తులు ముఖ్యంగా తాళం వేసి ఖాళీగా ఉన్న ఇళ్లను, ఒంటరిగా నివసిస్తున్న వృద్ధులను టార్గెట్ చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్నట్లు గుర్తించారు. దసరా పండగ సందర్భంగా చాలా కుటుంబాలు తమ ఇళ్లకు తాళం వేసి బంధువుల ఇళ్లకు లేదా వేరే ఊర్లకు వెళ్తున్నందున దొంగలకు ఇది అనుకూలంగా మారే అవకాశముందని పోలీసులు హెచ్చరించారు. గ్రామాల్లో ఎవరైనా అనుమానాస్పదంగా తిరుగుతూ కనిపించినట్లయితే వెంటనే 100 నంబరుకు కాల్ చేసి సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని ప్రజలను కోరారు. ఇక ఇళ్లను వదిలి వెళ్ళే ముందు తగు జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ఉదాహరణకు, తాళం వేసే విధానం బయటికి స్పష్టంగా కనిపించకుండా ఉండాలి. పొరుగువారికి లేదా బంధువులకు సమాచారం ఇచ్చి ఇంటిని పర్యవేక్షించమని చెప్పాలి. అదేవిధంగా విలువైన వస్తువులను ఇంట్లో ఉంచకుండా సురక్షితమైన ప్రదేశాల్లో భద్రపరచుకోవాలని సూచించారు. గ్రామస్థుల సహకారం లేకుండా నేరాల నివారణ సాధ్యం కాదని పోలీసులు పేర్కొన్నారు. అనుమానాస్పద వ్యక్తులపై కంటివేసి, వారి కదలికలను గమనించాలని, ఎలాంటి సందేహాస్పద పరిణామాలు కనిపించినా వెంటనే పోలీసులకు తెలియజేయాలని మండల ఇన్స్పెక్టర్ ఈ. హరికృష్ణ విజ్ఞప్తి చేశారు.

## ఎన్ఎస్ఎస్తో విద్యార్థుల్లో సామాజిక బాధ్యత పెంపొందుతుంది




**దామెర, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి) :** ఎన్ఎస్ఎస్తో విద్యార్థుల్లో సామాజిక బాధ్యత పెంపొందుతుందని చైల్డ్ డెవలప్మెంట్ కమిటీ మెంబెర్, సైకాలజిస్ట్ కె.దామోదర్ తెలిపారు. ప్రభుత్వ వృత్తి విద్య జూనియర్ కళాశాల, హనుమకొండ జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్, టూల ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న ఏడు రోజుల ప్రత్యేక శిబిరం నేటితో మూడో రోజుకు చేరింది. మూడో రోజు శిబిరంలో భాగంగా వాలంటీర్లు ఉదయాన్నే శారీరక వ్యాయామం అనంతరం శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణలో గల మండల పరిషత్ కార్యాలయం పరిధిలోని దట్టమైన ముళ్ల పొదలను మరియు పిచ్చి మొక్కలను తొలగించి కార్యాలయ పరిసరాలను శుభ్రపరచడం జరిగింది. అదేవిధంగా పాఠశాలకు వచ్చే ప్రధాన రహదారీనానుకొని ఇరువైపుల ఏపుగా పెరిగిన ముళ్ళపొదలను మరియు పిచ్చి మొక్కలను తొలగించి స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని కొనసాగించారు. మధ్యాహ్నం.. నిర్వహించిన ప్రత్యేక తరగతుల అవగాహన కార్యక్రమంలో భాగంగా కె.దామోదర్ మేంబర్ చైల్డ్ డెవలప్మెంట్ కమిటీ మరియు సైకాలజిస్ట్ హనుమకొండ విచ్చేసి మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు వాటి పర్యవసనాలు తీసుకోవలసిన జాగ్రత్త చర్యల గురించి వివరిస్తూ యుక్త వయసులో హార్మోన్ల పెరుగుదల వలన వచ్చే కోరికలు మరియు వాటి ప్రభావాలను వివరిస్తూ సమాజంలో అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించడం జరిగింది. అనంతరం ఐసిడిఎస్ దామెర మండల సూపర్వైజర్ బి. పద్మావతి పోషన్ అభియాన్ కార్యక్రమము గురించి వివరిస్తూ బాలికలు యుక్తవయసులో పోషకాహారాన్ని తీసుకొని రక్తహీనతను నివారించుకోవాలని తెలుపుతూ పోషకాహారం యొక్క ప్రాధాన్యత గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఆర్.ప్రవీణ్ కుమార్,డాక్టర్ ఎస్. శ్రీనివాస్, పి.మహేందర్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## జాతీయ అవార్డుకు ఎంపికైన శ్రీనివాస్



**ప్రజాజ్యోతి-మొగుళ్ళ పల్లి (సెప్టెంబర్ 22) :** భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జాతీయ అవార్డుకు మండలకేంద్రానికి చెందిన మంగళపల్లి శ్రీనివాస్ ఎంపికైనారు. శ్రీనివాస్ గత 30 సంవత్సరాల నుండి అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ ఎంతోమందికి ఆపదలో కష్టం వచ్చినా ఎలాంటి అవమానం జరిగిన ముందుండి సమస్యను పరిష్కరించడంలో ముఖ్యపాత్ర పోషించారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని స్థాపించి సుమారు 30 సంవత్సరాలు గడవడం జరిగిందని ఏబిసిడి వర్గీకరణ సాధించడంలో ఆయన పాత్ర ఎంతో ఉంది. అంటరానితనం నిర్మూలన కోసం తన పాత్ర మరువలేనిదని అందుకుగాను స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా ఎన్జీవో వారు ఈయన సేవలను గుర్తించి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జాతీయ అవార్డుకు ఇతని పేరును ఎంపిక చేయడం జరిగింది. అక్టోబర్ 31న సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ నాంపల్లి హైదరాబాద్లో జాతి అవార్డు బహుకరణ జరుగుతుందని స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా ఎన్జీవో నిర్వాహకులు డాక్టర్ ఆకుల రమేష్ తెలిపారు. జాతీయ అవార్డుకు ఎంపికైన మంగళపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి అంబేద్కర్ ఆశయాలను సిద్ధాంతాలను ప్రజలకు తెలియపరచడంలో ముందున్నానని ఈ అవార్డు రావడంతో ఇంకా నా బాధ్యత పెరిగిందన్నారు. ఈ ఎంపిక చేసిన నిర్వాహకులకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## అయిత ఉప్పలయ్య కుటుంబానికి అండగా అంబేద్కర్ సంఘం



**రాయపర్తి సెప్టెంబర్ 22 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి: మండల కేంద్రంలోనీ అంబేద్కర్ నగర్లో ఇటీవల అయిత ఉప్పలయ్య అనారోగ్యంతో మృతిచెందగా సోమవారం అంబేద్కర్ సంఘం జై భీమ్ ఆధ్వర్యంలో ఆ కుటుంబానికి అండగా నిలిచారు. ఆ కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చి 4,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ వాది అయిత సారయ్య, మాజీ ఎంపిటిసి అయితే రామచందర్, దళితరత్న అయిత మల్లేష్, ఎరగాల బాబు, అయిత మారుతి, అయిత రాజు, అయిత రమేష్ బాబు,ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐత రాజు మాదిగ, మండల సీనియర్ నాయకులు ఐత కుమారస్వామి, అయిత యాకుబ్, గాడిపెల్లి రవి, అయిత శ్రీనివాస్, ఐత మధు, తాటికాల ఎల్లయ్య సమ్మయ్య, అయిత కుమార్, మంద యాకయ్య, అయిత లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## అన్నను హతమార్చిన తమ్ముడు



**వెంకటాపురం సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం బర్లగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని చిరుతపల్లి గ్రామంలో ఘోర విషాద ఘటన చోటు చేసుకుంది. భూమికోసం ఇద్దరు అన్నదమ్ముల మధ్య చెలరేగిన వివాదంలో ఒకరు మృతి చెందడంతో ఆ కుటుంబంలో విషాదం చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై కొప్పుల తిరుపతిరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గొంది సాంబశివరావు(30) అను అతడు గత రెండు నెలలుగా తన తండ్రి ద్వారా సంక్రమించిన భూమి పట్టాలు అయినప్పటికీ తన వాటాగా వచ్చిన భూమిని అమ్ముకోవడానికి అడ్డుపడుతున్నాడని తన తండ్రి మొదటి భార్య కొడుకు(వరుసకు అన్న)అయిన గొంది మాధవరావుతో గత పది రోజులుగా భూమి విషయంలో గొడవ పడుతూ సోమవారం మధ్యాహ్నం సుమారు ఒంటిగంట ప్రాంతంలో అన్న ఇంటికి వచ్చిన తమ్ముడు మరలా భూమి విషయంలో గొడవపడి అన్నను ఇనుప గడ్డపారతో తల ఎడమవైపు ఘనత వద్ద బలంగా కొట్టడంతో మాధవరావు తలపలిగి బలమైన గాయమై మెదడు బయటికి వచ్చి అధిక రక్తస్రావం కావడంతో అక్కడికక్కడే చనిపోయాడు. దానవాయిపేట గ్రామానికి చెందిన మృతుని చెల్లెలు కోరం నిర్మల పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని ఎస్సై తెలిపారు.

## ప్రభుత్వ భూములను గ్రామ పంచాయతీకి కేటాయించాలి..!

**- సర్వే నెం 58/1లో గల 1:00 ఏకరం గ్రామ కంఠం భూమి..రాళ్ళకుంట చెరువు ప్రభుత్వ భూమి.. ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి**

**- డిఆర్ఓకు పిర్యాదు చేసిన నార్లవాయి గ్రామ అంబేద్కర్ యువజన సంఘం**




**సంగెం,సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి) :** మండలంలోని నార్లవాయి గ్రామ అంగన్వాడీ స్కూల్ ప్రక్కన ప్రభుత్వం భూమి సర్వే నెం 58/1 లో గల 1:00 ఏకరం భూమి గ్రామ కంఠం భూమి..ఇదేకాకుండా గ్రామ శివారులో గల రాళ్ళకుంట చేరువు ప్రభుత్వ భూములను దామేరా సుదర్శన్ తండ్రి యాకయ్య ఆక్రమించుకున్నాడని ఇట్టి ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం కాకుండా గ్రామపంచాయతీ కి కేటాయించగలరని సోమవారం రోజున గ్రామ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులంధరూ కలిసి వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం గ్రీవేన్ సెల్లో డిఆర్ఓ విజయలక్ష్మి ఫిర్యాదు చేయడం జరిగింది.గతంలో కూడా ఇదే భూమి పై పలుమార్లు ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోలేదని ఇప్పటికైనా అధికారులు పట్టించుకొని ప్రభుత్వం భూములను కాపాడగలరని ఆక్రమించిన వ్యక్తి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. డిఆర్ఓను కలిసిన వారిలో నవిండ్ల రాజు, మొలుగూరి సూరయ్య, ధామెర నరేందర్, తాళ్ళపెల్లి రాజమౌళి, దామెర బాబు, మొలుగూరి శ్రీనివాస్, కోడూరి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## తాటికొండలో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

**- శ్రీ స్వర్ణకవచాలంకృత అవతారంలో దుర్గాదేవి**



**స్టేషన్ ఘనపూర్, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి) :** మండలంలోని తాటికొండ గ్రామంలో గల శ్రీ కనకదుర్గా దేవి అమ్మవారి దేవాలయంలో సోమవారం శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు శ్రీ స్వర్ణకవచాలంకృత అవతారంలో దుర్గాదేవి దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి పంచామృత అభిషేకం, నిత్య హోమం, నిత్య పూర్ణాహుతి, కుంకుమార్చన తదితర పూజలు అర్చకుడు జీడికంటి వరుణాచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పూజల అనంతరం తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు.

శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా కొందరు భక్తులు దీక్ష తీసుకోగా దీక్ష తీసుకున్న భక్తులచే అర్చకుడు మాలా ధారణ చేయించారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్య లో హాజరై అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో అర్చకుడు జీడికంటి వరుణాచార్యులు, భవాని మాల దీక్ష తీసు కున్న సభ్యులు పండుగ రాజేశ్వర్, పండుగ కనకయ్య, పర్శ రాజు, పండుగ రవి,పండుగ సత్తయ్య,పండుగ గణేష్, కుంట రమేష్, శ్రీపతి రాజు, మారపాక నాగరాజు, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు చొక్కం రాములు,భక్తులు పండుగ బుచ్చయ్య,నారబోయిన గోపాల్, చల్ల విజేందర్ రెడ్డి, పండగ రాజేందర్, వీరస్వామి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## డ్రైనేజీ సమస్యలపై క్షేత్రస్థాయిలో పరిశీలన

**- బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**



**కాజీపేట, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి) :** కాజీపేట సోమిడి ప్రాంతంలో డ్రైనేజీ సమస్యలను పరిష్కరించేందుకు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ సోమవారం క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె 62వ డివిజన్ పరిధిలోని ఎఫ్సీఐ కాలనీలోని డ్రైనేజీ లైన్ల పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. కాలనీలో పలు ప్రాంతాల్లో డ్రైనేజీలు దెబ్బతినడం, మురుగునీరు నిల్వ ఉండడం వలన స్థానికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని కాలనీవాసులు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలు పూర్తిగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. వెంటనే డ్రైనేజీలను శుభ్రం చేయడంతో పాటు, అవసరమైతే కొత్త లైన్లు వేసి శాశ్వత పరిష్కారం కల్పించాలని సంబంధిత ఇంజినీర్లకు ఆదేశాలు జారీ చేశారు.కమిషనర్ మాట్లాడుతూ, “నగరంలోని ప్రతి కాలనీలో శుభ్రత, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడం మున్సిపల్ శాఖ ప్రాధాన్యత. ఎఫ్సీఐ కాలనీలో తక్షణమే పనులు ప్రారంభించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలి,” అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, సిఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, ఈఈ రవికుమార్, డిఈ రాగి శ్రీకాంత్ తదితర మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు. స్థానికులు కమిషనర్ క్షేత్రస్థాయి పరిశీలనకు సంతోషం వ్యక్తం చేస్తూ, సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని కోరారు.

## పిడుగుపాటుకు గుర్రై గేదె మృతి





**రాయపర్తి సెప్టెంబర్ 22 ప్రజాజ్యోతి :** వరంగల్ రాయపర్తి మండలం బందనపల్లి గ్రామంలో ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షంతో పిడుగుపాటుకు గురి అయ్యి పాడి గేదె(బర్రె) గుర్రై మృతి చెందిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. గేదె (బర్రె)యజమాని డెక్క బొందయ్య మాట్లాడుతూ ఆదివారం రాత్రి ప్రారంభమైన అకాల వర్షాలకు రాత్రి సుమారు 9:30 నిమిషాలకు పిడుగు పడి ఇంటి ఆరుబయట కట్టేసిన బర్రె అక్కడికక్కడే మృతి చెందిందని విచారం వ్యక్తం చేశారు. మృతి చెందిన బర్రె విలువ సుమారు 60 వేల రూపాయలు ఉంటుందని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## పిడుగుపాటుకు గుర్రై గేదె మృతి



**రాయపర్తి సెప్టెంబర్ 22 ప్రజాజ్యోతి :** వరంగల్ రాయపర్తి మండలం బందనపల్లి గ్రామంలో ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షం తో పిడుగుపాటుకు గురి అయ్యి పాడి గేదె(బర్రె) గుర్రై మృతి చెందిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. గేదె (బర్రె) యజమాని డెక్క బొందయ్య మాట్లాడుతూ ఆదివారం రాత్రి ప్రారంభమైన అకాల వర్షాలకు రాత్రి సుమారు 9:30 నిమిషాలకు పిడుగు పడి ఇంటి ఆరుబయట కట్టేసిన బర్రె అక్కడికక్కడే మృతి చెందిందని విచారం వ్యక్తం చేశారు. మృతి చెందిన బర్రె విలువ సుమారు 60 వేల రూపాయలు ఉంటుందని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## ఏరులై పారుతున్న గుడుంబా

**- పట్టించుకోని సంబంధిత అధికారులు**



**పలిమేల సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి) :** అటవీ మండల మైన పలిమెల మండలంలో గుడుంబా ఏరులై పారుతుంది. మండలంలోని పలు గ్రామాలతో పాటు, పంట పొలాలల్లో గుడుంబా బట్టీలు ఏర్పాటు చేసి విచ్చలవిడిగా అమ్ముతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టించుకోక పోవడంతో గ్రామాలలో విచ్చలవిడిగా బెల్లం, పటిక నిలువలు చేసి తయారీదారులకు సరఫరా చేస్తున్నారని విశ్వసనీయ సమాచారం. ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ అధికారులు స్పందించి గుడుంబా వ్యవహారంపై కఠిన చర్యలు తీసుకోవాలని అలాగే నల్ల బెల్లం, పటిక సరఫరా చేస్తున్న వారిపై కేసులు నమోదు చేసి గుడుంబా పై ఉక్కు పాదం మోపాలని పలువురు కోరుతున్నారు.

## స్నేహితురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



**రాయపర్తి సెప్టెంబర్ 22 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలో తమతోటి విద్యార్థినీ (స్నేహితురాలి) తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో కలిసి చదువుకున్న పదవ తరగతి విద్యార్థులు మిత్రులు ఆర్థిక సహాయం అందజేశారు. వివరాల్లోకి వెళితే మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో 2005 - 2006 విద్యా సంవత్సరంలో చదువుకున్న 10వ తరగతి విద్యార్థులలో ఐత అనిత తండ్రి ఉప్పలయ్య ఇటీవల అనారోగ్యంతో అకాల మరణం చెందాడు. దాంతో స్పందించిన 10వ తరగతి మిత్రులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి 11 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. చిన్ననాటి నుండి కలిసి చదువుకున్న మిత్రుల్లో ఎవరికి ఎలాంటి సమస్య వచ్చిన అందరం కలిసి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాచర్ల పరమేశ్వర్, ఐత రాజేష్, ఐత రాజు, ఉండాది సురేష్, మహేశ్వరి, అనిత, సంబరాజు, విష్ణు, వీరన్న, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు దసరా కానుకగా సీఎం అమలు చెయ్యాలి

**తెలంగాణ మలి దశ ఉద్యమ నేత కూనూరు సంజయ్ దాస్ గౌడ్**

**చిట్యాల సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి ప్రతినిధి):** తెలంగాణ ఉద్యమకారులకు 2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేసి దసరా కానుక గా సీఎం రేవంత్ రెడ్డి అందజేయాలనీ తెలంగాణ మలి దశ ఉద్యమకారుల సంక్షేమ



సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కూనూరు సంజయ్ దాస్ డిమాండ్ చేశారు. చిట్యాల మండలం తాళ్ల వెళ్యాంల, గుండ్రంపల్లి, సుంకేనపల్లి గ్రామాల్లో తెలంగాణ మలిదశ ఉద్యమ కారులు జోగు అశోక్, బోడిగే ఆంజయ్య గౌడ్, జోగు లింగంస్వామి తో కలిసి పర్యటించి తెలంగాణ మలిదశ ఉద్యమ కారులను కలిసి వారి కుటుంబ, ఆర్థిక పరిస్థితులను తెలుసుకున్నారు. అనంతరం గుండ్రంపల్లి గ్రామంలో విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ అమర వీరుల కుటుంబాలకు, మలి దశ ఉద్యమ కారులకు 250 గజాల ప్రభుత్వ స్థలం కల్పించి ఇల్లు మంజూరు చేయాలని, ఉద్యమకారుల గౌరవం రాజకీయంగా, గుర్తింపు ఇవ్వాలని కోరారు. అమరవీరుల కుటుంబాలలు ఉద్యమం సందర్భంగా మరణించిన వారి కుటుంబాలకు ఆదర్షమైన పెన్షన్ కల్పించాలని కోరారు. కానీ ఇవి ఇప్పటివరకు అన్నీ పూర్తిగా నెరవేరలేదనే ఆవేదన వ్యక్తం చేస్తారు. ఉద్యమకారుల హక్కులు, ఆర్థిక భద్రత హామీలను స్పష్టమైన షెడ్యూల్‌తో ప్రణాళిక చేయాలి. హామీలపై పారదర్శక నిర్ణయ%శీ% ప్రకటించాలి. ఉద్యమకారుల డేటా సేకరణ చేసి అర్హత ఆధారంగా వాటిని అమలు చేయాలి సంజయ్ దాస్ గౌడ్ డిమాండ్ చేశారు.

# ఆపద కాలంలో ఆదుకునే వరం సిఎంఆర్ఎఫ్

## – ఎమ్మెల్సీ శంకర్ నాయక్

**7 లక్షల విలువైన చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ**

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 22,( ప్రజాజ్యోతి ):** ఆపద కాలంలో ఆదుకునే వరం ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎంఆర్ఎఫ్ ) అని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ అన్నారు.



సోమవారం ఆయన కార్యాలయంలో మిర్యాలగూడ నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన పదిమంది లబ్ధిదారులు ఏడు లక్షలు విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుకోని సంఘటనలతో ఇబ్బందులు పడుతున్న పేదవారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఆసరాగా ఉంటుందన్నారు. ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలి కాంతారెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, మండల అధ్యక్షుడు సత్తిరెడ్డి, బొంత పుల్లయ్య, చల్ల వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ బాలు, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు వినోద్,కోట సైదులు, నెహ్రూ నాయక్,హరీష్ హనుమయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారిణి నళినిని బ్రతికించండి...!

**బిసి జెఎసి, బంజారా ఉద్యోగుల సంఘం డిమాండ్**

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 22,( ప్రజాజ్యోతి ):** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తన డిఎస్పీ ఉద్యోగానికి తృణప్రాయంగా రాజీనామా చేసి తెలంగాణా ఉద్యమంలో భాగస్వాములైన




ఉమ్మడి నల్గొండ జిల్లా ముద్దుబిడ్డ,భవనగిరి వాడి నళిని ని బతికించుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగుచర్యలు తీసుకోవాలని బీసీ జేఏసీ నాయకులు మారం శ్రీనివాస్, బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్ లు డిమాండ్ చేశారు.సోమవారం స్థానిక బీసీ భవన్ లో జరిగిన సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. నాడు తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు కోసం రాజీనామా చేసిన నళినీని పాలక పక్షాలు తీవ్ర ఇబ్బందులకు గురి చేశాయని అయినను భయపడకుండా స్వరాష్ట్ర ఏర్పాటు ఉద్యమానికి మద్దతు పలికి ఉద్యమ ఉదృతికి పాటు పడ్డారని గుర్తు చేశారు.అనంతరం ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక కూడా నళిని కి జరిగిన ఇబ్బందులను, అన్యాయాన్ని ఎవరు గుర్తించలేదన్నారు. అలాంటిఉద్యమకారులకు ఇబ్బందులు వుంటే తెలంగాణ పౌరులు అందరూ స్పందించాలని కోరారు.ప్రస్తుతం ఆమె ఆరోగ్యం విషమంగా ఉందని,నిద్రలేనిరాత్రులు,నొప్పులతో అవస్థలు పడుతున్నారని తక్షణం చికిత్స కోసం ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకొని బ్రతికించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.ఒక ఉద్యమకారిణి చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నపుడూ స్పందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై వుందన్నారు.ఈ సమావేశం లో దాసరాజు జయరాజు,చేగొండి మురళీ, బసాని గిరి, వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

**ఉత్సవాలను ప్రారంభించిన ఎమ్మెల్యే వేముల వీరేశం దంపతులు**

**స్వాగతం పలికిన చైర్మన్ మారగోని ఆంజనేయులు**

**బాల త్రిపుర సుందరి దేవిగా అమ్మవారి దర్శనం**

**చిట్యాల సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి ప్రతినిధి):** కనకదుర్గ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆకాంక్షించారు. చిట్యాల పట్టణంలోని కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు సోమవారం ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ముందుగా ఎమ్మెల్యే వేముల వీరేశం వేముల పుష్ప దంపతులకు ఆలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్, అర్చకులు వాసుదేవ శర్మ, డైరెక్టర్లు స్వాగతం పలికారు. ఆలయంలో వారు కలశస్థాపన, గణపతి పూజ నిర్వహించి ఉత్సవాలను



ప్రారంభించారు. వేదమంత్రాలతో అర్చకులు వారికి ఆశీర్వచనం అందించి సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరి జీవితాల్లో సంతోషం, ఆనందం, శ్రేయస్సు, అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని అమ్మవారిని కోరుకున్నారు. నవరాత్రి ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు చేయటం పట్ల ఆలయ చైర్మన్ ఆంజనేయులు గౌడ్, డైరెక్టర్లను ఈ సందర్భంగా అభినందించారు. చిట్యాల కూడలిలో ఉన్న అమ్మవారి ఆలయంను మరింత అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్రా వినోద మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్ రెడ్డి, శివాలయం కమిటీ చైర్మన్ రంగా వెంకన్న, కనకదుర్గ ఆలయ కమిటీ చైర్మన్ మారగోని ఆంజనేయులు, డైరెక్టర్లు గంజి వెంకటేశం, బుద్ధ విమల కృష్ణమూర్తి, వరకాంతం నరసింహారెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, మండల పట్టణ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసయ్య, చిన్న మల్లయ్య, నాయకులు వనమా వెంకటేశ్వర్లు, జనగాం రవీందర్ గౌడ్, పాటి మాధవరెడ్డి, ఎద్దులపురి కృష్ణ, బెల్లి సత్తయ్య, పందిరి గీత రమేష్, వేలుపల్లి వెంకటేశ్వర్లు, మల్లెబోయిన మల్లేష్ యాదవ్,





ఏర్పుల పరమేష్, బొబ్బల రాంరెడ్డి, వరకాంతం అమరేందర్ రెడ్డి, కోనేటి ఎల్లయ్య, ఏళ్ల చంద్రశేఖర్, దామనూరి అశోక్, ఆవుల సతీష్, వడ్డేపల్లి కృష్ణయ్య, సల్ల రాజు, రావుల విజయభాస్కర్ రెడ్డి, రెముడాల మధు, అర్చకులు దుర్గేష్ శర్మ, గోవిందు శర్మ, కుమ్మరి దేవి తదితరులు పాల్గొన్నారు. చిట్యాలలోని కనకదుర్గ అమ్మవారి ఆలయంలో దేవి శరన్నవరాత్రి వేడుకలు సోమవారం నుండి ప్రారంభమయ్యాయి. దేవీ నవరాత్రి ఉత్సవాల్లో తొలిరోజున అమ్మవారు శ్రీ బాలా త్రిపుర సుందరి దేవీగా భక్తులకు దర్శనమిచ్చారు. అక్టోబర్ రెండో తేదీ వరకు జరిగే ఉత్సవాలకు ఆలయ కమిటీ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్, డైరెక్టర్లు అన్ని ఏర్పాట్లు చేశారు. ఆయా రోజుల్లో జరిగే ప్రత్యేక కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేయాలని చైర్మన్ విజ్ఞప్తి చేశారు.

# మన ఊరు – మన బడి” పనుల బిల్లులు చెల్లించండి

## నడిగూడెం బాధితుల వినతి

**నడిగూడెం, సెప్టెంబర్, ప్రజా జ్యోతి:** గత ప్రభుత్వంలో అమలు చేసిన”మన ఊరు-మన బడి”పథకం కింద





నడిగూడెం మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనుల బిల్లులను ప్రభుత్వం ఇంకా చెల్లించకపోవడంతోస్థానిక కాంట్రాక్టర్లు, కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.అప్పులు చేసి పనులు పూర్తి చేశామని,కానీ చెల్లింపులు జరగకపోవడంతో కుటుంబాలు నష్టాల్లో కూరుకుపోతున్నమని వారు వాపోతున్నారు.

అధికారులుపనులు చేయించే ముందు తీసుకునే శ్రద్ధ పనులు పూర్తి అయిన తర్వాత బిల్లులు ఇప్పించడంలో నిర్లక్ష్యం చేయడంతో బిల్లులు ఆగిపోయాయని స్థానిక లేబర్ కాంట్రాక్టర్ ఎండి అఫ్జల్ ఆవేదన వెలిబుచ్చారు. పాఠశాలల్లో అప్పుడున్న ప్రధానోపాధ్యాయులు, మండల అధికారు లు వెంటబడి పనులు పూర్తి చేయాలని, వెంటబడి ఎట్టి పరిస్థితుల్లో మీరే చేయాలని మాయమాటలు చెప్పి పనులు పూర్తి చేయించుకున్నారని అన్నారు.అట్టిబిల్లులు రాక ఇబ్బందులకు గురవుతున్నామన్నారు.

నడిగూడెం మండల కేంద్రంలోనీ బాలికల ఉన్నత పాఠశాలలో దాదాపు అన్ని మరమ్మతులు,మరుగుదొడ్ల నిర్మాణం,టైల్స్ వేసే పనులు,పెయింటింగ్, ప్లంబిగ్ వంటి పనులు పూర్తయ్యాయని, కానీ వాటికి సంబంధించి బిల్లులు లక్షల్లో పెండింగ్‌లో ఉన్నాయని వాటిని ప్రజా ప్రభుత్వం దయార్థ హృదయంతో బిల్లులు మంజూరు చేసి బాధితులను ఆదుకోవాలని వారు కోరుతున్నారు. గతంలోబాధితులు మండల విద్యా అధికారుల ద్వారా జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రాలు సమర్పించినప్పటికీ ఇప్పటివరకు స్పష్టత లేదని చెబుతున్నారు.రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే బిల్లులు విడుదల చేయాలని వారు కోరుతున్నారు.

# జలాశయాల పరిరక్షణ, పర్యావరణ సమతుల్యత విధిగా పాటించాలి

**మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్**

**యాద్గార్పల్లి చెరువు వద్ద ప్రత్యేక శుభ్రత, అవగాహన కార్యక్రమం**

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 22,( ప్రజాజ్యోతి ):** జలాశయాల పరిరక్షణ, పర్యావరణ సమతుల్యత కాపాడటంలో ప్రజలు అవగాహన కలిగి ఉండాలని మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాస్ కోరారు. సోమవారం మిర్యాలగూడ మండలం యాద్గార్ పల్లి చెరువు వద్ద జాతీయస్థాయి స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక శుభ్రతా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బంది పారిశుద్ధ్య కార్మికులు వాలంటీర్లు చురుకుగా పాల్గొని చెరువు లో, పరిసరాలలో ఉన్న చెత్త ప్లాస్టిక్ మరియు ఇతర వ్యర్థాలను తొలగించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రత్యేక శుభ్రత కార్యక్రమం వలన చెరువు అందాన్ని పునరుద్ధరించడమే కాక, ప్రజలకు పరిశుభ్రమైన నీటి వనరులు అందుబాటులో ఉండేలా చేయడమే చెరువులను శుభ్రంగా ఉంచేందుకు పద్ధతిగా పర్యవేక్షణ సంరక్షణ చర్యలు చేపట్టి సుస్థిరతపై దృష్టి సారించాలని




కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యమన్నారు. చెరువులను శుభ్రపరచడం వలన నీటి నాణ్యత మెరుగు పడుతుం దన్నారు. చెరువులో చెత్త వేయడం వల్ల కలిగే హానికర ప్రభావాలు, సరైన వ్యర్థాల నిర్వహణ అవసరం గురించి స్థానిక ప్రజలకు అవగాహన కల్పించడం కార్యక్రమం ఉద్దేశం అన్నారు. వాలంటీర్లు మున్సిపల్ సిబ్బంది స్థానిక యువత కలిసి పని చేయటం వలన చెరువుల పరిశుభ్రత పట్ల సామూహిక బాధ్యతను, భాగస్వామ్యాన్ని అందరికీ తెలియజేయడమవుతుందన్నారు. కోరారు. స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం ఏదో ఒకసారి చేసే కార్యక్రమం కాదని, పరిశుభ్రత, బాధ్యతను గుర్తుచేసే నిరంతర కార్యక్రమం అన్నారు. మిర్యాలగూడ మున్సిపాలిటీలో పరిశుభ్రమైన ఆరోగ్యకరమైన పచ్చదనంతో కూడిన వాతావరణాన్ని కల్పించేందుకు సిబ్బంది వాలంటీర్లు కార్మికులు కలిసి పని చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు ఎన్. రమణ, రవితేజ, పర్యావరణ ఇంజనీర్ శ్వేత, సేనిటివి జవాన్లు,పారిశుధ్య బృందం, సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రారంభమైన శ్రీ కనకదుర్గమ్మ నవరాత్రి ఉత్సవాలు

**శ్రీ శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 15వ కనకదుర్గమ్మ నవరాత్రి ఉత్సవాలు**

**శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి మాల ధారణ ధరించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు**

**చిట్యాల సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి ప్రతినిధి):** నల్గొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో పదో వార్డు ముత్యాలమ్మ గూడెం కాలనీలో శ్రీ శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవ





కమిటీ ఆధ్వర్యంలో 15వ కనకదుర్గమ్మ నవరాత్రి ఉత్సవాలను సోమవారం ప్రారంభించారు. ఉత్సవ కమిటీ సభ్యులు ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ప్రతిష్టిచ్చేందుకు ప్రత్యేక అలంకారాలతో కూడిన మండపాన్ని ఏర్పాటు చేసి ఉత్సవ విగ్రహాన్ని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారు నవరాత్రి ఉత్సవాల్లో మొదటి రోజు శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ ఉత్సవాలను నవరాత్రులు ముగించుకున్న తర్వాత దసరా తెల్లారి ఊరేగింపు ద్వారా శోభయాత్ర నిర్వహించి విజయవాడ కృష్ణా నదిలో ఉత్సవ విగ్రహాన్ని నిమజ్జనం చేస్తారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు తీగల శివ, బెల్లం నవీన్ కుమార్, కంభంపాటి సతీష్, బోయ సురేష్, గండూరి రామకృష్ణ, ఐలాపురం నరేష్, చింతపల్లి ప్రవీణ్ కుమార్, సిలువేరు రిశ్వంత్, గండూరి భాను, బొడ్డుపల్లి ఉపేందర్, బత్తుల రమేష్, గూడ అఖిల్, తీగల శ్రీకాంత్, సిలువేరు రవి, మావిళ్ళ యాదమ్మ, పిల్లి రవి, గూడ సాయి కిరణ్, తీర్పాల గణేష్, చింతపల్లి మహేష్, కొత్తకొండ అభిషేక్, రావుల వినయ్, బొప్పని కుశాల్, తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షానికి కోడి పిల్లల మృతి

**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 22, (ప్రజాజ్యోతి) :** సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సోమవారం



సాయంత్రం ఆకస్మికంగా కురిసిన భారీ వర్షానికి రాచకొండ రమేష్ కు చెందిన కోడి పిల్లలు చెందాయి. భారీ వర్షానికి వాగులు వంకలు పొంగి పొర్లాయి. కోళ్ల ఫారం లోకి భారీ ఎత్తున నీళ్లు రావడంతో ఫారం లో ఉన్న వందలాది కోడి పిల్లలు మృతి వాతపడ్డాయి. రైతు రాచకొండ రమేష్ కు తీవ్ర నష్టం జరిగిందని ప్రభుత్వం ఆదుకోవాలని కాంగ్రెస్ నాయకుడు మందుగల బాలకృష్ణ కోరారు.

# మినీ వాటర్ ట్యాంక్ స్థలాన్ని అక్రమ భూ కబ్జాకు యత్నం

– కబ్జాకు గురికాకుండా చూడాలి – ఎస్సీ కులస్తులను కులం పేరుతో దూషిస్తూ బెదిరింపులు



**ఇందల్వాయి,( ప్రజా జ్యోతి న్యూస్) సెప్టెంబర్,22** ఇందల్వాయి మండల కేంద్రంలోని (గౌరారం)లింగాపూర్ గ్రామానికి చెందిన గ్రామస్తులు సోమవారం నిజామాబాద్ కలెక్టర్ కార్యాలయంలోని ప్రజావాణిలో తమ గ్రామంలోని మినీ వాటర్ ట్యాంక్ సమస్య పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు.వివరాలలోకి వెళ్తే లింగాపూర్ గ్రామానికి చెందిన కొండా రవి గ్రామంలో కారోబర్ పనిచేస్తుంటారని తెలిపారు. కారోబర్ రవి, అతని కుటుంబానికి చెందిన రాములు నరసయ్య శ్రీధర్లు కలిసి మినీ వాటర్ ట్యాంక్ స్థలాన్ని కబ్జా చేయాలని ప్రయత్నిస్తున్నారని గ్రామస్తులు వినతిపత్రంలో పేర్కొన్నారు.గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా ఎస్సీ కాలనీలో త్రాగునీటి సమస్య ఎక్కువ కావడంతో మినీ వాటర్ ట్యాంక్ ను నిర్మించడం జరిగిందని గ్రామస్తులు,ఎస్సీ కాలనీవాసులు తెలిపారు.గత కొన్ని రోజులుగా వాటర్ ట్యాంక్ సంబంధించిన పంపు మోటారు లైన్ చెడిపోయిందని గ్రామపంచాయతీ కార్యదర్శి విన్నవించినప్పటికీ స్పందించలేదని వారు ఆరోపించారు. అదే గ్రామంలో కొండ రవి కారోబర్గా విధులు నిర్వహించడంతో తమ గ్రామస్తుల పైన ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరిస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.నీటి సమస్య ఉన్నప్పుడు నీటిని నింపుకొని వాడుకుంటామని తెలిపారు.గత కొన్ని రోజులుగా మినీ వాటర్ ట్యాంకు బోరు మోటర్ పైపు చెడిపోవడంతో గ్రామస్తులు,ఎస్సీ కాలనీవాసులు, తలవంతుగా డబ్బులు పోగు చేసి అక్కడే ఉన్న మినీ వాటర్ ట్యాంక్ కు కనెక్షన్ ఇవ్వడం జరిగిందన్నారు.దీంతో అదే గ్రామానికి చెందిన కొండ రవి, అనే వ్యక్తి మినీ వాటర్ ట్యాంకును ఎవరు నింపవద్దు దీనిని ఎవరు వాడుకోవద్దు ఎవరైనా ఎస్సీ కాలనీ వాసులు వాటర్ ట్యాంకును నింపేటప్పుడు తమ గోడల పైన నీళ్లు పడ్డట్లయితే రాత్రికి రాత్రే ట్యాంక్ ను కూల్చి వేస్తామని బెదిరిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.తమకు ఉన్న ఈ మినీ వాటర్ ట్యాంక్ ద్వారానే ప్రస్తుతం నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లకు మినీ వాటర్ ట్యాంక్ సహాయంతో ఇండ్లు నిర్మించుకుంటున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాటర్ ట్యాంక్ ఏరియాలోని ఎస్సీ కాలనీకి చెందిన కొందరిని మీరు మాల మాదిగలు ఈ వాటర్ ట్యాంకును తాకరాదు,మా ఇండ్ల ముందర నుండి రాకపోకలు చేయొద్దని మహిళల పట్ల వారి కుటుంబ సభ్యుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ ఇష్టం వచ్చినట్లుగా బెదిరింపులకు గురి చేస్తున్నారని తెలిపారు.దీంతో ఎస్సీల పట్ల దురుసుగా ప్రవర్తించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ఎస్సై సందీప్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు.ఇప్పటికైనా తమకు ఉన్న వాటర్ ట్యాంక్ కబ్జాకు గురికాకుండా చూసి న్యాయం చేయాలని కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ,ఎస్సీ కాలనీవాసులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పేదవారికి అండగా సితలె రమేష్ !

– సామాజిక సేవలో మరో మానవతా దృక్పథం!





**బాన్సువాడ ఆర్ సి సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)** బాన్సువాడ నియోజకవర్గంలోని పొతంగల్ గ్రామానికి చెందిన ఆర్.ఎం.పి వైద్యుడు సితలె రమేష్ పేరు వినగానే సామాజిక సేవ గుర్తుకు వస్తుంది. వృత్తిరీత్యా వైద్యుడిగా రోగులకు సేవలందించడమే కాక, బీదవారి సమస్యలు వినగానే వెంటనే స్పందించి చేయూతనందించడం ఆయన స్వభావంగా మారింది. తన స్వంత సంపాదనతోపాటు, స్నేహితులు, పరిచయాల ద్వారా నిధులు సేకరించి అనేక మందికి అండగా నిలుస్తూ రమేష్ ఇప్పటికే పలు సేవా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు. తాజాగా కోటగిరి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన రేని సంజీవ్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, నిజామాబాద్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆర్థికంగా చాలా వెనుకబడిన ఈ కుటుంబానికి తక్షణ సహాయం అవసరమైంది. ఈ విషయాన్ని కోటగిరి విలేకరి రాము, కొత్తపల్లి మాజీ సర్పంచ్ సైదయ్యలు రమేష్ దృష్టికి తీసుకెళ్లారు.వెంటనే స్పందించిన రమేష్ తన వాట్సాప్ స్టేటస్ ద్వారా సహాయం కోరగా, పలువురు ముందుకు వచ్చి విరాళాలు అందించారు. కేవలం రెండు రోజుల్లోనే ₹32,500 రూపాయలు సేకరించి, ఆదివారం నిజామాబాద్ వెళ్లి సంజీవ్ కుటుంబ సభ్యులకు అందజేశారు. అంతేకాక, వారిని ధైర్యం చెప్పి మానసికంగా అండగా నిలిచారు.ఈ కార్యక్రమంలో సితలె రమేష్‌తో పాటు మేత్రి కిరణ్, నిజామాబాద్ బ్లడ్ బ్యాంక్ నిర్వాహకుడు భరద్వాజ్, మెడికల్ రిప్రజెంటేటివ్ శ్రీకాంత్, లక్ష్మీకాంత్, గంగప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. రమేష్ గతంలో కూడా ఇలాంటి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కరోనా కాలంలో రోగులకు ఉచితంగా మందులు అందించడం, రక్తదానం శిబిరాలు ఏర్పాటు చేయడం, విద్యార్థులకు నోటుబుక్స్ పంపిణీ చేయడం, పేద కుటుంబాల వివాహాలకు ఆర్థిక సహాయం అందించడం వంటి ఎన్నో సేవా కార్యక్రమాలు ఆయన ఖాతాలో ఉన్నాయి. అనారోగ్యంతో బాధపడుతున్న వారు, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలు రమేష్ పేరు వింటే ఆశతో ఎదురు చూస్తారు. "మా సమస్య రమేష్ దృష్టికి వెళ్తే తప్పకుండా పరిష్కారం అవుతుంది" అన్న నమ్మకం స్థానిక ప్రజల్లో ఏర్పడింది.పేదల కష్టాలను సొంత సమస్యలుగా భావించి ముందడుగు వేస్తూ, సామాజిక సేవలో ఆదర్శంగా నిలుస్తున్న రమేష్ సేవలు విశేషమైనవి.

## పలు అభివృద్ధి పనులకు
# కృషి చేస్తున్న మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి



**ఇందల్వాయి, ( ప్రజా జ్యోతి న్యూస్ ) సెప్టెంబర్, 22** ఇందల్వాయి మండల కేంద్రంలోని (గౌరారం)లింగాపూర్ గ్రామంలో ఎనిమిదవ వార్డులో పలు సమస్యలు ఉండడంతో గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు,వార్డు సభ్యులు గ్రామంలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి,మాజీ సర్పంచ్ ఇమ్మడి లక్ష్మిలను కలిసి కొత్త బోరు, పైపు లైన్ కావాలని కోరారు.దీంతో స్పందించిన మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి,మాజీ సర్పంచ్ ఇమ్మడి లక్ష్మిలు వెంబడే గ్రామంలో కొత్త బోర్ వేయించి,, పైపు సుమారు నాలుగు వందల మీటర్లు తమ స్వంత డబ్బులతో పెట్టుబడి పెట్టి గ్రామంలో ఉన్న సమస్యలను తీర్చారు.అనంతర మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు అంటే గ్రామం బాగుకోరునవారే నిజమైన ప్రజా ప్రతినిధులు అన్నారు. కొందరు అక్రమాలు, బెదిరింపులు, అక్రమ సంపాదనే లక్ష్యంగా దోచుకునేందుకే స్వార్థంతో గ్రామస్తులను, గ్రామాన్ని భ్రష్టు పట్టించడానికే ప్రయత్నిస్తున్నారని అన్నారు. గ్రామంలో సీసీ రోడ్ల కొరకు కాళేశ్వరం నుండి ఇసుకను తీసుకొచ్చి రోడ్లు వేయడం జరిగిందన్నారు. అనంతరం మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి మాజీ సర్పంచ్ లక్ష్మి లకు గ్రామ విడిసి తరపున కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లాలో బతుకమ్మ ఉత్సవాలను వైభవంగా నిర్వహించాలి

– జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్




**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 22. (ప్రజాజ్యోతి)** సోమవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ జిల్లాలో బతుకమ్మ ఉత్సవాలను వైభవంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు బతుకమ్మ పండుగ సందర్భంగా తెలంగాణ సాంస్కృతి మరియు పండుగ వాతావరణం వెల్లి విరిసేలా వివిధ శాఖల అధికారుల సమన్వయంతో జిల్లావ్యాప్తంగా బతుకమ్మ పండుగ నిర్వహించాలని అన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ లైట్లతో ముస్తాబు చేయాలని, జిల్లాలో బతుకమ్మ హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలని, మున్సిపాలిటీలు మరియు గ్రామాలలో బతుకమ్మ ఆడే ప్రాంతాలు మరియు బతుకమ్మను నిమజ్జనం చేసే చెరువులు ఇతర నీటి వనరుల వద్ద విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, మైకులను ఏర్పాటు చేయాలని, పరిసరాలను శుభ్రపరచాలని, నిమజ్జనం ప్రాంతంలో గజ ఈతగాలను అందుబాటులో ఉంచాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో పౌష్టికాహారం మేళాలను నిర్వహించాలని, కలెక్టరేట్ లో సద్దుల బతుకమ్మ వరకు ప్రతీ రోజు ఒక డిపార్ట్మెంట్ బతుకమ్మ పండుగను నిర్వహించాలని, 30వ తారీకు సద్దుల బతుకమ్మ రోజు కలెక్టరేట్ లో ప్రభుత్వ ఉద్యోగులచే పెద్ద ఎత్తున బతుకమ్మ పండుగ నిర్వహించాలని ఆదేశించారు. బతుకమ్మ పండుగ ఉత్సవాలకు జిల్లా నోడల్ అధికారిగా డిఆర్డిఓ అన్ని పనులు సక్రమంగా జరిగేలా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకోవాలని డిఆర్డిఓ సురేందర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా అదనపు కలెక్టర్లు విక్టర్, చందర్, ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చౌట్‌పల్లిలో వైద్య శిబిరం





**కమ్మర్‌పల్లి సెప్టెంబర్ 22,ప్రజా జ్యోతి.** కమ్మర్‌పల్లి మండలం చౌటుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళా వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో మహిళ వైద్య నిపుణులు డాక్టర్ శ్వేతా, కంటి ఆప్తమాలిక్ ఆఫీసర్ గుర్రాజు, వైద్యాధికారి డాక్టర్ స్పందన లు పాల్గొని సేవలందించారు స్వస్తినారి స్వశక్తి పరివార్ అభినయం కార్యక్రమంలో భాగంగా ఈ శిబిరాలు నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో స్త్రీలలో వచ్చు సమస్యలు మరియు కంటి వైద్య నిపుణులు పాల్గొని వైద్య సేవలు అందించారు ఈ శిబిరంలో 231 మంది కి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి సత్యనారాయణ, సూపర్వైజర్ స్వరూప, ల్యాబ్ టెక్నీషియన్స్ పవన్ కుమార్, రాంబాబు, ఫార్మసిస్ట్ అరుణ్,కీర్తి,దివ్య,దుర్గ, జయ ఋషి,శ్యామల, అరుణ విజయలక్ష్మి శోభారాణి,సుప్రియ, గీత, ప్రసన్న డీఈఓ మధు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉషాజ్యోతి ఉన్నత పాఠశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**కమ్మర్ పల్లి సెప్టెంబర్ 22,ప్రజా జ్యోతి.** కమ్మర్‌పల్లి మండల కేంద్రంలోని ఉషాజ్యోతి ఉన్నత పాఠశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించడం జరిగింది.పాఠశాల విద్యార్థులు, మహిళా బోధనా సిబ్బంది కలిసి బతుకమ్మ పాటలు పాడుతూ వేడుక జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గిరిబాబు మాట్లాడుతూ తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచేది బతుకమ్మ పండుగ. తెలంగాణ ఆడపడుచులు అంతా సంబరంగా జరుపుకునే వేడుక. బంధాలను, అనుబంధాలను గుర్తు చేస్తూ, ప్రకృతిని ఆరాధిస్తూ, తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటి చెప్పే పండుగ బతుకమ్మ పండుగ. ఇదో పూల పండుగ, ప్రకృతిని పూజించే పండుగ. తొమ్మిది రోజుల పాటు ఆడి పాడి గౌరీ దేవిని అత్యంత భక్తి శ్రద్ధలతో పూజించే తెలంగాణకే ప్రత్యేకమైన పూల సంబరం బతుకమ్మ పండుగ అని తెలిపారు. వివిధ రకాల పూలతో బతుకమ్మను అలంకరించి భక్తి శ్రద్ధలతో వేడుకలు నిర్వహించుకోవటం జరిగింది.విద్యార్థినులు సంప్రదాయ దుస్తులు ధరించి, వివిధ రకాల పూలతో బతుకమ్మలను ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయ బృందంతో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమములో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రూపశ్రీ , నిరోష , రూపాలి, సుమలత, వీణ, వినిత, సౌమ్య, రవీనా, వైష్ణవి, నిఖిత, స్రవంతి, విద్యార్థినివిద్యార్థుల తల్లులు పాల్గొన్నారు.

# బీర్కూర్ ఎస్సైగా మహేందర్

**బీర్కూర్ సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి)** బీర్కూర్ మండల పోలీస్ స్టేషన్ ఎస్ ఐ గా మహేందర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్ ఐ రాజశేఖర్ కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయానికి అటచ్ చేశారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మహేందర్ మాట్లాడుతూ గుట్కా మట్కా పేకాటస్థావరాల పై ఉ క్కు పాదం మోపుతామని తెలిపారు ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. వారు ఎంతటి వారైనా చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు .




## మద్యం సేవించి పట్టుబడ్డ
# 29 మందికి జైలు శిక్ష జరిమానాలు

**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 22.(ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లాలో ఇటీవల గ్రాండ్ అండ్ డ్రైవ్ మద్యం సేవించి దొరికిన 29 మందికి శిక్షతోపాటు జరిమానాలను సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ సోమవారం విధించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ లో 29 మందిలో నలుగురికి ఒకరోజు శిక్షతోపాటు మరో 25 మందికి జరిమానాలు విధించినట్లు తెలిపారు. కామారెడ్డి పట్టణ ఇన్స్పెక్టర్ నరహరి వారికి కౌన్సిలింగ్ నిర్వహించి మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, ట్రాఫిక్ రూల్స్ ని ప్రతి ఒక్కరు తప్పకుండా పాటించాలని వారికి సూచించారు.



## భారత రాజ్యాంగాన్ని
# ప్రతిఒక్కరికి అవగాహన కల్పించాలి



**మోర్తాడ్ సెప్టెంబర్ 22( ప్రజా జ్యోతి)** డిఎస్ఎస్ ఆధ్వర్యంలో మోర్తాడ్ మండల కేంద్రంలోని సోమవారం జ్యోతిబాపూలే విగ్రహంవద్ద భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాంమని ప్రజాస్వామ్యానికి రాజ్యాంగం మూలంమని ప్రజాప్రతినిధులు వార్డ్ మెంబర్ సర్పంచ్ మహిళా సంఘాలకు పాఠశాలల కాలేజీల విద్యార్థులకు భారత రాజ్యాంగం పీటిక బోధించాలని రాజ్యాంగం మీద ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకోవాలని భారతదేశానికి మన రాజ్యాంగం గుండెకాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డి ఎస్ఎస్ మండల అధ్యక్షులు ఎం రాజారాం ఉపఅధ్యక్షులు ఎం గంగాధర్ ఎం రాజేందర్ ప్రధాన కార్యదర్శి జాంబవ చమార్ కార్యదర్శి బి సాగర్ గంగారం పాల్గొన్నారు.

## కొండ శిలువను
## అడవిలో వదిలిన ఫారెస్ట్ అధికారులు



**నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 22 (ప్రజా జ్యోతి).** నిజామాబాద్ రూరల్ సిరికొండ మండలంలో గత నెలలో కురిసిన భారీ వర్షాలకు కొండచిలువ రైస్ మిల్లులో సంచుల కింద వచ్చి ఉంటుందని రైస్ మిల్ ఓనర్ ప్రమోద్ తెలిపారు. వివరాల్లోకి వెళితే సిరికొండ మండలం హుస్సేన్ నగర్ గ్రామంలో గల గురుడు రైస్ మిల్ లో కొండ సిలువ బార్దన్ గట్టల కింద సోమవారం ప్రత్యక్షమైందన్నారు. దీంతో భయాందోళనలకు గురైన యాజమాన్యం వెంటనే సిరికొండ రేంజ్ అధికారి బి రవీందర్ కు సమాచారం అందించడంతో డిప్యూటీ రేంజ్ గంగారం ఫారెస్ట్ సిబ్బందితో వచ్చి కొండచిలువను సంచిలో బంధించి లొంక అడవిలో వదిలిపెట్టమని రేంజ్ అధికారి రవీందర్ తెలిపారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించిన ఇంటర్మీడియట్ బోర్డు ప్రత్యేక అధికారి ఒడ్డెన




**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 22** బీబీపేట్ మండలంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలను తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్మీడియట్ విద్యను బలోపేతం చేసే కార్యక్రమాలలో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఇంటర్మీడియట్ ప్రత్యేక అధికారి ఒడ్డెన సోమవారం సందర్శించారు. కాలేజీలో ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థులతో ప్రత్యేక చర్చను నిర్వహించారు. వారికి ఉన్న సమస్యలను తెలుసుకుని పరిష్కారం చేస్తా అని హామీ ఇచ్చారు. తర్వాత ఇంటర్మీడియట్ అడ్మిషన్లు, తరగతులు, ఫలితాలను పరిశీలించి అధ్యాపకులకు తగిన సూచనలు చేశారు. కాలేజీలో స్టాఫ్ వివరాలు తెలుసుకుని, స్టాఫ్ లేని సబ్జెక్టులకు వెంటనే స్టాఫ్ ను అలాట్ చేశారు. కళాశాల ప్రిన్సిపల్ శంకర్ గారు కూడా అధ్యాపకులకు పలు సూచనలు చేశారు. ఇట్టి కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శంకర్ మరియు కళాశాల అధ్యాపకులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుతారి రమేష్, పుర ప్రముఖులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫోర్ సైట్ ఎన్జీఓ ఆధ్వర్యంలో రక్తదానం



**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 22. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం లోని ఎల్లంపేట్ గ్రామానికి చెందిన చిన్న సాయిలు కుటుంబ సభ్యులకు ఆరోగ్యరీత్యా రక్తం అవసరం ఉండటంతో ఫోర్ సైట్ ఎన్జిఓ ను సంప్రదించగా ఆ యొక్క సంస్థ ఫౌండర్ భానోత్ నరేష్ నాయక్, ఎన్జీఓ వాలింటర్స్ వికాస్ గౌడ్, రమేష్, సురేష్, రజినీకాంత్ ముందుకు వచ్చి శుక్రవారం నిమ్స్ ఆసుపత్రిలో రక్తదానం చేశారు. అన్ని దానాల కన్నా రక్తదానం గొప్పదని, అత్యవసర పరిస్థితిలో ఉన్న వారిని ఫోర్ సైట్ ఎన్జీఓ ఆదుకుంటుందని ఫౌండర్ బానోత్ నరేష్ నాయక్ తెలిపినారు.



# పిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

– జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ – ప్రజావాణికి 65 దరఖాస్తులు స్వీకరణ



**మెదక్ (ప్రజాజ్యోతి) 22 సెప్టెంబర్:** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ నగేష్ అధికారులకు సూచించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 65 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదా రులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ తో పాటు, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ శ్రీనివాసరావు ,లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారు లకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# యూరియా కొరత ఒకవైపు

– అక్రమ రవాణ మరోవైపు – 250 బస్తాలతో పట్టుబడ్డ డీసీఎం



**ంటేక్మాల్ (ప్రజాజ్యోతి ):సెప్టెంబర్ 22 :** కొరతను ఆసరాగా తీసుకొన్న ఓ షాపు యజమాని రైతులకు పంపిణి చేయాల్సిన బస్థాలను అక్రమంగా ఆదివారం రాత్రి డీసీఎం వ్యాన్ లో తరలిస్తుండగా పోలీసులకు పట్టుబడ్డ ఘటన బొడ్మట్ పల్లిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే బొడ్మట్ పల్లిలో వీరభద్ర ఫర్టిలైజర్ షాపును కొంతకాలంగా నడుపుతున్న షాపు యజమాన్యం ఆదివారం రాత్రి డీసీఎంలో 250 బస్తాలు అక్రమంగా యూరియాను తరలిస్తున్నా విషయం తెలుసుకుని టేక్మాల్ పోలీస్ సిబ్బంది యూరియాతో ఉన్న డీసీఎం ను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేశారు.ఆరుగాలం కష్టపడి పండించిన పంట కోసం సమయానికి యూరియా లేకపోవడంతో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతుండగా యజమాని అక్రమాలకు పాల్పడడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.యూరియా డిమాండ్ పెరిగి సరఫరా తగ్గడం వల్ల రైతులు నిరసనలు రాస్తారోకోలు ప్రభుత్వం పైన తీవ్రమైన విమర్శలు వెలువెత్తుతున్న సమయంలో ఇలా అక్రమంగా యూరియాను తరలిస్తున్న తీరును తీవ్రంగా ఖండిస్తున్నారు. ఈ విషయంపై స్థానిక ఎస్సై రాజేష్ ను వివరణ కోరగా పట్టుబడిన యూరియాను మండల వ్యవసాయ అధికారి రాంప్రసాద్ కు అప్పగించామని స్థానిక ఎస్సై రాజేష్ తెలిపారు.

# అమ్మ ఆశీస్సులతో ప్రజలంతా చల్లగా ఉండాలి

– మాతకు పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు







**పాపన్నపేట మెదక్ (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 22:** దుర్గామాత ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు చల్లగా ఉండాలని మాటలు వేడుకున్నట్టు ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు స్పష్టం చేశారు. సోమవారంశ్రీ ఏడుపాయల వనదుర్గ భవాని దేవస్థానం నందు శరన్నవరాత్రులు ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి పట్టు వస్త్రాలను ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు సమర్పించారు . గంగా హారతి మరియు అమ్మవారి ఉత్సవాలలో పాల్గొని ప్రధాన అర్చకులు శంకర్ పంతులు వేదమంత్రాలు మధ్య అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈఓ చంద్రశేఖర్, సిబ్బంది శ్రీనివాస్,మధుసుధన్ రెడ్డి, మండల మాజీ ఎంపీపీ ప్రశాంత్ రెడ్డి, నాయకులు ఉప్పల రాజేష్,మాజీ సర్పంచ్ లు గజిని వెంకట్ గౌడ్, గద్దమిది నర్సిములు, మాజీ డైరెక్టర్ లు చక్రపాణి, మరియు కార్యకర్తలు తోడ్పునూరి రాము, కొండ శ్రీనివాస్, మరియు పోలీస్ సిబ్బంది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా బతుకమ్మ సంబరాలు





**నంగునూర్ సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి** బతుకమ్మ సంబరాల్లో భాగంగా సోమవారం మండల కేంద్రమైన నంగునూరులోని ఐకెపి కార్యాలయం ముందు సిబ్బంది మరియు మండల పరిధిలోని ఆయా గ్రామాల గ్రామ సంఘాల ప్రతినిధులు వివో ఏలు మండల సమైక్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బతుకమ్మ సంబరాల్లో పాల్గొని తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో ఏపీఎం శ్రీనివాస్ సీసీలు శ్రీనివాస్ లింగం ప్రేమలత మల్లేశం సేనాపతి సిబ్బంది బాలరాజు మజుమిల్ సరోజన ఆయా గ్రామాల వివోఏలు పాల్గొన్నారు.

# కావలసినంత యూరియా సరఫరా చేస్తాం

– జిల్లా వ్యవసాయ అధికారి



**కొండపాక సెప్టెంబర్ 22 ప్రజాజ్యోతి** కొండపాక లోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం లోని యూరియా పంపిణీ తీరును జిల్లా వ్యవసాయ అధికారి స్వరూప రాణి ఈరోజు పరిశీలించారు. రైతులతో మాట్లాడుతూ పంటలకు సరిపడా యూరియా రైతులకు అందించడం జరుగుతుందని ఎవరు అధైర్యపడవద్దని తెలిపారు. గత సంవత్సరం వానాకాలంతో పోల్చితే ఇప్పటివరకు 200 మెట్రిక్ టన్నుల యూరియా అధికంగా కొండపాక మండలానికి సరఫరా చేయడం జరిగిందని తెలిపారు. మోతాదుకు మించి రైతులు యూరియా వాడ రాదని దానివల్ల వాతావరణం భూమి కలుషితం అవుతుందని రైతులకు తెలియజేశారు. నానో యూరియా వాడటం వల్ల కలిగే లాభాలను రైతులకు వివరించి నానో యూరియా వాడకాన్ని ప్రోత్సహించాలని రైతులను కోరారు. వారి వెంట మండల వ్యవసాయ అధికారి శివరామకృష్ణ, %బాజా జజూ% రాజు రైతులు ఉన్నారు.

# మాకు న్యాయం చేయండి సార్

– రోడ్డు విస్తరణకు భూములిచ్చాం – సాగుకోసం పాత రోడ్డు స్థలాన్ని ఇవ్వండి – ప్రజావాణిలో పిర్యాదు చేసిన అప్పాజీ పల్లి వాసులు



**కొల్చారం (ప్రజాజ్యోతి ) సెప్టెంబర్ 22 :** మెదక్ నుండి హైదరాబాద్ వెళ్లేందుకు వేసిన 765 జాతీయ రహదారి నిర్మాణానికి మా స్వంత పట్టభూములు కోల్పోయమని దీనికి గాను పాత రోడ్డు భూమిని కేటాయిస్తే సాగుచేసుకొని జీవనం గడుపుతామని జిల్లా కలెక్టర్ కు సోమవారం ప్రజావాణి లో అప్పాజీ పల్లి భాదితులు పిర్యాదు చేస్తూ వినతి పత్రం అందజేశారు. మా యొక్క పట్టాభూమిని రోడ్డు విస్తరణలో భాగంగా ఇచ్చినందుకు పాత రోడ్డును మాకు వ్యవసాయము చేసుకొనుటకు గతంలో ప్రభుత్వ అధికారులు హామి ఇవ్వడం జరిగిందన్నారు. అప్పాజిపల్లి గ్రామస్థులం మా యొక్క స్వంత పట్టా వ్యవసాయ భూమి కొల్చారం గ్రామ శివారులో గల సర్వే నెం. 908, 901, 906,905 %ఢ% 904 లలోని పట్టా భూమిని రోడ్డు విస్తరణలో భాగంగ మేము ప్రభుత్వానికి ఇచ్చాము. భూమిని మేము రోడ్డుకు ఇచ్చిన సమయంలో గత ప్రభుత్వ ఎమ్మెల్యే మధన్ రెడ్డి , జాయింట్ కలెక్టర్, అర్డీఓ నర్సాపూర్ మరియు స్థానిక కొల్చారం తహసీల్దార్ లు వచ్చి మేము ఇచ్చిన భూమికి బదులుగా పాత రోడ్డులో గల భూమి మాకు ఇచ్చుటకు ఒప్పుకొని అధికారులు హామి ఇవ్వడం జరిగింది. అధికారుల హామీ మేరకు ఇట్టి భూమిని మేము సాగుచేసుకొనుచున్నాము. కాని తేది: 02.09.2025 నాడు కొల్చారం తహసిల్దార్ కార్యాలయానికి చెందిన కొందరు అధికారులు వచ్చి ఇది ప్రభుత్వ భూమి అని ఖడీలు పాతడానికి ప్రయత్నించారు. కావున తమరితో మరోసారి విజ్ఞప్తి చేయడమేమనగా మాకు గతంలో నాయకులు మరియు అధికారులు ఇచ్చిన హామీ మేరకు ఇట్టి భూమిని సాగు చేసుకొనుటకు అధికారులకు అదేశాలు జారీచేసి న్యాయం చేయగలరని కోరుతున్నాం గతంలో కూడా మా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల నిర్మాణము కొరకు “25 గుంటల” పట్టా భూమిని సైతం ఉచితముగా ఇవ్వడం జరిగిందన్నారు. పిర్యాదు చేసిన అప్పాజిపల్లి మాజీ సర్పంచ్ నాయని సునీత వెంకట్ గౌడ్,రైతులు కన్నీబోయిన రామాంజం, కన్నీబోయిన నర్సింలు, యాదయ్య, పోచయ్య ,సురేష్ ,లచ్చయ్య, కన్నీబోయిన యాదయ్య, యాదయ్య తదితరులు ఉన్నారు.

# అన్నీ వున్నా ప్రజల నెత్తిపైన శని ఉన్నట్లు అసౌకర్యానికి గురవుతున్న ప్రజలు

– జాగో తెలంగాణ వ్యవస్థాపకులు పి రాములు నేత



**జహీరాబాద్, సెప్టెంబర్ 22( ప్రజా జ్యోతి న్యూస్ )** వందల కోట్ల రూపాయలతో జహీరాబాద్ పట్టణం ప్రధాన వీధులలో మురికి కాలువల నిర్మాణం చేపడితే ఆ మురికి కాలువలను జహీరాబాద్ పట్టణ బడాబడా వ్యాపారస్తులు పూర్తిగా కాంక్రీట్ తో మూసి వేసినారు. దీని మూలంగా మురికి కాలువలు నిండుకుండలాగా నిండిపోయి మురికి ఎక్కడ కూడా కదలక మెదలక ఎక్కడికి అక్కడే నిలిచిపోయి విపరీతమైన దుర్వాసన విపరీతమైన దోమలతో మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతున్నాయి. వర్షాకాలంలో ప్రధాన రహదారుల వెంట వర్షం నీళ్ళు నిలబడి మురికి కాలువలలో కు వెళ్లడానికి వీలు లేకుండా దుకాణాల యజ మానులు దుకాణాల ముందు ర్యాంపులను తలపించే విధంగా మట్టి వేసుకోవడంతోనే వర్షపు నీరు మొత్తం జహీరాబాద్ ప్రధాన వీధిలో రోడ్లపై నిలిచిపోయి ఉ ంటుంది. ఈ దృశ్యాలను ప్రతిరోజు పురపాలక సంఘం సిబ్బంది అధికారులు ప్రత్యేక పాలన అధికారి చూసిన పట్టించుకునే పరిస్థితిలో లేరు. జహీరాబాద్ పట్టణం పూర్తిగా యధా రాజా తథా ప్రజాగా తయారైపోయింది. కిలోమీటర్ల పొడవున మురికి కాల్వలను సీసీ బెడ్లతో మూసివేస్తే మున్సిపల్ సిబ్బంది మురికి తొలగించడానికి రాకుండా ఉన్న కూడా పట్టించుకునే పరిస్థితిలో లేరు. ఇదివరకు మనము కరోనాలాంటి భయంకరమైన వ్యాధి బారిన పడి ఎందరో సామాన్య ప్రజలు చని పోయిన సంగతి మరవక ముందే ఈ మురికి కాలువల నుండి మరో భయంకరమైన వైరస్ ఉత్పత్తి అయి ఇంకా ఎందరినో కాటు వేస్తుందే మోనని జహీరాబాద్ పట్టణ ప్రజలు బిక్కు బిక్కుమని లోలోపల కుమిలిపోతున్నారు. ఇది జహీరాబాద్ పట్టణ ప్రధాన రహదారులే కాదు మొత్తం జహీరాబాద్ పట్టణంలో ఎక్కడ చూసినా మురికి కుప్పలు ఈ మురికి కుప్ప లను ఆసరా చేసుకొని ఊర పందులు ఊర కుక్కలు గాలికి వదిలేసిన మూగజీవాలు పశువులు ఇంకా మొదలగు మొదలగు జీవులన్నీ వచ్చి చేరి పట్టణ ప్రజలకు పట్టి పీడిస్తున్న ఎలాంటి కదలికలు లేవు కావున ఇకనైనా జహీరాబాద్ పురపాలక సంఘం కమిషనర్ మరియు ప్రత్యేక పాలన అధికారి ఈ విషయాలపై దృష్టి సారిస్తారని సవి నయంగా కోరుచున్నామని అన్నారు.

# మూఢనమ్మకాల నిర్మూలనకు చట్టం చేయాలి

– జాతీయ సమన్వయకర్త గాండ్ల సుజాత టీచర్




**జహీరాబాద్, సెప్టెంబర్ 22** మూఢ నమ్మకాల నిర్మూలన సంఘం జ్ఞాన గృహ సందర్శన (జిజిఎస్) లో భాగంగా ఎంఎన్ఎస్ వ్యవస్థాపకులు డాక్టర్ బైరి నరేష్, గాండ్ల సుజాత టీచర్లు సోమవారం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ జర్నలిస్టు అశోక్ కుమార్ ఇంటిని సందర్శించారు. ఈ సందర్భంగా ఉద్యమ సానుభూతి పరుల సమక్షంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో జాతీయ సమన్వయకర్త సుజాత టీచర్ మాట్లాడారు. ప్రపంచం మొత్తం సైన్స్ వెంట వెళుతూ ఉంటే మన రాష్ట్రం మూఢ నమ్మకాలలో కూరుకు పోతుందని విచారం వ్యక్తం చేశారు. ముఖ్యంగా మహిళలు మూఢ నమ్మకాలు విడిచి పెట్టాలని, మత పెద్దలు భక్తిని మూఢ నమ్మకాలను వేరు చేయాలని సూచించారు. తెలంగాణ ప్రాంతంలో మూఢ నమ్మకాలు పెరిగి పోతున్నాయని వీటి నిర్మూలనకు ప్రభుత్వము చట్టం చేయాలని కోరారు. ఉపాధ్యాయులు విద్యార్థులను శాస్త్రీయంగా తీర్చి దిద్దాలని, సమాజాన్ని తీర్చి దిద్దడం లో ఉపాధ్యాయులు ప్రధాన పాత్ర పోషించాలని అన్నారు. అనంతరం డాక్టర్ బైరి నరేష్ మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో మూఢ నమ్మకాలు చోటు చేసుకోవడం చాలా బాధాకరం అన్నారు. విద్యార్థులు యువత కుల మతాలకు అతీతంగా ఆలోచించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎన్ఎస్ జిల్లా సమన్వయకర్త టి అశోక్ కుమార్, సభ్యులు అనురాధ, పెన్ గన్ ఎడిటర్ నర్సింలు, విలేకరి రవికుమార్, బుద్దిస్ట్ సొసైటీ సభ్యులు రాజ్ కుమార్, సుభాష్, శంకర్, సామాజిక ఉద్యమ కారులు సిద్ధా రావణ్, జేసిబి రాజు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ప్రేమ్ సింగ్ రాథోడ్, నాయకులు, రాచయ్య, మనోజ్ కుమార్, మొగలయ్య, మచ్చేందర్, రాంచందర్, విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఖాళీలను భర్తీ చేసి విద్యా వ్యవస్థను మెరుగుపర్చాలి

– సీనియర్ ఉపాధ్యాయులకు మండల విద్యాధికారిగా ప్రమోషన్లు వెంటనే ఇవ్వాలి

– ప్రతి మండలానికి ఇద్దరు ఎంఈఓలు ఉండాలి

– పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎల్ మల్లారెడ్డి డిమాండ్



**మెదక్ (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 22 :** క్షేత్రస్థాయిలో పాఠశాలల పర్యవేక్షణ చూసే బాధ్యత మండల విద్యాధికారులదే అని , అలాంటి మండల విద్యాధికారుల ప్రమోషన్లు ఇచ్చి ఇప్పటికి 20 సంవత్సరాలు దాటింది, అని అప్పటినుండి ఇప్పటివరకు పదవి విరమణ పొందిన ఎంఈఓల స్థానంలో మండలంలోని సీనియర్ ప్రధానోపాధ్యాయులు ఇన్చార్జులుగా క్షేత్రస్థాయిలో పాఠశాలల పర్యవేక్షణ అరకొరగా నడుస్తుందనీ పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎల్ .మల్లారెడ్డి అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 612 మండలాలకు గాను 12 మంది రెగ్యులర్ ఎంఈవోలు మాత్రమే ఉ న్నారని , ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మరియు విద్యాశాఖ అధికారులు ఈ విషయంలో తగిన చర్యలు తీసుకొని మండల విద్యాధికారుల పోస్టులు ప్రమోషన్ల ద్వారా భర్తీ చేయాలని ఆయన సోమవారం మెదక్ జిల్లా కేంద్రంలో మాట్లాడుతూ డిమాండ్ చేశారు.2005 తర్వాత పదవి విరమణ పొందిన మండల విద్యాధికారుల స్థానంలో ప్రమోషన్స్ ద్వారా మళ్లీ మండల విద్యాధికారులను నియమించడానికి, ప్రభుత్వ మరియు స్థానిక సంస్థల ఉ పాధ్యాయుల మధ్య ఏర్పడిన ఉమ్మడి సర్వీసు నిబంధనల సమస్య అడ్డంకిగా మారడంతో పరిస్థితి 20 సంవత్సరాలుగా ఎక్కడ వేసిన గొంగడి అక్కడనే అన్నట్టుగా ఉంది అని, ఇప్పటికైనా ప్రభుత్వం ఉమ్మడి సర్వీసు నిబంధనల విషయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాదిరి ప్రభుత్వ మరియు స్థానిక సంస్థల ఉ పాధ్యాయులకు రెండు ఎంఈఓ పోస్టులు, ఒకటి సూపర్వైజరీ మరియు మరొకటి అడ్మినిస్ట్రేటివ్ గా ఇచ్చి పాఠశాల విద్యను గాడిలో పెట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందనీ , ఒకప్పుడు మండలంలో కేవలం 20 నుంచి 30 పాఠశాలలు మాత్రమే ఉండేవి, ప్రస్తుతం ఏ మండలం తీసుకున్న కనీసం 50 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు ఉ న్నాయి. వాటి క్షేత్రస్థాయి పర్యవేక్షణ ఎం ఈ ఓ లది,కాబట్టి 50 పాఠశాలల పర్యవేక్షణ కేవలం ఒక్క ఎంఈఓతో సాధ్యం కాదు, కాలానుగుణంగా, పరిస్థితులకు అనుగుణంగా ప్రతి మండలంలో తప్పనిసరిగా ఇద్దరు మండల విద్యాధికారులు ఉండాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందనీ , ఎందుకంటే ఇప్పటికే ప్రభుత్వం అన్ని మండలాలకు మండల విద్యాధికారుల పోస్టులు మంజూరు చేసింది. ఇప్పుడు అదనంగా మరొక మండల విద్యాధికారి పోస్టు మంజూరు చేస్తూ, మొత్తంగా 1224 మంది సీనియర్ ఉపాధ్యాయులకు మండల విద్యాధికారులుగా ప్రమోషన్ ఇవ్వడం వల్ల పర్యవేక్షణను పటిష్టం చేసి, పాఠశాల విద్యను బలోపేతం చేయడం ద్వారా, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడానికి అవకాశం ఉంటుంది అని , కాబట్టి ఇంతటి అతిముఖ్యమైన పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# దళిత మహిళ ఆత్మహత్య పై డిఎస్పి విచారణ

– లక్ష్మి ఆత్మహత్య కారణమైన వాళ్ళను వదిలిపెట్టం – తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ వెల్లడి



**దుబ్బాక ప్రతినిధి / చేగుంట సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)** పంచాయతి కార్యదర్శి వేధింపులతో దళిత మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన పై తూప్రాన్ డిఎస్పి విచారణ చేశారు. చేగుంట మండలం పొలంపల్లి గ్రామం లో సోమవారంనాడు తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ ,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పై విచారణ నిర్వహించారు. ముందుగా ఆత్మహత్య చేసుకున్న లక్ష్మీ భర్త అంజయ్య ను విచారించారు.అనంతరం సాక్షులను నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామ పంచాయతీకి వెళ్లి పంచాయతి కార్యదర్శి కాళ్ళు మొక్కించుకున్న సంఘటన పై విచారించారు.లక్ష్మీ ఆత్మహత్య చేసుకున్న చెరువు వద్ద సంఘటన స్థలాన్ని పరిశీలించారు. లక్ష్మీ ఆత్మహత్యకు కారణమైన ఎవరిని కూడా వదిలిపెట్టమని డిఎస్పి తెలిపారు .ఈ కార్యక్రమం లో ఎస్.ఐ చైతన్యకుమార్ రెడ్డి,దళిత సంఘం నాయకుడు కొండిస్వామి, లక్ష్మణ్, మల్లేష్, రాజు, దుర్గయ్య, స్వామి, రమేష్, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.



## బషీరాబాద్ మండలంలో యూరియా గోస

- ఒక బస్తా కోసం ఉదయాన్నే బారులు





**బషీరాబాద్ సెప్టెంబర్ 22 ప్రజాజ్యోతి :** బషీరాబాద్ మండలంలో రైతులకు యూరియా కష్టాలు తీరడం లేదు ఒక్క బస్తా కోసం మండలంలో రైతు వేదిక కార్యాలయంలో టోకెన్ల గురించి ఉదయాన్నే బారులు తీరుతున్నారు అక్కడ టోకెన్లు తీసుకొని సవాల్డి సొసైటీ గోదాం దగ్గర యూరియా గురించి పెద్ద లైన్ తో నాలుగైదు గంటలు నిలబడ్డ కూడా ఒక్క యూరియా బస్తా దొరకడం లేదని వచ్చిన రైతుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అక్కడున్న సొసైటీ అధికారులకు నిలదీసి రైతులు అడిగితే రెండు మూడు రోజుల నుంచి టోకెన్లు తీసుకున్న వారు ఉన్నారని వారికి పంపిణీ చేస్తున్నామని అన్నారు. మేం కూడా పొద్దుగాల వచ్చినం మా మాకు యూరియా ఇవ్వకుండా వేరే వాళ్ళ పిలిపించి ఆటోలో జీపుల్లో పంపుతున్నారని అక్కడున్న రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇట్టి సమాచారం తెలుసుకున్న ఏసిబి సుమిసేలీ గోదాం దగ్గరికి చేరుకొని రైతులను సందయించగా అక్కడ ఉన్న రైతులు అక్కడనుండి ఇక్కడికి ఇక్కడి నుండి అక్కడికి పొమ్మని చెబుతున్నారు సార్ పొద్దుగాల వచ్చినం ఒక్కొక్క రైతుకు ఒక్క యూరియా బస్తా అయిన ఇప్పించండి అని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అక్కడే ఉన్న సొసైటీ అధికారులను ఏసిబి ఈరోజువెన్ని టోకెన్లకు ఎంత యూరియా పంపిణీ చేశారని సొసైటీ అధికారులను అడిగారు ఇంతవరకు 450 టోకెన్లు వచ్చాయి 450 యూరియా సంచులు పంపిణీ చేశామని అధికారులు తెలపడం జరిగింది. అక్కడే ఉన్న రైతులు ఇట్టి విషయం తెలుసుకుని ఏం చేయలేక తిరిగి ఇంటికి వెళ్లి పోయారు.

## ప్రారంభమైన దసరా నవరాత్రులు



**మేడ్చల్, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి) :** దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. శరన్నవరాత్రులలో భాగంగా మేడ్చల్ పట్టణ పరిధిలోని తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో ఉన్నటువంటి శ్రీశ్రీశ్రీ గడి మైసమ్మ తల్లి అమ్మవారు మొదటి రోజు శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. సోమవారం ఉదయం నుండే ఆలయ వందితులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేపట్టారు. అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, హారతులు, భవాని మాలా దీక్ష చేపట్టిన వారి భజన కార్యక్రమాలు ఆకర్షణగా నిలిచాయి.

## ముంపు ఉన్న కాలనీలకు శాశ్వత పరిష్కారం



**ఎల్బీనగర్, సెప్టెంబర్ 22 ప్రజాజ్యోతి ప్రతినిధి :** కార్పొరేటర్ ముద్దు లచ్చిరెడ్డి బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ లోని శివారు ముంపు కాలనీలకు శాశ్వత పరిష్కారం చేయాలని జి.ఎచ్.రెడ్డి నగర్ కార్పొరేటర్ ముద్దు లచ్చిరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షాలతో వినాయక్ కాలనీ,గాంధీ నగర్ సౌత్, అఖిలాండేశ్వరి కాలనీ, స్నేహమయి నగర్ కాలనీ,పివిఆర్ కాలనీ,పద్మావతి కాలనీ, తదితర కాలనీలు, మరియు గాయత్రి నగర్ పరసర కాలనీలో ముంపుకు గురైన నేపథ్యంలో సోమవారం ఆయన ఆయా కాలనీలో పర్యటించారు. సిబ్బందితో సహాయక కార్యక్రమాలు చేయించారు. జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ఐఎస్ అధికారి పిలిపించి సమస్యను వివరించి ముప్పు కాలనీలో తిప్పి చూపించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గుర్రంగూడ అడవి ప్రాంతం నుంచి భారీ వరద ప్రవాహంతో అడ్డుగా ఉన్న కట్ట తెగి వినాయక్ కాలనీకుండా వరద నీరు ప్రవేశించింది అన్నారు. తద్వారా వినాయక్ నగర్ గాంధీనగర్ సౌత్ అఖిలాండేశ్వరి కాలనీ స్నేహమే నగర్ పివిఆర్ కాలనీ పద్మావతి కాలనీలు నీట మునిగాయన్నారు. దీనికి శాశ్వత పరిష్కారం చేయాలని జోనల్ కమిషనర్ గారికి సూచించారు. భారీ స్ట్రామ్ వాటర్ డ్రైన్ నిర్మాణం ద్వారా వరదను అరికట్టవచ్చని తెలిపారు. వినాయక్ నగర్ లో ప్రారంభించి వరద వచ్చే కాలనీలో మీదుగా సామనగర్ వరకు స్ట్రామ్ వాటర్ డ్రైన్ తీసుకెళ్లి అక్కడ కలపాలని సూచించారు. సుమారుగా 8 కోట్ల వరకు దీనికి ఖర్చు అవుతుందని ఆ నిధులను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు అనంతరం ముంపు కాలనీ లోని కాలనీల పట్ల అధికారులు నిర్లక్ష్యం విడాలన్నారు భారీ వర్షాల నేపథ్యంలో ముంపు వచ్చే ప్రమాదం ఉండని తాము ఇప్పటికే సూచించిన చర్యలు తీసుకోకపోవడంలో సంబంధిత అధికారులు విఫలమయ్యారన్నారు. ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యం ఉంటే సహించేది లేదని హెచ్చరించారు మరియు లోతట్టు కాలనీలలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తాము ఎప్పుడూ వెన్నంటే ఉంటామని భరోసా ఇచ్చారు. తాత్కాలిక సహాయ చర్యలు కొనసాగుతాయని తెలిపారు. హైడ్రా సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఎక్కడ ముంపు మొదలైన వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు. భవిష్యత్తులో ఎలాంటి ముంపు సమస్య రాకుండా నిధులు మంజూరు చేయాలని అందుకు తగిన విధంగా డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ ను రూపొందించి కార్యాచరణ ప్రారంభించాలని జోనల్ కమిషనర్ కోరారు. సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ వెంటనే స్ట్రామ్ వాటర్ డ్రైన్ నిర్మాణానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ అశోక్ రెడ్డి, డిఈ దామోదర్ రెడ్డి నగర్, ఏఈ కార్తీక్, జలమండలి మేనేజర్ సిరివెన్నెల, ఇరిగేషన్ విభాగం ఏఈ సతీష్ కుమార్ మరియు కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హయత్ నగర్‌లో ర్యాగింగ్ భూతానికి వ్యతిరేకంగా అవగాహన సమావేశం



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి) :** హయత్ నగర్ లోని పల్లవి ఇంజనీరింగ్ కళాశాలలో ర్యాగింగ్ భూతానికి వ్యతిరేకంగా రాచకొండ సిపి సుధీర్ బాబు ఆదేశాల మేరకు హయత్ నగర్ పోలీసులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి. నాగరాజు గౌడ్ మాట్లాడుతూ క్యాంపస్ లో క్రమశిక్షణ సామరస్యాన్ని కాపాడుకోవడం యొక్క ప్రాముఖ్యతపై ఆయన ప్రసంగించారు, ర్యాగింగ్ లో పాల్గొనడం వల్ల కలిగే చట్టపరమైన ఇబ్బందులు, శిక్షలు వాటి తీవ్ర పరిణామాల గురించి విద్యార్థులకు వివరించారు. ఏదైనా సంఘటన పోటు చేసుకుంటే వెంటనే కళాశాల యాజమాన్యానికి,లేదా పోలీసులకు సమాచారం అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంపీ నిధులతో తాగునీటి సమస్య పరిష్కారానికి బిజెపి కృషి



**యాలాల్, సెప్టెంబర్ 22 ప్రజాజ్యోతి :** సెప్టెంబర్ 17-మన దేశ ప్రధాన మంత్రి గౌరవ శ్రీ నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా15 రోజుల సేవ పక్షం కార్యక్రమాల్లో భాగంగా యాలాల మండలలానికి సంబందించిన దేవనూర్ గ్రామం దేవుల తండా గ్రామపంచాయతీగా కొత్త గ్రామంగా ఏర్పాటు కావడంతో అక్కడ నీటి సమస్య ఉండడం జరిగింది. సమస్య తెలుసుకొని ఈరోజు మండల అధ్యక్షులు ఆకుల శివకుమార్ ఆధ్వర్యంలో కొత్త బోరు కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది. ఆయన మాట్లాడుతు దేవుళ్ళ తండాలో నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు కావడం అలాగే మొదటిసారిగా చేవెళ్లఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి కేటాయించిన నిధులతో బోర్ వేయడంతో జరిగిందని అన్నారు తండాకు చెందిన సీనియర్ నాయకుడు కిషన్ నాయక్ మరియు తండాలో ఉన్న కార్యకర్తలు తండావాసులు ఆనందం వ్యక్తపరచడం జరిగింది. దీనికి ముఖ్య పాత్ర పోషించిన భారతీయ జనతా పార్టీ మాజీ ఎంపీపీ జిల్లా కన్వీనర్ బాలేశ్వర గుప్తా గారి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపడం జరిగింది .ఎంపీ నిధులు తీసుకురావడం వలన మండలంలో ఉన్న 7 గ్రామపంచాయతీలో ఏడు బోర్లు వెయ్యడం ప్రతి గ్రామపంచా యతీలో విజయవంతంగా నీళ్లు పడడం శుభ సూచికం అని మండల అధ్యక్షుడు ఆనందం . వ్యక్తపరిచారు అలాగే గౌరవ శ్రీ %ఖఆ% కొండా విశ్వేశ్వర్ రెడ్డి మండలం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో దేవుల తండా గ్రామ యువ నాయకుడు అంగోత్ కిషన్ నాయక్ జిల్లా %ఐఊ% మోర్చా రమ్య నాయక్ దేవనూర్ సీనియర్ నాయకులు గుడ్ల చంద్రయ్య మోహన్ నాయక్ గ టాకర్య నాయక్ దేవనూర్ యువ నాయకుడు నరేందర్ గౌడ్ శ్రీను నాయక్ గోవింద్ నాయక్ తండా కార్యకర్తలు తండా వాసులు పాల్గొన్నారు.

## గాజులరామారం అక్రమ నిర్మాణాల తొలగింపుపై ఈటెల రాజేందర్ ఆగ్రహం

నిరుపేదలకు న్యాయం చేయాలని డిమాండ్





**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 22(ప్రజాజ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రావుల శేషగిరి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్లో నిన్న హైడ్రా అధికారులు అక్రమ నిర్మాణాలను తొలగించి నిరుపేదలను రోడ్డున పడేసారని తెలుసుకొని మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ఆ ప్రాంతాన్ని బిజెపి నాయకులతో కలిసి సందర్శించడం జరిగింది. బాధిత కుటుంబాలను ఓదార్చి వారికి అండగా నిలుస్తామని చెప్పడం జరిగింది కబ్జాదారులను వెంటనే అదుపులోకి తీసుకొని వారి ఆస్తులను జప్తు చేయాలని కోరడం జరిగింది. ప్రభుత్వం ఆలోచనహితమైన పనులు చేస్తుందని మండిపడ్డారు. కబ్జాదారులు రెవెన్యూ అధికారుల ప్రోత్సాహంతోనే ఈరోజు ఈ నిరుపేదలు రోడ్డున పడడానికి కారణం అన్నారు, కబ్జాలో మొదట్లోనే రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకొని ఉంటే ఈ నిరుపేదలు రోడ్డున పడే దుస్థితి ఉండేది కాదు కదా అన్నారు. రెవెన్యూ అధికారులు ఈ ప్రాంతంలో కబ్జాలు జరుగుతూ ఉంటే ఆనాడు కళ్ళు మూసుకున్నారా ఇన్ని రూములు కట్టే దాకా ఎలా ఊరుకున్నారు ఇది నిజంగా ప్రభుత్వ స్థలమే అయ్యుంటే ఇన్ని రూములు కట్టే వరకు రెవెన్యూ అధికారులు ఏం చేస్తున్నారు. ఎమ్మార్వో కార్యాలయానికి ఒక కిలోమీటర్ దూరంలో నిజంగా కబ్జాలు జరిపి ఉంటే వారికి ఆనాడు కనిపించలేదా, లేక ఈ కబ్జాలను రెవెన్యూ అధికారులే కబ్జాదారులతో కలిసి ప్రోత్సహించారు. పూర్తిస్థాయిలో విచారణ జరిపించే దీనికి సహకరించిన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని కబ్జాదారులను వెంటనే అదుపులోకి తీసుకొని పూర్తిస్థాయిలో విచారించి నిరుపేద కుటుంబాలకు న్యాయం చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జజిల్లా అధ్యక్షులు మల్లారెడ్డి ప్రధాన కార్యదర్శి గిరి వర్ధన్ రెడ్డి గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి గాజులరామారం డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత, జిల్లా కార్యదర్శి భరత్ సింహారెడ్డి, కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు సతీష్ , మాజీ కౌన్సిలర్ రాజారెడ్డి , శివాజీ రాజు , జిల్లా ఉపాధ్యక్షులు గారిగే శేఖర్, జిల్లా అధికార ప్రతినిధి రచ్చ చక్రధర్ , దుండిగల్ మున్సిపల్ అధ్యక్షులు కృష్ణారెడ్డి మరియు దుండిగల్ మున్సిపాలిటీ నాయకులు, రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు ఎంఎస్ వాసు, రాష్ట్రం మాజీ మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు ఝాన్సీ, కుత్బుల్లాపూర్ అసెంబ్లీ మహిళా మోర్చా కన్వీనర్ నాగమణి, జిల్లా కౌన్సిల్ సభ్యులు పులి బలరాం, కంది శ్రీరాములు, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పి శ్రీనివాస్ రెడ్డి, 130 డివిజన్ అధ్యక్షులు విజేందర్, జిల్లా ఓబీసీ నాయకులు మురళీకృష్ణ, డివిజన్ ప్రధాన కార్యదర్శి జ్ఞాని ఈశ్వర్, మరియు సీనియర్ నాయకులు శ్రీనివాస్ పటేల్ , బండారి శ్రీధర్, లక్ష్మణ్, శారద, గడ్డమీది భరత్ కుమార్,రాజు వీరాచారి,మంజునాథ్, తదితర బిజెపి నాయకులు

## గత బిఆర్ఎస్ ప్రభుత్వం,నాయకుల నిరంకుశ పాలనకు నిలువెత్తు నిదర్శనం ఈ అమాయకపు ప్రజలు రోడ్డున పడటం : కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలోని గాజులరామారం డివి జన్లో బాలయ్య నగర్, గాలిపోచమ్మ బస్తీ, అబిద్ బస్తీ, నర్సింహ బస్తీ, శివపు రం, మిథులానగర్లో నిన్న హైడ్రా అక్రమ కట్టడాలను కూల్చివేసిన అనంతరం నిరాశ్రయులైన ప్రజలు కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నివాసం వద్దకు వచ్చి వారి ఆవేదనను వ్యక్తంచేస్తూ న్యాయం చెయ్యాలని మాజీ ఎమ్మెల్యే కోరడం జరిగింది. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ నిరాశ్రయులైన ప్రజల ఆవేదన చూసి చాలా చింతించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పాలకులు, నాయకులు అమాయకపు ప్రజలను ఆసరాగా తీసుకోని అనేక అక్రమాలకు పలుపడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూమి అంటే ప్రజలందరిదీ అనే ఆలోచనను మర్చిపోయి భూ కబ్జా దారులతో భుజాలు కలిపి పేద ప్రజలకు అన్యాయం చేసిన వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దృష్టికి మరియు ఇంచార్జి మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు గారి దృష్టికి తీసుకెళ్ళి నిరాశ్రయులైన ప్రజలకు న్యాయం జరిగేల కృషిచేస్తానని హామీ ఇచ్చారు..ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబాలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు, స్థానిక ప్రజలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప సొసైటీలో ఆకాశమే హద్దుగా అక్రమ నిర్మాణాలు

- చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు - ముడుపులతో సరిపెట్టుకుంటున్న జిహెచ్ఎంసి అధికారులు







**శేరిలింగంపల్లి, సెప్టెంబర్, 22 (ప్రజాజ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మాదాపూర్ డివిజన్ పరిధిలో సర్వే ఆఫ్ ఇండియాలో, అయ్యప్ప సొసైటీ, చంద్ర నాయక్ తండాలో భారీగా అక్రమ నిర్మాణాలు ఆకాశమే హద్దుగా నిర్మిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం తమాకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్న తీరుపై పలు అనుమానాలు వ్యక్తమవు తున్నాయి. మాదాపూర్, అయ్యప్ప సొసైటీ, సర్వే ఆఫ్ ఇండియా, చంద్ర నాయక్ తాండ, పలు భూములు కోర్టు పరిధిలో ఉన్న విషయాన్ని అటు నిర్మాణాదారులు కానీ అధికారులు కానీ అవి ఏమి తమకు పట్టనట్లు భారీగా అక్రమ నిర్మాణాలు నిర్మిస్తున్నారు. ఎంతమంది అధికారులు మారిన చైన్ మెన్లు మారిన చివరకు డిసితో పటు జిహెచ్ఎంసి కమిషనర్లు మారిన ఈ అక్రమ నిర్మాణాల తీరు మారడం లేదని స్థానిక ప్రజలు వాపోతున్నారు.కొత్త అధికారులు వచ్చిన పాత వారి బాటలలోనే నడుస్తున్నారని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. ఎటువంటి పరిమిషన్ లేకుండా ఏడు ఎనిమిది అంతస్తులు నిర్మిస్తున్న నిర్మాణదారుల దగ్గర స్లాబ్ కు ఇంత అని మాట్లాడుకుని టౌన్ ప్లానింగ్ అధికారులు లక్షల్లో వారి జేబులు నింపుకొని వెళ్తున్నారని స్థానిక ప్రజలు అంటున్నారు. పత్రికలలో వచ్చిన, ప్రజావాణిలో ఫిర్యాదులు చేసిన, చేసిన వాట్సాప్ లలో ఫిర్యాదులు చేసిన, స్వయంగా వచ్చి ఫిర్యాదులు చేసినా కూడా టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. అయ్యప్ప సొసైటీలో కొందరు మధ్యవర్తులు, రాజకీయ నాయకులు, పలుకుబడి గల వ్యక్తులు అంతా మేమే చూసుకుంటాం! మీ పని మీరు చెయ్యండి అని అక్రమ నిర్మాణాదారులను ప్రోత్సహిస్తున్నారు. ఇలా అక్రమ నిర్మాణాలు నిర్మించుకుంటూ పోతే బావి తరాలవారికి నడవడానికి రోడ్లు సరిపోవు త్రాగడానికి నీరు సరిపోదు డ్రైనేజీ వ్యవస్థ ఇప్పటికే ఏ రోడ్ల వెంబడి పోయిన కాలువలై పారుతున్నాయి.ఇవి ఏవి మౌలిక వసతులు కల్పించకుండా అక్రమ నిర్మాణాలు చేపడుతున్న అటు ప్రభుత్వము కానీ అధికారులు కానీ పట్టించుకోవడం లేదని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు.అదేవిధంగా ఈ అక్రమ నిర్మాణాల వల్ల ప్రభుత్వానికి రావలసిన కోట్ల రూపాయల ఆదాయం గండి పడుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. చందానగర్ సర్కిల్ 21లో వందల కొద్ది అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి. ఇప్పటికైనా జిహెచ్ఎంసి అధికారులు అక్రమ నిర్మాణాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్ చేస్తున్నారు.

## హెచ్.పీ.ఎల్‌లో నంది ఛార్జర్స్ భాగస్వామిగా కిదాంబి శ్రీకాంత్




**హైదరాబాద్, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి) :** భారత ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు, మాజీ పురుషుల సింగిల్స్ ప్రపంచ నంబర్ 1 కిదాంబి శ్రీకాంత్ అధికారికంగా హైదరాబాద్ పికిల్‌బాల్ లీగ్ (హెచ్.పీ.ఎల్)లో పెట్టుబడి దారుడిగా, భాగస్వామిగా నంది ఛార్జర్స్ ఫ్రాంచైజీలో చేరినట్లు నంది ఛార్జర్స్ ఫ్రాంచైజీ యజమాని అనిరుధ్ పొన్నాల సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లా డుతూ 12 కి పైగా అంతర్జాతీయ టైటిల్స్ సాధించిన శ్రీకాంత్, ప్రపంచ బ్యాడ్మింటన్‌లో దేశ స్థాయిని పెంచడంలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. ఈ అక్టోబర్ 10 నుంచి నవంబర్ 28 వరకు ప్రతి శుక్రవారం రాత్రి పిక్ బాల్ మ్యాచ్‌లు జరుగుతాయన్నారు. శ్రీకాంత్ రాక ఈ లీగ్‌కు అత్యున్నత స్థాయి క్రీడా ప్రమాణాలను తీసుకు వస్తుందన్నారు. కిదాంబి శ్రీకాంత్ మాట్లాడుతూ హెచ్.పీ.ఎల్ లో భాగం కావడం, నంది ఛార్జర్స్‌తో చేతులు కలపడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## నేడు తాండూర్ మాతా శిశు ఆసుపత్రిలో మెగా వైద్య శిబిరం

- ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- తాండూర్ డిప్యూటీ డియం హెచ్ ఓ డాక్టర్ రవీంద్ర యాదవ్

**తాండూర్ సెప్టెంబర్ 22 ప్రజాజ్యోతి :** తాండూర్ పట్టణ శివారు లోని ప్రభుత్వ మాత శిశు ఆసుపత్రిలో స్వస్తునారి స్వశక్తి పరివార్ అభియాన్ ద్వారా మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని తాండూర్ ప్రభుత్వ ఆసుపత్రి డిప్యూటీ డియం హెచ్ ఓ డాక్టర్ రవీంద్ర యాదవ్ ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ప్రజా ఆరోగ్యం కోసం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నేడు తాండూర్ పట్టణ శివారులోని మాతా శిశు ఆసుపత్రిలో ఇట్టి మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాండూర్ శాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డి హాజరవుతారని చెప్పారు. మహిళా ఆరోగ్య రక్షణ కోసం ఈ పథకం ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. వైద్య శిబిరంలో ఒపీ నమోదు, ఆర్‌బిఎస్‌కే ఆరోగ్య శ్రీ ల్యాబ్ రోగనిరోధకత ఎన్‌టిఈ పి క్షయ, ఎన్ సీడీ, ఈ ఎన్ టీ వైద్యులు అందుబాటులో ఉంటారని చెప్పారు.

## యాలాల్ వ్యవసాయ సహకార సంఘంలో జరిగిన అవినీతిపై విచారణ చేపట్టాలి

టిఆర్ఎస్ యాలాల్ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి



**యాలాల్ సెప్టెంబర్ 22 ప్రజాజ్యోతి :** మండల పరిధిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో అవినీతిని పై విచారణ చేపట్టాలని జిల్లా కలెక్టర్కు వినతిపత్రం అందించారు ఈ సందర్భంగా సోమవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రదీప్ జైన్ ను కలిసి వినతిపత్రం అందించినట్లు ఆయన తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వార్త పత్రికలలో వచ్చిన కథనాలు అదేవిధంగా యాలాల్ మండల్ పిఏసిఎస్ సీఈవో చైర్మన్ లపై అవినీతి ఆరోపణలు రావడం జరిగింది అన్నారు 54 లక్షల రూపాయలతో మండలంలో ప్రభుత్వం రైస్ మిల్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేయగా వాటిని వినియోగించకుండానే రైస్ మిల్ ఏర్పాటు చేయకుండానే డబ్బులు కట్టబెట్టారని అన్నారు ఈ విషయంపై విచారణ చేపట్టి అవినీతి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో శేఖర్ రెడ్డి కృష్ణ కుమార్ వెంకటయ్య ఆనంద్ కుమార్ రెడ్డి ఉన్నారు.

## మార్కెట్ కమిటీ ఫర్నిచర్‌కు రెండు లక్షల నిధులు మంజూరు

ఏఎంసీ చైర్మన్ మాధవరెడ్డి



**బషీరాబాద్ సెప్టెంబర్ 22 ప్రజాజ్యోతి :** బషీరాబాద్ మార్కెట్ కమిటీ ఫర్నిచర్‌కు రెండు లక్షల నిధులు మంజూరు అయ్యాయని బషీరాబాద్ ఏఎంసీ చైర్మన్ మాధవరెడ్డి అన్నారు. బషీరాబాద్ మండల కేంద్రంలో మార్కెట్ కమిటీ కార్యాలయంలో సోమవారం రోజు మార్కెట్ కమిటీ సమావేశంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంలో ఏఎంసీ చైర్మన్ మాధవరెడ్డి మాట్లాడుతూ ఇప్పుడు వచ్చే సీజన్లో పత్తి కొనుగోలు కూడా ఏఎంసీ కమిటీ ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. మార్కెట్ కమిటీకి సంబంధించిన ఫర్నిచర్ రెండు లక్షల నిధులు మంజూరయ్యాయి. వెంటనే ఫర్నిచర్‌ను కొనుగోలు చేస్తామని అన్నారు. బషీరాబాద్ మార్కెట్‌కి సంబంధించిన అభివృద్ధి విషయంపై ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ద్వారా నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ వెంకటరామిరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ చందర్ నాయక్, ఏఎంసి సెక్రెటరీ ఎం సిద్ధమ్మ, డైరెక్టర్ మహేందర్ రెడ్డి, కే నరేష్, మునీర్, పాండురంగం, అనూప్, సత్యం, హనుమంతు, వనమాల, పెంటప్ప, నరేష్ రాథోడ్, మార్కెట్ కమిటీ సిబ్బంది రాములు, శివ, బుచ్చిరెడ్డి, వివిధ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గామాత విగ్రహ ప్రతిష్టాపన పూజ





**యాలాల్ సెప్టెంబర్ 22 ప్రజాజ్యోతి :** యలల మండల పరిధిలోని అగ్గనూర్ గ్రామంలో మొదటిసారిగా దసరా దేవి నవరాత్రి ఉత్సవాల సంద ర్భంగా సోమవారం గ్రామంలో దుర్గామాత విగ్రహాన్ని నెలకొల్పారు ఈ సందర్భంగా గ్రామస్తులు ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది పూజ అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు పూజ కార్యక్రమంలో ఆగనూరు మాజీ సర్పంచ్ భీమప్ప యలలపి ఎస్‌సిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి గ్రామ పెద్దలు అడ్వకేట్ శ్రీనివాస్ సాయి రెడ్డి వెంకటయ్య నర్సింలు మహేష్ గ్రామ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నేటి నుంచి దసరా పండుగ వరకు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పూజా కార్యక్ర మాలు నిర్వహించి రోజు అన్నదాన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.

## లైసెన్స్ సర్వేర్లకు సంపూర్ణ శిక్షణ

- ల్యాండ్ రికార్డ్స్ అండ్ సర్వే రికార్డులపై అవగాహన



**బొంరాస్ పేట్ సెప్టెంబర్ 22 ప్రజాజ్యోతి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి చట్టం అమలులో భాగంగా శిక్షణ తీసుకుంటున్న లైసెన్స్ సర్వేలకు,సర్వే మరియు సంబంధిత రికార్డు తయారీపై ప్రభుత్వ సర్వేయర్ మహేష్ కుమార్ శిక్షణ అందిస్తున్నారు. బొంరాస్ పేట్ & దుద్యాల (ఉమ్మడి మండలం) తాసిల్దార్ కార్యాలయంలో మొదటి విడత కింద 9 మందికి శిక్షణ ఇస్తున్నారు.భూ భారతి చట్టంలో పట్టా ల్యాండ్ మరియు అసైన్డ్ ల్యాండ్ ,ల్యాండ్ అక్యుజెషన్, డి, మోకా పంచనామా, సాంకేతిక అనుసంధానం ఎలా తయారు చేయాలని అంశంపై శిక్షణ అందిస్తున్నారు. శిక్షణ పూర్తయిన సర్వేలకు అసైన్మెంట్స్ టెస్ట్ నిర్వహించి అందులో ఉత్తీర్ణత సాధించిన వారికి ప్రభుత్వం నుండి లైసెన్స్ ను అందజేయనున్నారు. ఈ విధానం అమలుతో రైతులకు భూ సంరక్షణ, న్యాయపరమైన ఆధారాలు/సేవలు అందుకోవడానికి చాలా వెసులుబాటు లభించనుంది.

## జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా క్రీడ పోటీల్లో విజేతలుగా నిలిచిన పోలీస్ టీం ను అభినందించిన జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్

జగిత్యాల,సెప్టెంబర్ 22,ప్రజాజ్యోతి

జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని శనివారం జగిత్యాల మినీ స్టేడియంలో జిల్లా క్రీడలు, యువజన శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడ పోటీల్లో క్రికెట్ బ్యాట్మెంటన్ పోటీల్లో విజేతలు గా నిలిచిన పోలీస్ టీం సిబ్బంది సోమవారం రోజు జిల్లా పోలీస్



ప్రధాన కార్యాలయం లో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ ను కలవడం జరిగింది. ఈ సందర్భంగా క్రికెట్ లో మొదటి బహుమతి సాధించిన టీం కెప్టెన్ వినోద్ రెడ్డి జట్టు సభ్యులను, బ్యాట్మెంటన్ పోటీ లో విజేతగా నిలిచిన కానిస్టేబుల్ రాజేందర్ ను ఎస్పీ అభినందించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ క్రీడలు మన శారీరక ఆరోగ్యానికి బలాన్ని అందించడమే కాకుండా, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి అని అన్నారు. క్రీడలతో మనలో పోటీ భావన పెరుగుతుంది, అలాగే సహచరులను ప్రోత్సహించే స్ఫూర్తి కూడా వస్తుంది. క్రీడల్లో ప్రతిభ చూపిన సిబ్బంది భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలోనూ రాణించాలని అని అన్నారు.ఎస్పీ ని కలిసిన వారిలో రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్లు వినోద్ రెడ్డి, దినేష్, సుమన్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## మంత్రి వాకిటి శ్రీహరి ని కలిసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల,సెప్టెంబర్ 22,ప్రజాజ్యోతి

క్రీడలు పశుసంవర్ధకశాఖ మంత్రి వాకిటి శ్రీహరిని వారి కార్యాలయం లో కలిసి చల్గల్ లో 10 ఎకరాలలో స్పోర్ట్స్ స్టేడియం ఏర్పాటు చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.జగిత్యాల పట్టణంలో వివేకానంద మినీ స్టేడియంలో మధ్యలో ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేయటం వల్ల



మైదానం చిన్నగా మారింది అని,జిల్లా స్తాయి క్రీడల సమయంలో ఇబ్బందిగా ఉందని,జగిత్యాల జిల్లా కు ఒక మైదానం ఏర్పాటు ఆవశ్యకం గా ఉందని,జగిత్యాల నిజామాబాద్ జాతీయ రహదారి లో చల్గల్ వాలంతరి క్షేత్రం లో స్థలం ఉందని ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్ కూడా మంజూరు అయినది అని,10 ఎకరాల్లో మినీ స్టేడియం నిర్మించాలని ,జగిత్యాల రాయికల్ కోరుట్ల కథలాపూర్ ధర్మపురి ప్రాంతాల ప్రజలకు ఉపయోగంగా ఉంటుందని, జిల్లా స్తాయి క్రీడల సమయంలో జిల్లా కేంద్రానికి దగ్గర గా ఉండడం వల్ల రవాణా సౌకర్యం కూడా ఉందని,వాలంతరి కి ఛైర్మెన్ గా ముఖ్యమంత్రి ఉండగా,వారి సలహాదారు వేం నరేందర్ రెడ్డి కి గతంలోనే 10 ఎకరాలలో స్పోర్ట్స్ స్టేడియం ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది అని మంత్రి శ్రీహరి కి తెలుపగా సానుకూలంగా స్పందించిన మంత్రి స్పోర్ట్స్ స్టేడియం ఏర్పాటు చేయాలని కోరగా సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ తెలిపారు.

## జీఎస్టీ తగ్గింపు పై భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి పాలాభిషేకం

జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 22,(ప్రజా జ్యోతి )

దసరా కానుకగా నరేంద్ర మోడీ భారతీయులకు ఇచ్చిన వరం జీఎస్టీ తగ్గింపు దీనిని పురస్కరించుకొని భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏసీఎస్ రాజు నాయకత్వంలో జీఎస్టీ గురించి ప్రజలకు వివరిస్తూ మోడీ చిత్రపటంతో పాత కూరగాయల మార్కెట్ నుంచి టవర్ వరకు ర్యాలీగా వెళ్లి మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. వక్తలు మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపు వల్ల పేద మధ్యతరగతి ప్రజలకు నిత్యవసర, కిరాణా వస్తువుల ధరలు తగ్గి లాభం జరుగుతుందని దీనివల్ల ఆ వర్గాలు పొదుపు చేసుకునే అవకాశం కూడా ఉంటుందని పన్నులు తగ్గించడమే కాకుండా ఆరోగ్య,జీవిత బీమా లాంటి వాటికి పూర్తిగా పన్నులు మినహాయించారని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపల్లి కాశీనాథం, జిల్లా ఉపాధ్యక్షులు వేముల పోచమల్లు,మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మి, సామాజిక వేత్త చిట్ల గంగాధర్, నరేందుల శ్రీనివాస్,మాజీ కౌన్సిలర్ బండారి మల్లికార్జున్, గాదాసు భూమయ్య,ఆర్ఎస్ఎస్ వీరన్న,తునికి అంజన్న,గొల్లపల్లి సత్యనారాయణ గౌడ్, బొందుకూరి శ్రీనివాస్, ఎడమల వెంకటరెడ్డి, మహేష్,సంపత్ రావు, కె ఆర్ కృష్ణ మండలోజు ఉదయ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు



## రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు ఐపిఎస్ విద్యార్థులు.....

సుల్తానాబాద్, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి ):

రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలకు చెందిన ఏడుగురు విద్యార్థులు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ కృష్ణప్రియ తెలిపారు. పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కరీంనగర్లో జరిగిన షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి షూటింగ్ బాల్ పోటీలలో తమ విద్యార్థులు పాల్గొన్నారని, వీరిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ఎస్ నిఖిల్, ఏ అద్వైత్, ఎం అక్షిత్, సాయి చరణ్, డి ప్రియదర్శిని, పి లికిత, జి గాయత్రి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ పోటీలు ఈనెల




22,23,24 తేదీలలో మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలంలోని జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో రాష్ట్రస్థాయి పోటీలు జరగనున్నాయి. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని,క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, శివ, సతీష్,మమత విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.ఖ

## ప్రజావాణి"కి 318 దరఖాస్తులు

ఉమ్మడి కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి)



ప్రజావాణి"లో భాగంగా కలెక్టరేట్ ఆడిటోరియంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్, మునిసిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. 318 అర్జీలు రాగా సత్వర పరిష్కారం కోసం వాటిని వివిధ శాఖల అధికారులకు బదిలీ చేశారు. పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.

## కుల వివక్షతను చూపిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

చొప్పదండి, సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి):

భారత రాజ్యాంగం కావాలి అంటూనే వాటి హక్కులను కులం పేరుతోకాలరాస్తున్నారని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు వడ్లూరి శ్రీనివాస్ అన్నారు. జగిత్యాల తాహసిల్దార్ కార్యాలయం లో దళిత అటెండర్ పై కుల వివక్షతను చూపిన ఘటనను చొప్పదండి మండలం ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం పట్టణ శాఖ తరుపున తీవ్రంగా ఖండించారు. తహశీల్దార్ కార్యాలయంలో అటెండర్ గా విధులు నిర్వహిస్తున్న దళిత మహిళ టీ ఇస్తే తాగడానికి నిరాకరిస్తూ టీ ని కింద పడబోసి చిన్న, పెద్ద కులం అనే తేడా తెలియదా అని అసభ్యకరంగా దూషించిన అధికారుల పట్ల చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి భవిష్యత్తు లో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఎన్ని చట్టాలు వచ్చినా దళితుల పై చిన్న చూపు చూసే విధానం మారడం లేదని ఈసంఘటనతోనేరుజువైతుందని ఈ సందర్భంగా శ్రీనివాస్ అన్నారు. వెంటనే చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామనిహెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు కదారి గంగరాజు, ప్రధాన కార్యదర్శి కళ్లేపెల్లి అరవింద్, మాజీ కౌన్సిలర్ కొత్తూరి మహేష్, మాజీ పట్టణ అధ్యక్షుడుపెద్దెల్లి శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి చింటూ,పట్టణ ఉపాధ్యక్షులు కనకం శ్రీనివాస్ ,దీకొండహరీష్ ,వడ్లూరి రవి, కళ్యాణ్ ,కల్లెపల్లి అనిల్ ,పెద్దెల్లి అనిల్, కొత్తూరీ దినేష్ ,కదారి హరీష్ , అనంతుల నరేష్ ,మాచర్ల రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దాసుపత్రికి సుస్తీ...

**- సమస్యల వలయంలో హుజురాబాద్ ఏరియా హాస్పిటల్**
**- పాడైన ఎక్స్ రే పరికరాలు... నిలిచిపోయిన పరీక్షలు**
**- పనిచేయని ఫ్రీజర్%ా% కుళ్ళిపోయిన మృతదేహం**
**- సెక్యూరిటీ సిబ్బంది లేక రక్షణ కరువు**
**- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు**

హుజురాబాద్, సెప్టెంబర్ 22, ప్రజా జ్యోతి :

అనారోగ్యాలతో ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాల్సిన ఆసుపత్రికి సుస్తీ చేసింది... నిత్యం సమస్యల వలయంలో హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి కొట్టుమిట్టాడుతుంది. హుజురాబాద్ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే ఉద్దేశంతో అప్పటి ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ వంద పడకల ఆసుపత్రిని అన్ని వసతులతో నిర్మించారు. కొన్ని రోజులపాటు వైద్య సేవలు సజావుగానే సాగిన ప్రస్తుతం హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి పరిస్థితి దయానియంగా మారింది. ఓవైపు ఎక్స్ రే పరికరాలు పనిచేయక పరీక్షలు నిలిచిపోతే... మరోవైపు మార్చురిలోని ఫ్రీజర్ పనిచేయక మృతదేహం కుళ్ళిపోయింది. ఇలా చెప్పుకుంటూ పోతే ఆస్పత్రి సమస్యలు అన్నీ ఇన్ని కావు. పూర్తిస్థాయిలో సిబ్బంది లేక ఇబ్బందులు ఓవైపు అయితే... సిబ్బంది నిర్లక్ష్యం మరోవైపు ఆసుపత్రి ప్రతిష్టను భ్రష్ట పట్టిస్తున్నాయి.

- పాడైన పరికరాలు %-% నిలిచిపోయిన పరీక్షలు

ఒకప్పుడు అత్యవసర పరిస్థితుల్లో రోగులకు ప్రాణ రక్షణగా నిలిచిన ఎక్స్ రే పరికరాలు పాడైపడి ఉన్నాయి. ఫలితంగా ఎముక విరిగిన గాయాలు, ఊపిరితిత్తుల సమస్యలు, ఛాతి సంబంధిత వ్యాధుల కోసం పరీక్షలు చేయించుకోవాల్సి వస్తే రోగులు సమీపంలోని ప్రైవేట్ ఆసుపత్రుల బాట పట్టుతున్నారు. గత వారం రోజులుగా ఎక్స్ రే పరికరాలు పనిచేయక ఆసుపత్రికి వచ్చే రోగులు ఇబ్బందులు ఎదుర్కోక తప్పడం లేదు.

- సెక్యూరిటీ సిబ్బంది లేక ఇబ్బందులు

ప్రభుత్వ ఆసుపత్రిలో సెక్యూరిటీ సిబ్బంది లేకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఆరు నెలల క్రితం ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగే అక్రమాలపై " ప్రజా జ్యోతి " దినపత్రికలో వచ్చిన కథనాల నేపథ్యంలో సెక్యూరిటీ సిబ్బందితోపాటు మరికొంతమంది సిబ్బందిని జిల్లా కలెక్టర్ విధుల నుండి తొలగించారు. అప్పటినుండి నేటి వరకు సిబ్బందిని తీసుకోకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుంది. రాత్రి వేళలో రోగుల బంధువులు,




బయట వ్యక్తులు మద్యం సేవించి వచ్చి ఆసుపత్రిలో పనిచేసే మహిళ సిబ్బంది పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్న సంఘటనలు జరుగుతున్న అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. గతంలో సుమారు 12 మంది సెక్యూరిటీ సిబ్బంది ఉండగా 9 మంది సెక్యూరిటీ సిబ్బందిని అక్రమాలకు పాల్పడుతున్న నేపథ్యంలో వారిని తొలగించారు.

- ఫ్రీజర్ పనిచేయక కుళ్ళిన మృతదేహం....

ఇటీవల ఆసుపత్రిలోని మార్చురీలో ఫ్రీజర్ పనిచేయకపోవడంతో మృతదేహం కుళ్ళిపోవడం కలకలం రేపింది. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కుల్దీప్ సింగ్ అనే లారీ డ్రైవర్ గుండెపోటుతో మృతి చెందగా ఆయన మృతదేహాన్ని హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచారు. ఫ్రీజర్ పనిచేయకపోవడంతో ఆయన మృతదేహం కుళ్ళిపోయింది. ఫ్రీజర్లను ఎప్పటికప్పుడు పరిశీలించాల్సిన సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే కుల్దీప్ సింగ్ మృతదేహం కుళ్ళిపోయిందని పలువురు ఆరోపిస్తున్నారు. మృతదేహం కుళ్ళిపోవడంతో దుర్వాసన రోగులు, బంధువులు, సిబ్బంది, చుట్టుపక్కల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

- వైద్యులు ఉన్నా%ా% వైద్యం సున్నా...

ఆసుపత్రిలో వైద్యుల క్రమబద్ధంగా విధులు నిర్వర్తించడం లేదనే ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి. చాలామంది డాక్టర్లు నిర్దిష్ట సమయాల్లో మాత్రమే ఆసుపత్రిలో ఉంటూ, మిగతా సమయాల్లో కనిపించరని రోగులు చెబుతున్నారు. ముఖ్యంగా రాత్రివేళ అత్యవసర సమయంలో వైద్యులు అందుబాటులో ఉండడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతితులు

హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో సమస్యలు తాండవిస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడంలేదని ఆరోపణలు ఉన్నాయి. హుజురాబాద్ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశంతో వంద పడకల ఆసుపత్రిని నిర్మించినప్పటికీ సిబ్బంది కొరత, పరికరాలు అందుబాటులో లేక నేటి వరకు ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం పొందడం లేదు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేయాలని పలువురు కోరుతున్నారు.

## ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

జగిత్యాల టౌన్,సెప్టెంబర్ 22,ప్రజాజ్యోతి

జగిత్యాల పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఎంతో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఉదయం ఆలయంలో భజనలు,హారతి, అనంతరం దుర్గ మాత విగ్రహాన్ని శోభయాత్రగా పట్టణ పుర వీధుల మీదుగా తీసుకెళ్లారు.వేలాదిమంది భక్తులతో



శోభయాత్ర కనుల పండుగ లాగా జరిగింది. ఉదయం ఆలయంలో ఏడవ తరగతి చదువుతున్న అమ్మాయి పేరాల కృష్నిక రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు ఎంపికైన సందర్భంగా ఆలయ నిర్వాకులు చిన్నారికి గణ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యవర్గ సభ్యులు అధ్యక్షులు కార్యదర్శి సత్సంగం సభ్యులు భక్తులు మాతలు సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ను కలిసిన తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం జిల్లా ఇంచార్జీ సంజయ్ రెడ్డి

జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి )

జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ను జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో తెలంగాణ జర్నలిస్టుల





సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా ఇంచార్జ్ ఆకుల సంజయ్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసినట్టు తెలిపారు. జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 2010 , డిజిటల్ అరెస్ట్ గురించి చర్చించినట్టు తెలిపారు.

## వన్నారం కార్యదర్శి పై కలెక్టర్కు ఫిర్యాదు...

**- ఇంటి నెంబర్ను బదిలీ చేశాడంటూ బాధితుల ఆవేదన...**

రామడుగు, సెప్టెంబర్ 22, (ప్రజా జ్యోతి)

తన ఇంటి నంబర్ను మరొకరి పేరు మీద బదిలీ చేశాడంటూ బాధితుడు కలెక్టర్కు ఫిర్యాదు చేశాడు.వివరాల్లోకి వెళితే... రామడుగు మండలం వన్నారం గ్రామానికి చెందిన కామెర భద్రయ్య గ్రామంలోనీ 1-4-




69/4 గల ఇంటి నెంబర్ను గ్రామ కార్యదర్శి నవత అక్రమంగా గుంట దివ్య పేరు మీద మార్పిడి చేశారని ఆవేదన వ్యక్తం చేశాడు. గతంలోనూ ఈ గ్రామపంచాయతీ నుండి బదిలీ అయ్యి మరల ఇదే గ్రామానికి పోస్టింగ్ వేసుకొని గ్రామ ప్రజల పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ ప్రజలను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నదని ఫిర్యాదు పత్రంలో పేర్కొన్నాడు. నాకు తగిన న్యాయం చేసి కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నాడు.

## సరస్వతి పాఠశాల విద్యార్థుల ప్రతిభ...

**- రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు ఎంపిక...**
**- హర్షం వ్యక్తం చేసిన యాజమాన్యం...**

రామడుగు,సెప్టెంబర్ 22, (ప్రజా జ్యోతి)

రామడుగు మండలం వెలిచాల సరస్వతి పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను చాటారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్ మాట్లాడుతూ ఇంటర్ డిస్ట్రిక్ట్ అండర్%-% 14 తైక్వాండో పోటీల్లో సత్తాచాటి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించిన పోటీల్లో పెద్దిగారి మణిక్రాంత్,రేగూరి శ్రీహాసిని గోల్డ్ మెడల్స్ సాధించారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను సోమవారం స్కూల్ లో అభినందించారు.కార్యక్రమంలో స్కూల్ కో కరస్పాండెంట్ ఉప్పుల సత్యం,తైక్వాండో కోచ్ చింతలతాడెం శరత్ పాల్గొన్నారు.



## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిష్కారమయ్యేలా చూడాలి మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరించి, వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత విభాగాలకు అప్పగించారు. ఈ సందర్భంగా కమిషనర్ అధికారులు



మరియు సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తు వెంటనే పరిశీలించాలి. ముఖ్యంగా రెవెన్యూ సంబంధిత అంశాలు వేగంగా పరిష్కారం చూపించాలి. శానిటేషన్‌కు సంబంధించిన అర్జీలు వచ్చినపుడు అవి పరిష్కరించిన తరువాత సమస్య పరిష్కరమైన ఫోటోలు తీసి వాటిని నేరుగా నాకు పంపించాలి, అని ఆదేశించారు. వచ్చిన ప్రతి అర్జీ సమర్థవంతంగా పరిష్కారమయ్యేలా చూడాలని, ప్రజావాణి ప్రజలకు సేవలు అందించడమే ప్రధాన ఉద్దేశమని కమిషనర్ తెలిపారు. సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు స్పష్టమైన సూచనలు జారీ చేశారు. కమిషనర్ మాట్లాడుతూ, ప్రజావాణి ద్వారా ప్రజల సమస్యలు నేరుగా గుర్తించి అవి పరిష్కారానికి దారితీసేలా చేయడం ద్వారా ఖమ్మం నగరపాలక సంస్థ పౌరులకు మరింత సమర్థవంతమైన సేవలు అందించేందుకు కృషి చేస్తుందని చెప్పారు. అలాగే నగరంలోని డివిజనల్ కార్యాలయాలలో కూడా ప్రజావాణి కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. ఈ కార్యక్రమాల ద్వారా స్థానిక స్థాయిలోనే ప్రజలు తమ సమస్యలను తెలియజేసి పరిష్కారం పొందే అవకాశాన్ని పొందుతున్నారు.

## మంచుకొండ పిహెచ్ సి కు ల్యాబ్ టెక్నీషియన్ రెగ్యులేషన్ పోస్ట్ ను భర్తీ చేయండి

**పేషెంట్లకు అనుకూలంగా హస్పటల్ వార్డుల గదులను పెంచాలి**

**పి హెచ్ సి చుట్టూ ప్రహరీ గోడ,గేటు నిర్మాణం తక్షణమే చేపట్టాలి.**

రఘునాధపాలెం ప్రజా జ్యోతి

మండలం పరిధిలోని మంచుకొండ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పి హెచ్ సి సమస్యల పరిష్కరించాలని ఖాళీగా ఉన్న ల్యాబ్ టెక్నీషియన్ రెగ్యులేషన్ పోస్ట్ ను భర్తీ చేసి, పేషెంట్లకు అనుకూలంగా హాస్పటల్ వార్డుల గదులను పెంచి ప్రజలకు మెరుగైన



వైద్యం అందేలా చూడాలని పి వై ఎల్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వి రాకేష్, పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షులు గోకినపల్లి లలిత,లు డిమాండ్ చేశారు. సోమవారం పి వై ఎల్, పి ఓ డబ్ల్యు సంఘాల బృందం రఘునాధపాలెం మండలం మంచుకొండ పి హెచ్ సి లో సర్వే చేసి డాక్టర్ బాలకృష్ణ,మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పి హెచ్ సి కీ రోజు 80 నుంచి 120 మంది వివిధ ఆరోగ్య సమస్యలతో రోగులు వస్తున్నారు వాళ్లకు అనుగుణంగా సరిపడా హాస్పిటల్ వార్డుల గదులను పెంచాలని వారు కోరారు, గత కొంతకాలంగా ఖాళీగా ఉన్న ల్యాబ్ టెక్నీషియన్ రెగ్యులేషన్ పోస్ట్ ను భర్తీ చేయాలని మరియు ఇతర వైద్య సిబ్బంది ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. అలానే ఆస్పటల్ చుట్టూ ప్రహరీ గోడ, గేటును తక్షణమే నిర్మాణం చేపట్టి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వారు డిమాండ్ చేశారు ఈ సర్వేలో పి ఓ డబ్ల్యు పి వై ఎల్ సంఘాల జిల్లా సహాయ కార్యదర్శులు పి శోభ, జై భరత్ డివిజన్ అధ్యక్షులు ఇస్లావత్ రమేష్, ఇస్లావత్ స్వాతి పాల్గొన్నారు.

## భగవాన్‌దాస్ కాలనీలో ఘనంగా బతుకమ్మ ఉత్సవాల ప్రారంభం

భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి:
భద్రాచలం పట్టణంలోని భగవాన్‌దాస్ కాలనీలో బతుకమ్మ ఉత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మహిళలు సంప్రదాయబద్ధంగా బతుకమ్మలను అలంకరించి, పాటలతో,



నృత్యాలతో ఉత్సవ వాతావరణాన్ని అలరించారు. కుటుంబ సభ్యులంతా కలసి పాల్గొనడంతో కాలనీ మొత్తం ఉత్సాహభరితంగా మారింది. కమిటీ సభ్యులు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా నిలుస్తుందని, ప్రతి ఒక్కరూ కుటుంబ సమేతంగా పాల్గొని ఉత్సవాలను మరింత వైభవంగా కొనసాగించాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కుంజా ధర్మా, భూక్యా రంగా, మూడా హరినాథ్, ఎస్కే సిరాజ్, నాగేశ్వరరావు, సుదర్శన్, రామాచారి, సున్నం భూలక్ష్మి, తెల్లం సునీత, స్వరూప, సుశీల, లీలావతి, ప్రియాంక, రమణమ్మ, క్రిష్ణప్రియతో పాటు భక్తులు, కాలనీ ప్రజలు ఉత్సవాల్లో పాల్గొన్నారు.

## నేలకొండపల్లి అంగన్ వాడీ కేంద్రాల్లో కుళ్లిన గుడ్లు.ఇదేంటని ప్రశ్నించిన పిల్లల తల్లిదండ్రులు..

నేలకొండపల్లి. సెప్టెంబర్. 22.( ప్రజా జ్యోతి ).

నేలకొండపల్లి:చిన్నారులకు గర్భిణులకు పౌష్టికాహారంతో పాటు ప్రాథమిక విద్య అందించే అంగన్ వాడీ కేంద్రాల్లో కుళ్లిన కోడిగుడ్లు దర్శనమిస్తున్నాయి. శిశు, ప్రసూతి మరణాలు తగ్గించడంలో బలవర్ధకమైన పోషకాహారం అందజేయడం అత్యంత ముఖ్యమైనది. అందులో భాగంగానే ప్రభుత్వం బాలింతలు,గర్భిణులు, చిన్నారులకు అంగన్వాడీల ద్వారా పోషకాహారం అందిస్తూ వస్తోంది. అయితే ఏ లక్ష్యంతో ప్రభుత్వం అంగన్‌వాడీలను ఏర్పాటు చేసిందో అది పూర్తిస్థాయిలో నెరవేరడం లేదు. అంగన్‌వాడీల ద్వారా అందిస్తున్న పోషకాహర పదార్థాల్లో నాణ్యత లోపం ఉన్నట్లుగా విమర్శలు వినిపిస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 35,800 అంగన్వాడి కేంద్రాలు ఉండగా వాటి ద్వారా నిత్యం చిన్నారులు,బాలింతలు గర్భిణులకు పాలు,గుడ్లు అన్నం,పప్పులు వంటి పౌష్టికాహారాన్ని అందజేస్తున్నారు. ఖమ్మం జిల్లాలోని నేలకొండపల్లి మండల కేంద్రంలో ఒక అంగన్వాడీ కేంద్రంలో గుడ్లను చిన్నారులకు అందజేయగా అవి కుళ్లిపోయి ఉండడంతో వారు షాక్ అయ్యారు. ఇలాంటివి పిల్లలు గర్భిణులు తింటే వారి ఆరోగ్యం ఏమవుతుందోనని వారు ఆందోళనకు వ్యక్తం చేస్తున్నారు. దీనిపై సీడీపీఓలను వివరణ కోరగా విచారణ చేపడతామనిపి తెలిపారు. గతంలో కూడా ఇదే మండలంలో ఓ కిరణం షాపులో అంగన్వాడి కేంద్రం నుంచి అందించే గుడ్లు దర్శనీమవ్వడం అటు వెనువెంటనే సమసిపోవడం జరిగింది. ఇక రాష్ట్రవ్యాప్తంగా 35,700 అంగన్ వాడీ కేంద్రాల్లో ఏటా దాదాపుగా 36 కోట్లకుపైగా కోడిగుడ్లు సరఫరా అవుతున్నాయి.
గుడ్ల నాణ్యతపై తల్లిదండ్రులు ఫిర్యాదులు.
గత కొన్ని నెలలుగా అంగన్వాడీ కేంద్రాల నుంచి తల్లులకు,గర్భిణీ,పిల్లలకు ఇస్తున్న కోడిగుడ్లు కుళ్లిపోయి దుర్వాసన వస్తోందనే ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. కొన్నిచోట్ల కోడిగుడ్లు పంపిణీ చేసిన వెంటనే పిల్లలు వాటిని తినడానికి నిరాకరించడం,లేదా తిన్నవారికి వాంతులు విరేచనాలు వంటి అనారోగ్య సమస్యలు తలెత్తినట్లు తెలుస్తోంది. కాంట్రాక్టర్లు సరఫరా చేయబడిన కోడిగుడ్లలో సుమారు 15 నుంచి 20 శాతం కోడిగుడ్లు పాడైపోయి లేదా కుళ్లిపోయి ఉన్నట్లు అంగన్వాడీ కార్యకర్తలు తల్లిదండ్రులు ఫిర్యాదు చేస్తున్నారు. వాస్తవానికి ఒక్కోటి



45గ్రాముల నుంచి 50 గ్రాముల బరువు ఉండాలి. ఒక ట్రేలో 30కోడిగుడ్లు ఉంటే 1350 గ్రాముల నుండి కిలోన్నర బరువు ఉండాలి,కానీ సగటున ఒక్కో గుడ్డు 40 గ్రాములు ఉండగా ట్రే బరువు 1200 గ్రాములు దాటడం లేదని తెలుస్తోంది.
అధికారుల అలసత్వం
అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసి సమస్యలను గుర్తించాల్సిన మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులైన డీడబ్లూఓలు,సీడీపీవోల పర్యవేక్షణ లోపం కూడా ఈ సమస్యకు ప్రధాన కారణంగా చెప్పవచ్చు. కాంట్రాక్టర్లతో చేసుకున్న ఒప్పందాలను సరిగా అమలు చేయకపోవడం, నాణ్యత తనిఖీలను పటిష్టం చేయకపోవడం వంటివి ఇలాంటి పరిస్థితులకు దారితీస్తున్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. కొంతమంది అధికారులు, కాంట్రాక్టర్లు కుమ్మక్కై నాసిరకం గుడ్లు సరఫరా చేయడం అటు ఇదే అదనుగా అంగన్వాడిలు వాటిని అమ్ముకోవడం జరుగుతుంది. తద్వారా అంగన్వాడీలు,అధికారులు, ఆర్థిక ప్రయోజనాలు పొందుతున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. దీనికి కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న అధికారులే సూత్రధారులని తెలుస్తోంది. ఇకనైనా నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**కారుణ్య నియామకాల కోసం జూనియర్ అసిస్టెంట్, ఓఎస్ పోస్టుల ఖాళీల జాబితా అందించాలి**

**ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లో లేకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్, ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులను జిల్లా అధికారులు తమ వద్ద పెండింగ్ లేకుండా చూడాలని, దరఖాస్తులను వెంట వెంటనే పరిష్కరించాలని అన్నారు. కారుణ్య నియామకాలు చేపట్టేందుకు జిల్లా కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్, కార్యాలయ సబార్డినేట్ ఖాళీ పోస్టుల వివరాలను వారం రోజులలో పంపాలని కలెక్టర్ జిల్లా అధికారులను ఆదేశించారు. యూడైస్ పోర్టల్ (యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ ఎడ్యుకేషన్) ప్రకారం విద్యుత్, త్రాగునీరు, టాయిలెట్స్ లేని పాఠశాలలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదిక అందించాలని,అక్కడ ఆ వసతుల కల్పనకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. జిల్లా అధికారులు తప్పనిసరిగా సంక్షేమ వసతి గృహాల తనిఖీ ప్రతి వారం నిర్వహించి, భోజన నాణ్యత వివరాలను తనిఖీ చేయాలని కలెక్టర్ సూచించారు. ఖమ్మం నగరం పాకబండ బజార్ కు చెందిన ఎం. హరి శ్రావణ్ కుమార్ తనకు రేషన్ షాపులలో ఏదైనా డీలర్ షిప్ ఇప్పించి బాటను కబ్జా చేశారని, ఆ బాటను ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. చింతకాని మండలం లచ్చగూడెం



జీవన ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా పౌర సరఫరాల అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కూసుమంచి మండలం నరసింహులగూడెం గ్రామానికి చెందిన రత్నకుమారి, పుష్ప, భద్రమ్మ తమకు సర్వే నెంబర్ 1123 లో భూ పంపిణీ పథకం క్రింద కేటాయించిన భూమికి ఇతరులు గ్రామ రైతులు తాము పండించిన పెసర్ల పంటను మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా మార్కెటింగ్ అధికారికి రాస్తూ, అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెలాఖరులోపు జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రక్రియను పూర్తి చేయాలి

**వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లను ఆదేశించిన రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి**

**వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్,వి ఇతర శాఖల అధికారులు**

కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్ 22, ప్రజా జ్యోతి

కలెక్టర్లను ఆదేశించారు. సోమవారం డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో ముఖ్యమంత్రి కలెక్టర్లకు పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, నేషనల్ హైవేస్ డి ఈ శైలజ ఈ వీడియో కాన్ఫిడెన్స్ లో పాల్గొన్నారు, వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ జాతీయ వివరాలను ప్రభుత్వానికి అందజేయాలని సీఎం కోరినట్లు తెలిపారు, టైటిల్ సమస్యలు ఉన్న భూముల విషయంలో పరిహారం మొత్తాన్ని డిపాజిట్ చేసి, భూములను సేకరించేలా చర్యలు తీసుకోవాలని సూచించినట్లు తెలిపారు, రహదారి నిర్మాణ పనులు జాప్యం కాకుండా ప్రతి కేసును అత్యంత ప్రాధాన్యంగా పరిగణించాలని తమను ఆదేశించినట్లు తెలిపారు, భూసేకరణలో ఎలాంటి జాప్యం జరుగకూడదని, జిల్లాల వారీగా సమీక్ష చేపట్టి పురోగతిని పరిశీలిస్తానని జాప్యం జరగకుండా



ఈ నెలాఖరులోపు జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి అన్ని జిల్లాల రహదారుల నిర్మాణం ప్రక్రియ ను దసరా పండుగకు ముందే అన్ని పనులు పూర్తికావాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు తెలిపారు, అదేవిధంగా కోర్టు కేసులు ఉన్న భూములకు సంబంధించిన పూర్తి చూడాలని కోరినట్లు కలెక్టర్ పేర్కొన్నారు, జాతీయ రహదారుల నిర్మాణం రాష్ట్ర అభివృద్ధి, రవాణా సౌకర్యాల మెరుగుదలకు కీలకమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించినట్లు కలెక్టర్ తెలిపారు,

## ఆదర్శ రైతు పోటు రంగారావుకు ఘన సన్మానం

భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి:

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉత్తమ రైతు విభాగంలో “యూత్ ఫర్ యాంటీ కరప్షన్” సంస్థచే ఎంపికైన ఆదర్శ రైతు పోటు రంగారావుకు భద్రాచలంలో శనివారం ఘన సన్మానం జరిగింది. కాకతీయ ఫంక్షన్ హాల్‌లో మిత్రపక్షాలు, రైతు సోదరుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు రంగారావును సన్మానించారు.
రంగారావు కార్మిక నాయకుడిగా, వ్యవసాయంలో వందలాది ఎకరాల్లో జామాయిల్ సాగు చేసి రాష్ట్ర ప్రభుత్వ అవార్డు అందుకున్నారని ఎమ్మెల్యే ప్రశంసించారు. ఐటిసి టిఎన్టియుసి అధ్యక్షులు కనకమేడల హరిప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలో మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, ఐటిసి డిప్యూటీ జనరల్ మేనేజర్ చంగల్ రావు, టిడిపి, సిపిఎం, టిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి నాయకులు, కమ్మ సంఘం సభ్యులు, పరిశ్రమ కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొని రంగారావును సత్కరించారు.

## పాండురంగాపురం గ్రామ సమస్యలపై వినతిపత్రం సమర్పణ.

పాల్వంచ రూరల్,సెప్టెంబర్ 22:
పాండురంగాపురం యువత ఆధ్వర్యంలో గ్రామంలోని పలు సమస్యలపై సోమవారం వినతిపత్రాన్ని జిల్లా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అధికారికి సమర్పించారు. కేటీపీఎస్ ప్రభావిత ప్రాంతంలో ఉన్నప్పటికీ,



తమ గ్రామాన్ని జాబితా నుండి తొలగించడం వల్ల అనేక సమస్యలు తలెత్తుతున్నాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ ప్రజలు శ్వాసకోశ సంబంధిత వ్యాధులు,క్యాన్సర్ వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు.
అలాగే గ్రామంలో సీసీ రోడ్లు లేకపోవడం,సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వలన రోగాలు వ్యాప్తి చెందుతున్నాయని పేర్కొన్నారు. తుమ్మలచెరువు రహదారి విస్తరణ, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన,ఉద్యోగ అవకాశాలపై కూడా వినతిపత్రంలో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దాసరి రమేశ్,ఎర్రగడ్డ ప్రభాకర్,ఎం.వెంకటేశ్,వి.రాకేష్,ఎం.అబి,పి.నరేష్ రాజు,పి. రాంబాబు,సత్యం,ఎం.రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం ఓపెన్ టెన్నిస్ జూనియర్స్ లో సత్తా చాటిన పాల్వంచ టెన్నిస్ క్రీడాకారులు.

కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్ 22, ప్రజా జ్యోతి

ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం లో ఆదివారం నిర్వహించిన ఓపెన్ టెన్నిస్ క్రీడలలో అసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ పాల్వంచ (ఏటీపీ) కు చెందిన యువన్ సాయి, ప్రీతి ప్రజ్వల, ప్రవస్తి ,భాను శ్రీ, హిద్రిత్,








జైదీప్ క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పలు బహుమతులను కైవసం చేసుకున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా జట్ల మధ్య ,జరిగిన పోటీలలో 10ం 12ం,14ంలలో బాలురుల యువన్ సాయి,రిషి, ఆర్యన్ విభాగంలో విజేతలుగా నిలవగా 10ం 12ం,14ంలలో ఆర్యన్, యువన్ సాయి, రిషి. రన్నర్స్ గా నిలిచారు. 12ం,14ంలలో బాలికల విభాగంలో ప్రవర్తి, ప్రీతి ప్రజ్వ, విజేతలుగాను 10ం 12ం,14ంలలో బాలికల శాన్వి, భాను శ్రీ, ప్రీతి ప్రజ్వలు విభాగంలో రన్నర్ గాను నిలిచారు. ఈ సందర్భంగా ఖమ్మం అసోసియేషన్ ట్రెజరరీ డాక్టర్ అనిల్ కుమార్ సోమవారం పాల్వంచలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మొదటిసారి తమ అకాడమీ ద్వారా నిర్వహించిన పోటీలలో ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి టెన్నిస్ అభిమానులు పాల్గొనడం తమకు ఎంతో సంతోషంగా ఉందన్నారు ,గత సంవత్సర కాలం నుండి నిర్వహించాలనుకుంటున్న టెన్నిస్ క్రీడలకు ఈ దసరా కానుకగా ఏర్పాటు చేయడం మరింత సంతృప్తిగా ఉందన్నారు, అదేవిధంగా పాల్వంచ నుండి ఇంతటి గట్టి పోటీదారులు రావడం, తమకు ఎంతో ఆనందం ఉందన్నారు , ఏటీపీ క్రీడాకారులు ఒక్కొక్కరిలో ఒక్కొక్క నైపుణ్యాన్ని కలిగి ఉన్నారన్నారు, అనంతరం ఏటీపీ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ కృష్ణారావు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇంత మంచి క్రీడాకారులను అందిస్తున్న కోచులకు , వారిని ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు,. ఈ సమావేశంలో ఖమ్మం టెన్నిస్ అసోసియేషన్ ట్రెజరర్ కామపాటి సత్యనారాయణ, డాక్టర్ రాజశేఖర్, రమేష్ , సుధాకర్ ,ఖమ్మం కోచ్ కైలాస, అసిస్టెంట్ కోచ్ రామ్ రాయల్ , దినేష్, తదితరులు పాల్గొన్నారు

## వైభవంగా ప్రారంభమైన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

### తొలి రోజు మత్స్య అవతారం అవతారం,శేష వాహన సేవ

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి): నవరాత్రి ఉత్సవాలలో భాగంగా తొమ్మిది రోజులపాటు అత్యంత వైభవంగా జరిగే శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి 60వ సంవత్సరపు వార్షిక బ్రహ్మోత్సవాలు నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణంలోని





బ్రాహ్మణవాడ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు సోమవారం ఉదయం ధ్వజారహణంతో వైభవంగా ప్రారంభమయ్యాయి. శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ అర్చకులు వెంకటేశ్వర స్వామి వారికి పంచామృతాభిషేకం తులసి అర్చన నిర్వహించి స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా తొలి రోజు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారు మత్స్య అవతారం దర్శనమిచ్చారు. శరన్నవరాత్రులను పురస్కరించుకొని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామివారిని దర్శనం చేసుకునేందుకు భక్తులు తెల్లవారుజామున నుండి ఆలయానికి పోటెత్తారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా సాయంత్రం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి శేష వాహనంపై ఆలయం చుట్టూ గోవింద నామాలు స్మరిస్తూ మేళతాళాల మధ్య ఊరేగించారు. స్వామివారి పల్లకి సేవ ఊరేగింపు కార్యక్రమంలో చిన్నారుల నృత్య ప్రదర్శన అందరిని అలరించింది. అనంతరం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక మహా మంగళహారతి ఇచ్చారు. అనంతరం స్వామివారికి అలంకరణ సేవ, అష్టవాదన సేవ బ్రాహ్మణ మహిళలచే సంగీత సేవ నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు శ్యాంసుందర్ జోషి మాట్లాడుతూ నేటి నుంచి శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర బ్రహ్మోత్సవాలు శరన్నవరాత్రులు పురస్కరించుకొని తొమ్మిది రోజులపాటు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారు తొమ్మిది రోజులపాటు 9 అవతారాలలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లు వారు తెలిపారు. కావున భక్తులు ఇట్టి బ్రహ్మోత్సవాలలో పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కృపకు పాత్రులు కాగలరని ఆయన కోరారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ అర్చకులు, బ్రాహ్మణులు, మహిళలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సమ్మక్కసాగర్ ప్రాజెక్ట్‌కు ఛత్తీస్‌ఘడ్ సుముఖత

మొదటిపేజీ తరువాయి..

సూర్యాపేట, మహబూబాబాద్, జనగాం, ఖమ్మం జిల్లాలకు లబ్ధి చేకూరుతుంది. నల్గొండ, వరంగల్‌లో తాగునీటి సమస్యలకు సమ్మక్కసాగర్ పరిష్కారం దక్కుతుంది. 90 కిలోమీటర్ల టన్నెల్ నెట్‌వర్క్‌తో భారీ



ఇంజనీరింగ్ డిజైన్ కింద మూడు పంప్‌హౌసులు, క్రాస్ డ్రెయినేజ్ వర్క్ ప్రాజెక్ట్‌లో భాగంగా నిర్మించ నున్నారు. ఛత్తీస్‌గఢ్‌లో 73 హెక్టార్ల భూభాగం నీట మునిగే అవకాశం ఉంది. పరిహారం, పునరావాసం భరించేందుకు తెలంగాణ సిద్ధం అని ఛత్తీస్‌ఘడ్ సిఎంకు మంత్రి ఉత్తమ్ హామీ ఇచ్చారు. ఐఐటీ- ఖరగ్‌పూర్ సబ్‌మెర్జెన్స్ స్టడీ ఫైండింగ్స్ అమలు చేస్తామని ఉత్తమ్ తెలిపారు. ఎన్‌ఓసీ జారీకి ముందే అడ్వాన్స్ చెల్లింపులు ఇవ్వడానికి తెలంగాణ సిద్ధంగా ఉందన్నారు.

## బంగారం ధరలు మరింత ప్రియం

### వరుసగా పెరుగుతున్న ధరలతో బెంబేలు

న్యూఢిల్లీ,సెప్టెంబర్22(ప్రజాజ్యోతి): బంగారు ధరలు మాత్రం పైపైకి వెళ్లిపోతున్నాయి. ధరలు తగ్గితే కొందామనుకుంటున్న గోల్డ్ ప్రియులకు రోజురోజుకు ధరలు షాకిస్తున్నాయి. రికార్డ్ స్థాయిలో ధరలు దూసుకుపోతున్నాయి.



దీంతో పసిడి ప్రియులకు బంగారం కొనడం కలగానే మారిపోయేలా ఉంది. సోమవారం తులం గోల్డ్ ధరపై రూ.430 పెరిగింది. ఇక కిలో వెండిపై రూ.3,000 పెరిగింది. దీంతో బంగారం ప్రియులు వామ్మో.. అంటూ గుండె మీద చేయి వేసుకుంటున్నారు. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.430 పెరగడంతో రూ.1, 12, 580 దగ్గర అమ్ముడవుతోంది. ఇక 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.400 పెరగడంతో రూ.1, 03, 200 దగ్గర ట్రేడ్ అవుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.330 పెరగడంతో రూ.84,440 దగ్గర అమ్ముడవుతుంది. ఇక కిలో వెండిపై రూ.3,000 పెరగడంతో రికార్డ్ స్థాయిలో రూ. 1,38, 000 దగ్గర ట్రేడ్ అవుతోంది. ఇక చెన్నైలో రూ. 1,48,000 అమ్ముడవుతుండగా.. ముంబై, ఢిల్లీ, బెంగళూరులో మాత్రం రూ.1,38, 000 దగ్గర ట్రేడ్ అవుతోంది.

## ఓటుకు నోటు కేసులో ముగిసిన విచారణ

మొదటిపేజీ తరువాయి..

జారీ చేసిన విషయం విదితమే. దీనిని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో సవాల్ చేసింది. ఎఫ్ఐఆర్‌లో, ఛార్జిషీట్ లో నాలుగో నిందితునిగా ఉన్న జెరూసలెం మత్తయ్యపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఆదేశాలు ఇచ్చిందని రాష్ట్ర ప్రభుత్వ తరపు న్యాయవాది మేనకా గురుస్వామి కోర్టుకు వెల్లడించారు. కేసు ప్రాథమిక దశలోనే నిందితునిపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేసిందని చెప్పారు. కేసులో కీలక నిందితునిగా ఉన్న జెరూసలెం మత్తయ్యపై ఎఫ్ఐఆర్ కొట్టి వేయటం మొత్తం దర్యాప్తుపై ప్రభావం చూపుతుందన్నారు. కోర్టు ఇచ్చిన ఆదేశాలను రద్దు చేసి దర్యాప్తు కొనసాగించేలా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. కాగా, జెరూసలెం మత్తయ్య తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ హైకోర్టు అన్ని అంశాలను పరిశీలించిన తరువాతే ఉత్తర్వులు ఇచ్చిందని వెల్లడించారు. ఇరుపక్షాల వాదనలు విన్న సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్.గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం దీనిపై తీర్పును రిజర్వ్ చేసింది. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కేసులో సిఎం ఉన్నా నిందితునిపై నమోదైన ఎఫ్ఐఆర్ కొట్టి వేయటాన్ని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేయటం అభినందనీయ మన్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వ తరపు న్యాయవాది మేనకా గురుస్వామి స్పందిస్తూ అది రాష్ట్ర ప్రభుత్వనికి ఉన్న నిబద్ధత అని పేర్కొన్నారు.



## వీధి వ్యాపారుల కోసం ప్రత్యేక వెండింగ్ జోన్స్



మొదటిపేజీ తరువాయి..

వివరించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. కోర్ అర్బన్ రీజియన్‌లో వీధుల ఆధునీకరణ, సుందరీకరణ చేపట్టాలని మార్గనిర్దేశర చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలోని పబ్లిక్ టాయిలెట్స్ నిర్వహణకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు- చేయాలని సూచించారు ముఖ్యమంత్రి. విద్యుత్ సబ్ స్టేషన్ల అప్ గ్రేడేషన్‌తో పాటు-, విచ్చలవిడిగా ఉన్న ట్రాన్స్ ఫార్మర్లను స్ట్రీమ్ లైన్ చేసి రీ-లొకేట్ చేయాలని దిశానిర్దేశర చేశారు సీఎం. మంచినీటి, మురుగునీటి వ్యవస్థపై నిర్వహణ వేర్వేరుగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనుమతుల విషయంలో వివిధ విభాగాల మధ్య సమన్వయం ఉండేలా చూసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

## బాధ్యతారాహిత్యమే

మొదటిపేజీ తరువాయి..

ఇన్వెస్టిగేషన్ బ్యూరో ప్రాథమిక నివేదికను అత్యున్నత న్యాయస్థానం పరిగణనలోకి తీసుకుంది. ఈ నివేదికపై ఊహాజనిత కథనాలు దురదృష్టకరమని, అది బాధ్యతారాహిత్యమేనని పేర్కొంది. ఈ ప్రమాదంపై స్వతంత్ర దర్యాప్తు కోరుతూ దాఖలైన పిటిషన్లపై స్పందన తెలియజేయాలంటూ కేంద్రం, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్, ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో కు నోటీసులు ఇచ్చింది. జూన్ నెలలో అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం జరిగింది. విమానం టేకాఫ్ అయ్యాక సెకన్ల వ్యవధిలో ఇంధన కంట్రోల్ స్విచ్‌లు ఆగిపోయినట్లు- ఏఏఐబీ నివేదికను సమర్పించింది. ఆ స్విచ్ ఎందుకు ఆఫ్ చేశావని ఒక పైలట్.. మరో పైలట్‌ను ప్రశ్నించాడని రిపోర్ట్‌లో పేర్కొంది. తాను స్విచ్ ఆఫ్ చేయలేదని మరో పైలట్ సమాధానం ఇచ్చినట్లు తెలిపింది. కాక్‌పిట్‌లో ఇవే పైలట్ల ఆఖరి మాటలని ఏఏఐబీ వెల్లడించింది. ఈ రెండు స్విచ్‌లు ఒక సెకను తేడాతో ఒకదాని తర్వాత మరొకటి ఆగినట్లు- ఆ నివేదికలో వివరించింది. దర్యాప్తు కొనసాగుతోందని.. ప్రమాదానికి మూల కారణాలు, సిఫార్సులతో తుది నివేదికను విడుదల చేస్తామని తెలిపింది. ఆ తర్వాత అంతర్జాతీయ మీడియాలో వచ్చిన కథనాలు దిగ్భ్రాంతిని కలిగించాయి. ఎయిరిండియా విమానం పైలటే ఇంధన స్విచ్‌ను షట్‌డౌన్ చేశారంటూ ఊహాజనిత వార్తలు ప్రచురించాయి. దర్యాప్తు కొనసాగుతోన్న దశలో ఇటు-వంటి చర్యలు బాధ్యతారాహిత్యంతో కూడినవని అప్పట్లో ఏఏఐబీ ఖండించింది. ఈనేపథ్యంలో స్వతంత్ర దర్యాప్తు కోసం పిటిషనర్ల తరపు న్యాయవాది వాదించారు. అసలు ఏం జరిగిందో గుర్తించేందుకు ÷-లఫైట్ డేటా రికార్డర్‌ను పరిశీలించేందుకు నిపుణులను అనుమతించాలని కోరారు. దీనిపై సుప్రీం ధర్మాసనం స్పందించింది.న్యాయపరమైన, నిష్పాక్షిక దర్యాప్తు వరకు చూసుకుంటే అది ముఖ్యమే. కానీ ఆ వివరాలన్నీ బహిర్గతం చేస్తే.. పాడ్‌కాస్టుల్లో కొత్త సిద్ధాంతాలు అల్లేస్తారు. ఎవరైనా బాధ్యతారహితంగా పైలట్‌ది తప్పు అని చెప్తే.. అది ఆ కుటుంబంపై ఎంతో ప్రభావం చూపుతుంది. ఒకవేళ.. తుది నివేదికలో ఆ పైలట్ పేరు లేకపోతే.. అప్పుడు ఏం చేస్తాం అని ప్రశ్నించింది.

## నగరంలో మరోమారు కుంభవృష్టి



మొదటిపేజీ తరువాయి..

హెచ్చరికలతోపాటు- జీహెచ్ఎంసీ, హైడ్రా, ట్రాఫిక్ సిబ్బందిని ప్రభుత్వం అప్రమత్తం చేసింది. ఎల్బీనగర్, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్‌లో భారీగా వర్షం పడింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిల్మ్‌నగర్, మణికొండ, గచ్చీబౌలి, హై-టె-క్ సిటీ-, నానక్ రామ్ గూడలో జోరువాన కురిసింది. రాం నగర్, అమీర్‌పేట్, ఎర్రగడ్డ, బోరబండ, యూసఫ్‌గూడ, సనత్‌నగర్, మూసాపేట్‌లోనూ వర్షం దంచికొట్టింది. కూకట్‌పల్లి, కేబీహెచ్‌బీ, మియాపూర్‌లోనూ ఇదే పరిస్థితి. దీంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయి. వాహనదారులు తీవ్ర ఇక్కట్లు- పడ్డారు. పలు చోట్ల మ్యాన్ హోల్స్ పొంగిపొర్లాయి. అల్పపీడనం ప్రభావంతో హైదరాబాద్‌లో పలుచోట్ల భారీ వర్షం కురిసింది. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, అమీర్‌పేట, ఖైరతాబాద్, ఎల్బీనగర్, పెద్దఅంబర్‌పేట తదితర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రహదారులపై నీరు నిలిచింది. ఖైరతాబాద్-రాజ్‌భవన్ రోడ్డులో మోకాలి లోతు నీరు నిలిచి పోవడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అమీర్‌పేట, పంజాగుట్ట, ఖైరతాబాద్ ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ అయింది. వరద నీరు నిలిచిన ప్రాంతాల్లో హైడ్రా, జీహెచ్ఎంసీ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. ఉత్తర ఈశాన్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తన ప్రభావంతో ఉదయం అదే ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడినట్లు- హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. రాగల 24 గంటల్లో ఈ అల్పపీడనం పశ్చిమ వాయువ్య దిశలో కదిలి వాయువ్య బంగాళాఖాతం ప్రాంతానికి చేరుకునే అవకాశం ఉందని వెల్లడించింది. అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో సోమవారం, మంగళవారం ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారి తెలిపారు. పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశామన్నారు. ఈనెల 25న ఉ



త్తర బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉ ందని.. దీని ప్రభావంతో 25, 26 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. తెలంగాణలో మరో రెండురోజులు భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు పడుతాయని హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఈశాన్య బంగాళాఖాతాన్ని ఆనుకొని ఉన్న మయన్మార్-దక్షిణ బంగ్లాదేశ్ తీర ప్రాంతాల్లోనున్న తమిళనాడును ఆనుకొని ఉన్న దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాల వరకు సముద్రమట్టానికి 3.1 నుంచి 5.8 కిలోమీటర్ల ఎత్తు వరకు ద్రోణి కొనసాగుతుందని తెలిపింది. ఈ క్రమంలో సోమవారం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, భూపాలపల్లి, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భూపాలపల్లి, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణశాఖ తెలిపింది. మంగళశారం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడే సూచనలున్నాయని వివరించింది.

## పామాయిల్ ఫ్యాక్టరీ రైతుల జీవితాలకు గేమ్‌ఛేంజర్

సిద్దిపేట,సెప్టెంబర్ 22(ప్రజాజ్యోతి): నర్మెట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ మనకు ఎమోషన్ అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. పామాయిల్ ఫ్యాక్టరీ రైతుల జీవితాలకు గేమ్ ఛేంజర్‌లాంటిదని తెలిపారు. 2018లో తేమ తక్కుందని ఆయిల్ పామ్ సాగుకు ఐఐఓపీఆర్ అనుమతి ఇవ్వలేదని, కాళేశ్వరం నీటితో ఎండల్లోనూ చెరువులు, చెక్ డ్యాములు మత్తళ్లు దుంకినయ్ అని.. భూముల్లో తేమశాతం పెరగడంతో ఆయిల్ పామ్‌కు అనుమతులు ఇచ్చారని పేర్కొన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ఏం చేయకుండానే ఇదంతా సాధ్యమైందా? అని హరీశ్ ప్రశ్నించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెటలో హరీశ్‌రావు పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామ శివారులోని పామాయిల్ ఫ్యాక్టరీలో ఉత్పత్తిని ఎమ్మెల్యేలు కొత్త ప్రభాకర్‌రెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు వంటేరు ప్రతాపరెడ్డి, యాదవరెడ్డి, దేశపతి శ్రీనివాస్‌తో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్మెట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ మనకు ఎమోషన్ అని.. ఈ ఫ్యాక్టరీ వేలాది మంది రైతుల జీవితాల్లో గుణాత్మక మార్పును



తీసుకువస్తుందన్నారు. మనం చాలా ఫాక్టరీలు చూస్తుంటామని.. కానీ, ఇది భిన్నమైందన్నారు. ఈ ప్రాంత రైతుల నవశకానికి ఈ ఫ్యాక్టరీ నాంది అని తెలిపారు. గాలిలో తేమ ఎక్కువ ఉన్న చోటనే పామాయిల్ పండుతుందని.. కేసీఆర్ కృషితో రాష్ట్రమంతా పామాయిల్‌కు అనుకూలంగా మారిందన్నారు. ఒక్కసారి పంట వేస్తే 30 సంవత్సరాల వరకు రైతుకు ఆదాయం వస్తుందన్న ఆయన.. ఉద్యోగులకు నెల రోజుకు జీతం వస్తే.. పామాయిల్ రైతులకు 20 రోజులకే డబ్బులు చేతికి అందుతాయన్నారు. ఇక్కడికి నీళ్లొచ్చినా.. ఆయిల్‌పామ్ సాగవుతున్నా అంతా కాళేశ్వరం పుణ్యమేనన్నారు. 2022 జూన్ 5న రామచంద్రాపూర్‌లోని మడుపు ఎల్లారెడ్డి పొలంలో మొదటి మొక్కతో నాంది పలికామని.. అందరినీ బ్రతిమాలి నాదే బాధ్యత అని భరోసా ఇస్తే పామాయిల్ సాగు చేశారని హరీశ్‌రావుకు గుర్తు చేశారు. చుట్టు-పక్కల ఐదు జిల్లాల రైతులకు ఈ ఫ్యాక్టరీతో ప్రయోజనం ఉంటు-ందన్నారు. మొక్కలు నాటి ఆయిల్‌పామ్ సాగు చేసి ఫ్యాక్టరీ పెట్టింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని.. అత్యాధునిక టె-క్నాలజీతో ఈ ఫ్యాక్టరీని నిర్మించామన్నారు. ఆ ఫ్యాక్టరీ ప్రారంభించేందుకు కాంగ్రెసోళ్లు జేబులో కత్తెర పెట్టు-కొని తిరుగుతున్నారని సె-టైర్లు వేశారు. మన ప్రభుత్వం ఉంటే ఏడాది ముందే ఫ్యాక్టరీ ప్రారంభమయ్యేదన్నారు. వంద టన్నుల ఆయిల్ పామ్ గెలలకు 19 టన్నుల పామాయిల్ వస్తుందని హరీశ్‌రావు తెలిపారు. గోద్రెజ్, పతంజలి సహా అనేక కంపెనీల ప్రతినిధులు ఈ ఫ్యాక్టరీని చూసిపోతున్నారన్నారు. రాష్ట్రంలో పది లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ పెట్టాలన్నది కేసీఆర్ సంకల్పమని.. రైతును రాజును చేసే పంట ఆయిల్ పామ్ సాగు అని తెలిపారు. ఎకరానికి లక్షన్నర రూపాయలు వచ్చే బంగారం లాంటి పంట ఆయిల్ పామ్ అని.. ఇందులో ఇంతర పంటగా కోకో సాగు చేస్తే మరో లక్ష ఆదాయం వస్తుందన్నారు. ఈ పంటలతో ఎకరానికి ఏడాదికి రూ.2.50లక్షల ఆదాయం వస్తుందని వివరించారు.

## నేడు మేడారం సందర్శనకు సీఎం రాక

మొదటిపేజీ తరువాయి..

ఎస్పి షబరిష్ లతో కలిసి దర్శించుకున్నారు. మంగళవారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సమ్మక్క సారలమ్మ దేవాలయాన్ని సందర్శించనున్న నేపథ్యంలో పర్యాటక పనులను



మంత్రి సీతక్క పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు, దిశా నిర్దేశర చేశారు. ఈ సమావేశంలో ఎ ఎస్ పి శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ- చైర్మన్ రేగ కళ్యాణి, ఆర్ డిఒ వెంకటేష్, పూజారుల సంఘం అధ్యక్షుడు జగ్గరావు, ఇఒ వీరస్వామి, ఎ పి ఓ వసంత రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు. సిఎం రేవంత్ పర్యటనను విజయవంతం చేసేందుకు అధికారులు భారీ ఏర్పాట్లు- చేస్తున్నారు. మేడారం మహాజాతరకు సంబంధించిన పనులకు శంకుస్థాపన, గద్దెల మార్పుపై ఫైనల్ డిజైన్ విడుదల వంటి కీలక కార్యక్రమాలు ఈ సందర్శనలో భాగంగా ఉన్నాయి. మంత్రి సీతక్క ఈ సందర్భంగా పలు శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సీఎం పర్యటనలో ఎలాంటి లోటు-పాట్లు- లేకుండా చూడాలని, ప్రతి విషయాన్ని జాగ్రత్తగా పరిశీలించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పర్యటన సజావుగా సాగేలా భద్రత, రవాణా, ఇతర ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి హెలికాప్టర్ ద్వారా మేడారం చేరుకోనున్నారు. ఆయన తొలుత సమ్మక్క-సారలమ్మ తల్లులను దర్శించుకుని, ఆ తర్వాత మేడారం మహాజాతరకు సంబంధించిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. అదే సమయంలో, గద్దెల మార్పుకు సంబంధించిన ఫైనల్ డిజైన్‌ను కూడా విడుదల చేయనున్నారు. ఈ కార్యక్రమం మేడారం జాతరకు కొత్త ఒరవడిని అందించనుంది. మేడారం జాతర తెలంగాణ సంస్కృతి, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలుస్తుంది. సీఎం పర్యటన ఈ ప్రాంతంలో అభివృద్ధి, సాంస్కృతిక వారసత్వ సంరక్షణకు ఊతమిస్తుందని స్థానికులు ఆశిస్తున్నారు. ఈ సందర్భంగా జరిగే కార్యక్రమాలు రాష్ట్రంలో ఆధ్యాత్మిక, సాంస్కృతిక పర్యాటకాన్ని మరింత ప్రోత్సహించే అవకాశం ఉంది. సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో అధికారులు, స్థానిక నాయకులు ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేస్తున్నారు. ఈ సందర్శన రాష్ట్ర ప్రజలకు, ముఖ్యంగా మేడారం జాతర భక్తులకు కీలకంగా మారనుంది.

## పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు మరో ముగ్గురు సభ్యులు

మొదటిపేజీ తరువాయి..

లక్ష్మీకాంత్ రాథోడ్‌లను టీజీపీఎస్సీ నూతన సభ్యులుగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వీరి నియామకానికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపినట్లు- సీఎస్ రామకృష్ణారావు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ముగ్గురు సభ్యులు ఆరేళ్ల పాటు- ఈ పదవిలో కొనసాగుతారని తెలిపారు.

### ఎన్‌కౌంటర్‌లో మరో ఇద్దరు అగ్రనేతల హతం

రాయపూర్,సెప్టెంబర్22(ప్రజాజ్యోతి): ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో మరో ఎన్‌కౌంటర్ జరిగింది. ఇందులో ఇద్దరు అగ్రనేతలు హతమయ్యారు. ఎదురు కాల్పుల్లో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ- సభ్యులు ఇద్దరు మృతిచెందారు. మృతులను మావోయిస్టు కేంద్ర కమిటీ- సభ్యులు కట్టా రామచంద్రారెడ్డి అలియాస్ రాజు, కడారి సత్యానారాయణ రెడ్డి అలియాస్ కోసాగా గుర్తించారు. ఘటనా స్థలిలో ఏకే 47, ఆయుధాలు, పేలుడు పదార్థాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌ను బస్తర్ ఐజీ సుందర్ రాజ్ ధ్రువీకరించారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967